# M.A.L.D. GOVT. DEGREE & PG COLLEGE,

## GADWAL – 509125,

### Jogulamba Gadwal Dist., Telangana State

NAAC Re-accredited with "B++" Grade, Affiliated to Palamuru Universityy

## మన ఊరు-మన చరిత్ర

MY VILLAGE : గద్వాల MANDAL : గద్వాల DISTRICT : జోగులాంబ గద్వాల

## STUDENT STUDY PROJECT 2022-23

**SUBMITTED**

**TO**

**TELANGANA SAHITYA ACADEMY, HYDERABAD**

**&**

**COMMISSIONER OF COLLEGIATE EDUCATION, HYDERABAD**

**SUBMITTED BY:**

| S.No | Name of the Student | Roll No: | Group |
|---|---|---|---|
| 1 | Jaiboon | 20033024445540 | BSC (BZC) T/M 3 year |
| 2 | K. Krishna Mohan | 20033024445023 | BSC (BZC) E/M |
| 3. | C. Sumana | 20033024468016 | |
| 4. | G. Supraja | 20033024129027 | BA (HEP) T/M |
| 5 | B. Rithika Anand | 20033024908001 | |
| 6. | J. Thabitha | 20033024457005 | |
| 7. | B. Rajesh | 20033024468010 | BSC (MPCs) E/M |
| 8. | G. Rekha | 20033024457004 | |
| 9. | M. Anil | 20033024468047 | |

SUPERVISOR : S. Shanker, Bikyanaik, Venkateswarlu.

Sri. J. Bikya Naik
(College Coordinator)

Sri. M H Nagabhushanam :
(Dist Coordinator)

Principal
Dr. D. Sreepathi Naidu, M.A, B.Ed, Ph.D.

PRINCIPAL
M.A.L.D. Govt. Arts & Science College
GADWAL - 509 125

Scanned with CamScanner

MALD. GOVT DEGREE & PG COLLEGE

GADWAL

JOGULAMBA GADWAL DIST

మన ఊరు - మన చరిత్ర

MY VILLAGE : GADWAL

MANDAL : GADWAL

DISTRICT : JOGULAMBA GADWAL DIST.

NAME OF THE STUDENT : JAIBOON

HALL-TICKET NO : 20033024445540

PROGRAM : BSC [BZC] T/M 3rd year

Scanned with CamScanner



Scanned with CamScanner

★ మన ఊరు మన చరిత్ర ★

## గద్వాల కోట చరిత్ర [వివరణ]



గద్వాల కోట. మహబూబ్ నగర జిల్లాలోని కోటలన్నిటికి ప్రసిద్ధి చెందినది. ఇది గద్వాల పట్టణం నుండి నడి బొడ్డున ఉంది. ఈ కోటను రాజా పెద్ద సోమభూపాలుడు" క్రీ.శ. 1662లో" నిర్మించారు. ఇతనికే పల్ల నల సోమనాద్రి అనే పేరు కూడా పెట్టినారు. ఇదే కోటలో చెన్నకేశవ స్వామి దేవాలయాన్ని సోమనాద్రియే అత్యంత సుందరంగా నిర్మించాడు. దేవాలం గోడలపై ఉన్న శిల్పకళ, దేవాలయం ఎదుట ఉన్న '90 అడుగుల" గాలి గోపురం ఇప్పటికే చూపరులను ఆకట్టుకుంటుంది.

Scanned with CamScanner

ఆకట్టుకుంటాయి. కోట లోపల ప్రస్తుతం ప్రభుత్వం డిగ్రీ కళాశాల, ప్రభు-త్వ జూనియర్ కళాశాల నడుస్తున్నాయి.

## కోటలోని నిర్మాణాలు



గద్వాల కోట

ఇది వలయాకారంలో ఉన్న మట్టికోట. కోట బయటి వైపు ఎత్తైన పెద్ద పెద్ద బురుజులతో మట్టితో నిర్మించబడింది. లోపలి వైపు కోట యెంత్తానికి రాతి గోడ ఒక పొరగా నిర్మించబడింది. బయటి గోడలు వర్షకాలంలో తరుచుగా కూలిపోతున్నప్పటికీ, లోపలి వైపు రాతి గోడ ఏ మాత్రం చెకుర చెదర లేదు. కోటలోకి శత్రువులు ప్రవేశించకుండా కోట బయట చుట్టూరా నీటితో నింపడానికి కందకం నిర్మించారు. నేటికి కందకం వర్షాకాలంలోని యింకి నీటితో నిండి నాటి దృశ్యాన్ని తలపిస్తుంది. పశ్చిమాన కోట ప్రవేశ ద్వారం ఉంది. కోటలోనికి ప్రవేశించగానే కుడివైపు శిథిలమైన అధికారుల, భటుల నివాస స్థావరాలు కనిపిస్తాయి. వాటిని దాటుకొని ముందుకు వెళ్తే, కుడివైపు ఎత్తైన వలయాల ప్రాకార గోడ కనిపిస్తుంది.

Scanned with CamScanner

## * కోట చారిత్రక నేపథ్యం *





రాజా పెద సోమభూపాలుడు [నల సోమనాద్రి] పూడూరు రాజధానిగా పరిపాలించే-వాడు. పూడూరు కోటను మరమ్మత్తు చేస్తుండగా గుప్తనిధి లభించగా శత్రు దుర్భేద్యంగా ఉండాలనే ఉద్దేశంతో గద్వాలలో మట్టి కోటను కట్టించాడు. కోట నిర్మాణంలో ఎన్నో అవాంతరాలు రావడంతో కేశవాచారి అనే బ్రాహ్మణుడిని బలి ఇచ్చారని, ఆ పాప పరిహారానికి గానం గద్వాల కోటలో చెన్నకేశవ దేవాలయా-న్ని నిర్మించారని కథ ప్రచారంలో ఉంది. చెన్నకేశవ దేవాలయాన్ని నిర్మించారని కథ, ప్రచారంలో ఉంది. పూడూరును చాళుక్యులు పరిపాలించగా, చాళుక్యులకు, పల్లవులకు మధ్య జరిగిన యుద్ధంలో పెద సోమభూపాలుడు కూడా పాల్గొని గదను వాలయమును ప్రయోగించడం వలన ఈ ప్రాంతానికి "గదవాల [గద్వాల]" అనే పేరు వచ్చినదని చెబుతారు. ఆ విధంగా ఆ కోట గద్వాల కోటగా చరిత్రలో మిగిలిపోయింది. 1663 నుండి 1950 వరకు గద్వాల సంస్థానాధీశుల అధీనంలో ఉండిన ఈ కోట, సంస్థానాల రద్దు తరువాత ప్రభుత్వ పరమైంది. రాష్ట్ర ప్రభుత్వం తరువాత 1962లో జిల్లాలోనే మొట్ట మొదటి డిగ్రీ కళాశాలను ఈ కోటలోపల ఏర్పాటు చేసింది. డిగ్రీ కళాశాల పేరు కూడా రాణి పేరు మీదుగా మహారాణి ఆది లక్ష్మి దేవమ్మ డిగ్రీ కళాశాలగా పెట్టబడింది.

Scanned with CamScanner

ఎలగైనా కోటను ఇక్కడే నిర్మించాలని నిర్ణయించుకున్న సోమనాద్రి తీవ్ర ఆలోచనలో పడిపోయాడు. అనుకున్న పని జరగాలంటే ఏ మెట్టు దిగక తప్పదని భావించిన సోమనాద్రి, సంధి తప్ప మరో మార్గం లేదని గ్రహించాడు. ఉప్పేరు నవాబుతో సంధి కుదుర్చుకున్నాడు. కోట నిర్మాణానికి అనుమతిస్తే, నిర్మాణానంతరం కొంత పైకం చెల్లించగలనని సోమనాద్రి చెప్పాడు.

నవాబు కూడా అంగీకరించాడు.

సోమనాద్రి వృత్తాకారంలో పటిష్టంగా మట్టి కోటను నిర్మించాడు. తూర్పు-పడమరల వైపు రెండు ప్రధాన ద్వారాలు, ఉత్తరం వైపు అత్యవసర రహస్య ద్వారం ఉండేటట్లు కోటను నిర్మించాడు. కోటలో ఒక పెద్ద బావి. అంతఃపుర మందిరాలు. చెన్న కేశవస్వామి ఆలయం నిర్మించాడు.

## ఆలయ నిర్మాణం వెనుక కథ

కోట నిర్మాణ సమయంలో ఎంత పకడ్బందీగా నిర్మిస్తున్నప్పటికీ కోట నిలబడక పోతే, కేశవాచారి అను ఒక బ్రాహ్మణుడిని బలి ఇచ్చారట. అతని పాప పరిహారార్థం అతని పేరు మీదుగా ఈ కేశవాలయాన్ని నిర్మించారని అంటారు. ఈ ఆలయ సముదాయం పశ్చిమ ద్వారానికి సమీపంలో ఉంటుంది- మధ్యలో కేశవాలయం, రెండు వైపుల వద్ద మండపాలు ఉన్నాయి. ఆలయానికి ఎడమ వైపు మండపంలో శిల్పకళా నైపుణ్యం ఆకట్టుకుంటుంది. అన్నిటికీ మించి ఆలయ రాజ గోపురం ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది.

## ఉప్పేరు నవాబుతో తగాదా

కోట నిర్మాణానికి ముందు ఉప్పేరు నవాబుతో చేసుకున్న ఒప్పందాన్ని సోమనాద్రి ఉల్లంఘించాడు. మొదట్లోనే పైకం చెల్లించడం ఇష్టం లేకపోయినా కోట నిర్మాణానికి ముందు, అనవసర రాద్ధాంతం దేనికని నవాబుతో ఒప్పందం కుదుర్చుకున్నాడు.

పని పూర్తైన పెద్ద బుర్జంతాన్ని తీసివేశాడు. దానితో ఆగ్రహించిన నవాబు
సోమనాద్రి పై యుద్ధాన్ని ప్రకటించాడు. తనకు తోడు రావలసిందిగా రాయచూర్
నవాబు బసర జంగుకు, అలంపూర్ పరగణాలని ప్రాగటూరును పాలిస్తున్న
హైదర సాహెబుకు కబురు పంపాడు. నవాబ్ దావూద్ మియా. అరగిద్ద యుద్ధం
సోమనాద్రి తన సైన్యంతో! మూడు ప్రాంతాల నవాబుల సైన్యాన్ని రాయచూరు
సమీపంలో అరగిద్ద దగ్గర ఎదుర్కొన్నాడు. ఇరు పక్షాల మధ్య సంకుల
సమరం సాగింది. ఈ యుద్ధంలో సోమనాద్రి వీరోచిత పోరాటానికి తాళ
లేక రాయచూరు నవాబు బసర జంగ్ పలాయనం చిత్తగించాడు. ఇది
గమనించిన ప్రాగటూరు నవాబు హైదర సాహెబ్ కూడా చేసేదేమి లేక
ఇంటి ముఖం పట్టాడు. తోడు నిలుస్తారని భావించిన మిత్రులు వెన్ను
చూపడంతో, ఏకాకిగా మిగిలిన నవాబ్ దావూద్ మియా పోరాటం
చేయలేక, ప్రాణాల మీద తీపితో తన ఓటమిని అంగీకరించి, సోమనా-
-ద్రిని, శరణు వేడాడు. ఇక ముందెన్నడూ మీ జోలికి రానని యుద్ధ
పరిహారంగా తన యుద్ధ చిహ్నాలైన నగారా, పచ్చ జెండా, ఏనుగులను
సోమనాద్రికి సమర్పించుకున్నాడు. దిగాలుగా ఉప్పేరుకు చేరుకున్నాడు.





Scanned with CamScanner

రూపు రేఖలు మారిపోయింది. ఈ భవనానికి దక్షిణం వైపు కొన్ని శిథిలాలు పురాతనం మిగిలి గత చరిత్రకు ఆనవాళ్లుగా కనిపిస్తాయి. ఈ భవనం దక్షిణం వైపు నుండి కోటలోని బావిలోకి దారి ఉంది. ఈ బావి నాడు తాగు నీటికి, ఇతరకు ఉపయోగించినట్లు తెలుస్తుంది. నేటికి ఈ బావిలోని నీరు స్వచ్ఛంగా కనిపిస్తుంది. అందమైన చారిత్రక భవనాలను పరిరక్షించాల్సింది పోయి. స్థలం కొరకు కక్కుర్తితో ప్రభుత్వాలు ఇక్కడ నూతన నిర్మాణాల కొరకు ఈ భవనాల మధ్య అందమైన ఉద్యానవనం ఉండేది. వనం మధ్యలో సింహాసనం మీద ఆసీ-
-నుడై ఉన్న వీర సోమభూపాలుడి పెద్ద విగ్రహం ఉండేది. అది కూడా నేడు ధ్వంసమైపోయింది. రాజనగరానికి తూర్పు వైపు నగరానికి అభిముఖంగా రాజా కృష్ణరాం భూపాల్ శిలా విగ్రహం ఉంది. ఈ విగ్రహానికి వెనుక వైపు ఇప్పుడు నూతనంగా నిర్మించబడిన డిగ్రీ కళాశాల భవన సముదాయం ఉంది. రాజనగరానికి దగ్గరలో ఇటీవల డిగ్రీ కళాశాల స్వర్ణోత్సవాల సందర్భంగా నాటి సంస్థానపు పాలక వనిత మహారాణి ఆదిలక్ష్మీ దేవమ్మ విగ్రహాన్ని కూడా ఏర్పా-
-టు చేశారు. కోటలోకి ప్రవేశించేటప్పుడు ఎడమవైపు జూనియర్ కళాశాల భవనం కనిపిస్తుంది. కోటలో ఉత్తరం వైపు ఆటస్థలం తూర్పువైపు యల్లమ్మ దేవాలయం ఉన్నాయి. గద్వాల కోటగా చరిత్రలో మిగిలిపోయింది. 1663 నుండి 1950 వరకు గద్వాల సంస్థానాధీశుల అధీనంలో ఉండిన ఈ కోట, సంస్థానం రద్దు తరువాత ప్రభుత్వ పరమైంది. రాష్ట్ర ప్రభుత్వం తరువాత 1962లో జిల్లాలోనే మొట్టమొదటి డిగ్రీ కళాశాలను ఈ కోట లోపల ఏర్పాటు చేసింది. డిగ్రీ కళాశాల పేరు మీదుగా మహారాణి ఆదిలక్ష్మీ దేవమ్మ డిగ్రీ కళాశాలగా పెట్టబడింది. గద్వాల సంస్థానాధీశులు సాహిత్యప్రియులు కావడంతో కోటలో తరచుగా సాహిత్య సభలు జరిగేవి. కవులకు సంస్థానాధీశులు బహుమతులను కూడా అందజేసేవారు.

Scanned with CamScanner

గద్వాల సంస్థానాధీశులు సాహిత్యాభిమానులు కావడంతో కోటలో తరుచుగా సాహిత్య సభలు జరిగేవి. కవులకు సంస్థానాధీశులు బహుమతులను కూడా అందజేసేవారు చిన సోము భూపాలుని హయంలో అష్టదిగ్గజాలనే 8 మంది కవులుండేవారు [2] వారి కాలంలో సాహిత్యం బాగా అభివృద్ధి చెందినది. అందుకే గద్వాలకు విద్వద్గద్వాల అని పేరు తిరుపతి వెంకట కవులు కూడా గద్వాల సంస్థానాన్ని సందర్శించారు.

## * కోటలో సినిమా చిత్రీకరణలు *

గద్వాల కోటలో కె. రాఘవేంద్ర రావు దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి నటించిన కొండవీటి రాజా అను తెలుగు చిత్రం షూటింగ్ జరిగింది.

గద్వాల ప్రాంతానికి చెందిన సిని ఫైనాన్సియర్, నిర్మాత బుర్ర వెంకటా-రెడ్డి నిర్మాణంలో ఈ చిత్రం వచ్చింది. దాదాపు నెల రోజులకు పైగా గద్వాల కోటలో సినిమా చిత్రీకరణ జరిగింది. కోట చుట్టు ఉండిన కందకంలో, కోటలో-పలి బావి దగ్గర ఫైటింగులు, కోటలోపల ఆలయ సముదాయంలో అంగాంగ వరాంగయే పాట చిత్రీకరణ జరిగింది. దాదాపు సినిమా చివరి ఘట్టాలన్ని కోటలో చిత్రీకరించబడినవే.

## గద్వాలలో ముఖ్యమైనవి

* గద్వాల సంస్థానం
* గద్వాల అసెంబ్లీ నియోజక వర్గం
* గద్వాల రైల్వేస్టేషన్
* తెలంగాణ కోటలు

### మూలాలు

⇒ ఆంధ్రజ్యోతి దిన పత్రిక మహబూబ్ నగర్ ఎడిషన్ ప్రారంభోత్సవ ప్రత్యేక సంచిక అక్టోబర్, 2007, పుట - 32.

Scanned with CamScanner

⇒ గద్వాల సంస్థాన తెలుగు సాహిత్య పోషణం, రచన: డాక్టర కట్టా వెంకటే-
-శ్వర శర్మ సునందా పబ్లికేషన్స్ మ. నగర, 1987, పుట - 39.

⇒ సోమనాద్రి - సురవరం ప్రతాప రెడ్డి, తెలుగు ఉపవాచకం, 9 వ తరగతి,
ఆంధ్ర ప్రదేశ ప్రభుత్వ ప్రచురణలు హై-బా., 1979, పుట - 132.

## నల సోమనాద్రి



నల సోమనాద్రి గద్వాల సంస్థానం స్థాపకుడు. ఈ సంస్థానంలో సుప్రసిద్ధ పాలకుడు. ఇతనికి పెద్ద సోమ భూపాలుడు అను మరో పేరు కూడా ఉంది. ఈ సంస్థానం ఒకనాడు మహబూబ్ నగర్ జిల్లాలోని సంస్థానాలలో ప్రసిద్ధి చెందినది.

ఈ సంస్థానం స్థాపించడానికి ముందు సోమనాద్రి పూడూరును రాజధానిగా చేసుకొని పరిపాలించాడు. సా.శ 1663లో ఈ సంస్థానాన్ని స్థాపించాడు. ఇక్కడ ఒక కోటను కూడా నిర్మించాడు.

### కుటుంబ నేపధ్యం

తండ్రి: పెద్దా రెడ్డి తల్లి: ఒకరిమ్మ

భార్య: లింగమ్మ

Scanned with CamScanner

ఒకరకమైన పట్టి విల్లు పూడూరు. ఆ పూడూరే సోమనాద్రి తొలి రాజధాని.

## సోమనాద్రి స్వభావం

సోమనాద్రి ఆరడుగుల ఎత్తు ఉండేవాడు. నల్లని గంభీరమైన ఆయన శరీర సౌష్టవం చూపరులకు భీతి గొల్పేది. సాము చేత కండలు తిరిగిన పొడవైన చేతులు కలిగి ఉండే ఆయన శత్రువులకు ప్రళయకాల రుద్రుని వలె ఉండేవాడట.

## కోటను నిర్మించడం వెనుక ఉన్న కారణాలు

1) జానపద ఇతిహాసం

సోమనాద్రి ఒక నాడు అటవీ ప్రాంతంగా ఉండిన గద్వాల ప్రాంతానికి, పూడూరు నుండి వేటకు వచ్చాడు. ఆ సందర్భంలో ఆయనకు ఒక విచిత్ర దృశ్యం కనపడింది. ఒక కుందేలు వేట కుక్కను తరమడం గమనించాడు. ఇక్కడి స్థలానికి ఏదో మహత్తు ఉందన్న విషయాన్ని గ్రహించాడు. తన అనుంగు సహచరులతో చర్చించి, పూడూరు నుండి గద్వాలకు రాజధానిని మార్చాలని నిర్ణయించుకున్నాడు. అందుకు అనుగుణంగానే పటిష్టమైన కోటను కూడా నిర్మించాలని నిర్ణయించుకున్నాడు. కార్యాచరణను సిద్ధం చేశాడు.

2) ఉత్తరాన కృష్ణానది ఉండటం

ఈ ప్రాంతం కృష్ణానది సమీపాన ఉండటం వలన తనకు అన్ని విధాల అనుకూలమైనదిగా భావించి, ఇక్కడ కోట నిర్మించి, తన రాజధానిని పూడూరు నుండి ఇక్కడకు మార్చాడు.

## కోట నిర్మాణానికి ఎదురైన అవాంతరాలు

సోమనాద్రి కోట నిర్మించాలనుకున్న ప్రాంతం తన అధీనంలోని ప్రాంతమని గద్వాలకు, రాయచూరుకు మధ్యలో ఉన్న ఉప్పేరును పాలిస్తున్న నవాబు సయ్యద్ దావుద్ మియా కోట నిర్మాణానికి అడ్డు చెప్పాడు. ఇతడు నాటి నిజాం నవాబు నాసిరుద్దౌలాకు బంధువు.

Scanned with CamScanner

# మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ



మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ మహబూబ్ నగర్ జిల్లాలోని ఒకనాటి గద్వాల సంస్థానాన్ని పాలించిన మహారాణి. రాజా అయిన సీతారామభూపాలుని భార్య. ఆయన అనంతరం పాలన చేశారు. 1946 నుండి 1949 వరకు పాలించారు.. ఈమె ఈ సంస్థానపు చివరి పాలకురాలు కూడా. నిజాం నవాబును ఎదిరించిన వీరవనిత గద్వాల సంస్థానాన్ని స్వతంత్ర సంస్థానంగా ప్రకటించి పాలించింది.

సీతారామ భూపాలునికి సంతానం లేకపోవడంతో నిజాం నవాబు మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ తమ రాజ్యంలో గద్వాల సంస్థానాన్ని కలుపుకుంటే, రాణి న్యాయ పోరాటం చేసి సంస్థానాన్ని తిరిగి చేజిక్కించుకుంది. సంస్థానంలో సంప్రదాయంగా వస్తున్న సాహిత్య పోషణను కొనసాగిస్తూ, ఎందరో కవులను అదనంగా గద్వాలకు విద్వద్గద్వాలగా కీర్తి రావడానికి కారకులయ్యారు. ఎంతోమంది కవుల పుస్తకాలను ముద్రింపజేశారు. 1949లో సంస్థానాల, జాగీర్దారుల పాలనలు రద్దు కావడంతో రాణి సంస్థానపు ఆస్తులను, చారిత్రాత్మక గద్వాల కోటను ప్రభుత్వ పరం చేశారు. 1663లో రాజా సోమ భూపాలుడి పాలనతో ప్రారంభమైన గద్వాల సంస్థానపు పాలన 1949లో మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ పాలనతో ముగిసింది.

Scanned with CamScanner

ఈమె పేరు మీదుగా గద్వాల కోటలో మహారాణి ఆదిలక్ష్మీ దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేశారు. ఇది మహబూబ్ నగర్ జిల్లాలో ఏర్పాటైన మొదటి డిగ్రీ కళాశాల. రాణి 18.08 1953లో అస్తమించారు.

## మహారాణి ఆదిలక్ష్మీ దేవమ్మ

| | | |
|---|---|---|
| జననం | : | ఆదిలక్ష్మీ దేవమ్మ |
| మరణం | : | ఆగష్టు 18, 1953 |
| ప్రసిద్ధి | : | గద్వాల సంస్థాన పాలకురాలు |
| మతం | : | హిందూ మతము |

Scanned with CamScanner

# భారత రూపాయి నాణేలు



భారతీయ రూపాయి [INR] యొక్క నాణేలు మొదటి సారిగా 1950లో ముద్రించబడ్డాయి. అప్పటి నుండి ఏటా కొత్త నాణేలు ఉత్పత్తి చేయబడుతున్నాయి. మరియు అవి భారతీయ కరెన్సీ వ్యవస్థలో విలువైన అంశంగా ఉన్నాయి. నేడు, చెలామణిలో ఉన్న నాణేలు ఒక రూపాయి, రెండు రూపాయలు, ఐదు రూపాయలు, పది రూపాయలు మరియు ఇరవై రూపాయల డినామినేషన్లలో ఉన్నాయి. ఇవన్నీ భారతదేశం అంతటా ఉన్న నాలుగు మింట్ల ద్వారా ఉత్పత్తి చేయబడ్డాయి. కోలకత్తా, ముంబై, హైదరాబాద్, నోయిడా.

## చరిత్ర

1947లో భారత స్వాతంత్ర్యం తర్వాత, బ్రిటిష్ ఇండియన్ నాణేలు 1950లో భారత దేశం యొక్క ఆధిపత్యం గణతంత్ర రాజ్యంగా మారే వరకు స్తంభింపచేసిన కరెన్సీగా వాడుకలో ఉన్నాయి. రిపబ్లిక్ ఆఫ్ ఇండియా యొక్క మొదటి రూపాయి నాణేలు 1950లో ముద్రించబడ్డాయి. వాటిలో 1/2 రూపాయియుని 16 అనాలు లేదా 64 అనాలుగా విభజించారు.

ఒక్కో అనం 4 పైసలకు సమానం.

1957లో భారతదేశం దశాంశ వ్యవస్థకు మారింది, అయితే స్వల్ప కాలికి, దశాంశ మరియు దశాంశేతర నాణేలు రెండూ చెలామణిలో ఉన్న రెండు నాణేల మధ్య తేడాను గుర్తించడానికి 1957 మరియు 1964 మధ్య ముద్రించిన నాణేలు 'నయా పైస' [న్యూ పైసా] " అనే పేరుతో ముద్రించబడ్డాయి. చెలా-మణిలో ఉన్న 1, 2, 3, 5, 10, 20, 25, 50 [నయా] పైసా మరియు ఒక రూపాయి. రూపాయలు వాటి పూర్వ- దశాంశ విలువను నిలుపుకున్నందున, దశాంశీకరణ తర్వాత ఒకటి, సగం మరియు పావు రూపాయల పూర్వ-దశాంశ విలువను చెలామణిలో ఉన్నాయి.

1964లో "నయ" అనే పదం తొలగించబడింది మరియు 3 పైసా అనే కొత్త డినామినేషన్ చెలామణిలోకి వచ్చింది. 1968లో 20 పైసల నాణెం ముద్రించబడింది. ఈ నాణేలు ఏవీ పెద్దగా ప్రాచుర్యం పొందలేదు. 1970లలో 1, 2 మరియు 3 రూపాయల నోట్ల స్థానంలో కొత్త 2 రూపాయల నాణెం ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టబడింది. 2 రూపాయల నాణెం 1990 వరకు మళ్లీ ముద్రించబడలేదు. ఆ తర్వాత ప్రతి సంవత్సరం ముద్రించబడింది.

10, 25 మరియు 50 పైసల స్టెయిన్‌లెస్ స్టీల్ నాణేలను 1988లో ప్రవేశపెట్టారు. 1992లో పాత రూపాయి కంటే చిన్నది మరియు తేలికైన కొత్త స్టెయిన్‌లెస్ స్టీల్ రూపాయి నాణెం, 5 రూపాయల కుప్రోనికెల్ కాయిన్‌తో పాటు ముద్రించబడింది.

2005లో తొలిసారిగా 10 రూపాయల నాణెం ముద్రించబడింది. మార్పు కోసం పెరుగుతున్న డిమాండ్ మరియు 2, 5 మరియు 10 రూపాయల నోట్ల ముద్రణ ఖర్చు పెరగడం వల్ల అధిక విలువ కలిగిన నాణేలు ప్రవేశపెట్టబడ్డాయి.

Scanned with CamScanner

30 జూన్ 2011 న, 25 పైసలు మరియు అంతకంటే తక్కువ విలువ కలిగిన అన్ని నాణేలు అధికారికంగా డీమోనిటైజ్ చేయబడ్డాయి.

చెలామణిలో ఉన్న స్మారక నాణేలు వివిధ విలువలలో చూడవచ్చు. అవి మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, BR అంబేద్కర్, రాజీవ్ గాంధీ, జ్ఞానేశ్వర్, 1982 ఆసియా క్రీడలు, సర్దార్ వల్లభాయ్ పటేల్, సుభాష్ చంద్రబోస్, శ్రీ అరబిందో చిత్తరంజన్ దహతి, శివ ఛత్రంజన్ 10 వంటి వివిధ ప్రత్యేక సంఘటనలు లేదా వ్యక్తులను చిత్రీకరిస్తాయి. కామన్వెల్త్ గేమ్స్, భగత్ సింగ్, రవీంద్రనాథ్ ఠాగూర్, అటల్ బిహారీ వాజ్‌పేయి, జలియన్ వాలాబాగ్ ఊచకోత మొద. వి.

## నయా పైసా సిరీస్ 1957 - 1963

'పైస' యొక్క స్పెల్లింగ్ ఏకవచనంలో పైసా మరియు బహువచనంలో పైసే గా సవరించబడింది. ప్రజల గుర్తింపు కోసం, "నయా" పదం తొలగించబడిన 1 June 1964 వరకు కొత్త దశాంశ పైసాను "నయా పైసా" [నయా పైసా] అని పిలుస్తారు. 50P, 25P, 10P, 5P, 2P, మరియు 1P నాణేలు దేవనాగరి లిపిలో రూపాయి యొక్క భిన్నం ప్రకారం నాణెం విలువను వివరిస్తూ ఒక పురాణగాథను కలిగి ఉన్నాయి.

Scanned with CamScanner

**MALD. GOVT DEGREE & PG COLLEGE, GADWAL**

**JOGULAMBA GADWAL DIST**

# మన ఊరు-మన చరిత్ర

**STUDENT STUDY PROJECT**
**2022-23**

**SUBMITTED TO**
**TELANGANA SAHITYA ACADEMY, HYDERABAD**
**&**
**COMMISSIONER OF COLLEGIATE EDUCATION, HYDERABAD**

**ON**

**MY VILLAGE:** గద్వాల (నడిగడ్డ)
**MANDAL:** గద్వాల
**DISTRICT:** జోగులాంబ గద్వాల

**SUBMITTED BY**

**NAME OF THE STUDENT:** కె. కృష్ణ మోహన్
**HALL-TICKET NO:** 2003302444 5023 (023)
**PROGRAM:** BSC (BZC) - E/M

(SUPERVISOR)

(COLLEGE COORDINATOR)

(DIST COORDINATOR)

(PRINCIPAL)

Scanned with CamScanner




జోగులాంబ గద్వాల్ జిల్లా

గద్వాల సంస్థానం(ప్రస్తుతం)

తెలంగాణ రాష్ట్రం.

జోగులాంబ గద్వాల జిల్లా భారత దేశంలోని తెలంగాణ రాష్ట్రంలోని ఒక జిల్లా. జిల్లా యొక్క పరిపాలన ప్రధాన కార్యాలయం గద్వాల్ వద్ద ఉంది. జిల్లా నారాయణపేట, వనపర్తి జిల్లాలతో మరియు ఆంధ్రప్రదేశ్ మరియు కర్ణాటక రాష్ట్ర సరిహద్దులతో సరిహద్దులను పంచుకుంటుంది. ఈ జిల్లా 2016 లో మహబూబ్‌నగర్ జిల్లా నుండి వేరు చేయబడింది.

జోగులాంబ గద్వాల జిల్లా 2,928 చదరపు కిలోమీటర్ల (1,131 చదరపు మైళ్ళు) వైశాల్యంలో విస్తరించి ఉంది. 2011 భారత జనాభా లెక్కల ప్రకారం, జిల్లాలోని ప్రాంతం 6,09,990 జనాభాను కలిగి ఉంది.

జిల్లాలో ఒక రెవెన్యూ డివిజన్, గద్వాల్ ఉంది మరియు 12 మండలాలుగా ఉపవిభజన చేయబడింది. అల్లంపూర్, ధరూర్, గద్వాల్, గట్టు, అయిజ, ఇటిక్యాల, కాలూరు తిమ్మన దొడ్డి, మల్దకల్, మానోపాడ్, రాజోలి, ఉండవెల్లి, వడ్డేపల్లి మొదలగు మండలాలుగా ఉపవిభజన చేయబడింది.

Scanned with CamScanner

జనాభా శాస్త్రం:-

జిల్లాలో 6,09,990 మంది జనాభా ఉన్నారు. ఇందులో పురుషులు 3,09,274 మంది మరియు స్త్రీలు 3,00,716 మంది ఉన్నారు. పట్టణ జనాభా 63,177 (10.36%). జనాభాలో షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగలు వరుసగా 120,639 (19.77%) మరియు 9376 (1.54%) ఉన్నారు.

---

గద్వాల సంస్థానం, తుంగభద్ర, కృష్ణా నదుల మధ్య ప్రాంతంలో నడిగడ్డగా పిలువబడే అంతర్వేదిలో 800 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించి ఉండేది. 14వ శతాబ్దంలో కాకతీయ సామ్రాజ్య పతనం తర్వాత ఈ గద్వాల సంస్థానాధీశులు బహమనీ సామ్రాజ్యం సామంతులు అయ్యారు. వంశ చరిత్ర ప్రకారం గద్వాలను 1553 నుండి 1704 వరకు పెద్ద వీరారెడ్డి, పెద్దన్న భూపాలుడు, సర్గారెడ్డి, వీరారెడ్డి, కుమార వీరారెడ్డి పరిపాలించారు.

1650 ప్రాంతంలో ముష్టిపల్లి వీరారెడ్డి అయిజా, ధరూర్ మొదలైన మహళ్లకు నాడగౌడుగా ఉండేవాడు. వీరారెడ్డికి మగ సంతానం లేకపోవడం వల్ల తన ఏకైక కుమార్తెకు వివాహం చేసి అల్లుడు పెద్దారెడ్డిని ఇల్లరికం తెచ్చుకున్నాడు. వీరారెడ్డి తరువాత అల్లుడు పెద్దారెడ్డిని నాడగౌడు అయ్యాడు. పెద్దారెడ్డికి ఇద్దరు కుమారులు. పెద్దవాడు ఆనందగిరి, చిన్నవాడు సోమగిరి (ఇతనినే సోమనాద్రి, సోమన్న భూపాలుడుగా ప్రసిద్ధుడయ్యాడు.)



శ్రీ పెద్ద సోమభూపాలుడు / నల సోమనాద్రి రాజు
గద్వాల సంస్థానాధీశుడు

Scanned with CamScanner

పెద్దారెడ్డి తరువాత అతని రెండవ కొడుకు సోమన్న. ఇతను 1704 నుండి రాజరికం చేశాడు. ఇతను కృష్ణా నది తీరాన గద్వాల కోట నిర్మించి తుంగభద్రకు దక్షిణాన రాజ్యాన్ని ఆదోని, బనగానపల్లె, సిరివెళ్ల, నంద్యాల, సిద్ధాపురం, ఆత్మకూరు, అహోబిలం, కర్నూలు మొదలైన ప్రాంతాలకు విస్తరింపచేశాడు. ఈ సంస్థానం కింద 103 పెద్ద గ్రామాలు, 26 జాగీరులు ఉండేవి.

నిజాం అలీ ఖాన్ అసఫ్ ఝా II యొక్క పరిపాలనా కాలంలో, దక్కనులోని కొన్ని ప్రాంతాలలో మరాఠుల ప్రాబల్యం పెరిగి 25 శాతం ఆదాయ పన్ను (చౌత్) వసూలు చేయడం ప్రారంభించారు. దీనిని దో-అమలీ (రెండు ప్రభుత్వాలు) అని కూడా అనేవారు. రాజా సీతారాం భూపాల్ 1840లో మరణించాడు. ఆ తరువాత అతని దత్త పుత్రుడు రాజా సీతారాం భూపాల్ II సంస్థానంను పరిపాలించాడు. నిజాం VII ఇతనికి "మహారాజ" అనే పట్టంను ప్రధానం చేశాడు. 1924 లో మరణించే సమయానికి ఇతనికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

గద్వాల సంస్థానాధీశులు తమ స్వంత నాణేలను ముద్రించుకున్నారు. 1909 నాటికి కూడా ఈ నాణేలు రాయిచూరు ప్రాంతంలో చలామణిలో ఉండేవి.

Scanned with CamScanner

## సాహిత్య పోషణ:-

నిజాం రాష్ట్రంలోని సంస్థానాలలోకెల్లా గద్వాల సంస్థానంలో సాహిత్య పోషణ అధికంగా ఉండేది. సంస్థానాధిపులు విద్యావేత్తలకు, కళాకారులను ఆదరించారు. సంస్థానంలో ప్రతి సంవత్సరం మాఘ, కార్తీక మాసాలలో సంగీత, సాహిత్య సభలు జరిగేవి. రాజా పెదసోమ భూపాలుడు స్వయంగా కవి. అతను జయదేవుని గీతాగోవిందాన్ని తెలుగులోకి అనువదించాడు. 1761 నుండి 1794 వరకు పాలించిన చినసోమ భూపాలుడు కవిపండితులను ఆదరించడమే కాకుండా, స్వయంగా రచనలు చేశాడు. ఇతని ఆస్థానంలో అష్టదిగ్గజాలనే 8 మంది కవులు ఉండేవారు. ఇతని కాలాన్ని గద్వాల సంస్థానంలో 'సాహిత్య స్వర్ణయుగం' గా చెబుతారు. ప్రముఖ కవి సోమయాజులు, అలంకార శిరోభూషణం రచించిన కందాళాచార్యులు ఇక్కడి వారే. ఆంధ్రప్రదేశంలోని ఎక్కడెక్కడి కవులో ఇక్కడి రాజుల దర్శనానికి వచ్చేవారు.

## గద్వాల కోట:-

గద్వాల కోట, మహబూబ్ నగర్ జిల్లాలోని కోటలన్నిటిలోకి ప్రసిద్ధి చెందినది. ఇది గద్వాల పట్టణం నడి బొడ్డున ఉంది. ఈ కోటను రాజా పెద్ద సోమభూపాలుడు సా.శ. 1662 లో నిర్మించాడు. ఇతనికే నల్ల సోమనాద్రి అనే పేరు కూడా ఉంది. ఇదే కోటలో చెన్నకేశవస్వామి దేవాలయాన్ని సోమనాద్రియే అత్యంత సుందరంగా నిర్మించాడు. దేవాలయ గోడలపై ఉన్న శిల్పకళ, దేవాలయం ఎదుట ఉన్న 90 అడుగుల గాలిగోపురం ఇప్పటికీ చూపరులను ఆకట్టుకుంటాయి.

Scanned with CamScanner



Scanned with CamScanner

కోట లోపల ప్రస్తుతం ప్రభుత్వ డిగ్రీ కళాశాల (మహారాణి ఆది లక్ష్మీ దేవమ్మ - MALD), ప్రభుత్వ జూనియర్ కళాశాల నడుస్తున్నవి.



ఇది వలయాకారంలో ఉన్న మట్టికోట. కోట బయటి వైపు ఎత్తైన పెద్ద పెద్ద బురుజులతో మట్టితో నిర్మించబడింది. లోపలి వైపు కోట మొత్తానికి రాతి గోడ ఒక పొరగా నిర్మించబడింది. బయటి మట్టి గోడలు వర్షాకాలంలో తరచుగా కూలిపోతున్నప్పటికీ, లోపలి వైపు రాతి గోడ ఏ మాత్రం చెక్కు చెదరలేదు. కోటలోకి శత్రువులు ప్రవేశించకుండా కోట బయట చుట్టూరా నీటితో నిండడానికి కందకం నిర్మించారు. నేటికీ కందకం పట్టణంలోని మురికి నీటితో నిండి నాటి దృశ్యాన్ని తెలిపిస్తుంది. పశ్చిమాన కోట ప్రవేశద్వారం ఉంది. కోటలోకి ప్రవేశించగానే, కుడివైపు శిథిలమైన అధికారుల, భటుల నివాస స్థావరాలు కనిపిస్తాయి. వాటిని దాటుకుని ముందుకు వెళ్తే, కుడివైపే ఎత్తైన ఆలయాల ప్రహరీ గోడ కనిపిస్తుంది. ప్రహరీలోపల.

Scanned with CamScanner

కోట లోపల ప్రస్తుతం ప్రభుత్వ డిగ్రీ కళాశాల (మహారాణి ఆది లక్ష్మి దేవమ్మ - MALD), ప్రభుత్వ జూనియర్ కళాశాల నడుస్తున్నవి.



ఇది వలయాకారంలో ఉన్న మట్టికోట. కోట బయటి వైపు ఎత్తైన పెద్ద పెద్ద బురుజులతో మట్టితో నిర్మించబడింది. లోపలి వైపు కోట మొత్తానికి రాతి గోడ ఒక పొరగా నిర్మించబడింది. బయటి మట్టి గోడలు వర్షాకాలంలో తరచుగా కూలిపోతున్నప్పటికి, లోపలి వైపు రాతి గోడ ఏమాత్రం చెకుచెదరలేదు. కోటలోకి శత్రువులు ప్రవేశించకుండా కోట బయట చుట్టురా నీటితో నింపడానికి కందకం నిర్మించారు. నేటికి కందకం పట్టణంలోని మురికి నీటితో నిండి నాటి దృశ్యాన్ని తెలపిస్తుంది. పశ్చిమాన కోట ప్రవేశద్వారం ఉంది. కోటలోకి ప్రవేశించగానే, కుడివైపు శిథిలమైన అధికారుల, భటుల నివాస స్థావరాలు కనిపిస్తాయి. వాటిని దాటుకుని ముందుకు వెళ్తే, కుడివైపే ఎత్తైన ఆలయాల ప్రహరి గోడ కనిపిస్తుంది. ప్రహరిలోపల.

Scanned with CamScanner

ఆలయాల సముదాయం కనిపిస్తుంది. వాటిలో మూడు ఆలయాలు చెప్పుకోదగినవి వాటిలో ప్రధానమైనది గద్వాల సంస్థాన ప్రభువుల [illegible] శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయం. ఇది మిగిలిన ఆలయాలకు మధ్యలో ఉండి, ఎత్తైన వేదిక మీద నిర్మించబడి ఉంది. ఆలయం ముందు గాలి గోపురం పట్టణం మొత్తానికి కనిపించేంత ఎత్తుగా ఉండి, ఎంతో ఆకర్షణీయంగా ఉంటుంది. గాలి గోపురం ద్వారా ఆలయంలోని వెళ్ళే దారిలో మెట్ల దగ్గర గంటా వేదిక ఉంది. రాతి స్తంభాలకు చాలా పెద్దదైన గంట వేలాడి ఉంటుంది. ఈ ఆలయానికి ఇరువైపుల మరో రెండు ఆలయాలు ఉన్నాయి. వాటిలో ఒకటి శివాలయం. ఈ ఆలయాలలోని శిల్పాలు ఆకట్టుకుంటాయి. ఈ మూడు ఆలయాలు ఒకే ఆవరణలో ఉన్నాయి ఆలయాల ఆవరణలోకి ప్రవేశించడానికి రెండు ప్రధాన మార్గాలు ఉన్నాయి తూర్పు వైపు ఉన్న గాలి గోపురం ద్వారా, ఉత్తర ద్వారం ద్వారా ప్రవేశించ-వచ్చు. దక్షిణం వైపు మరో ద్వారం ఉండినప్పటికీ అది ప్రవేశ ద్వారం కాదు. ఆ ద్వారంగుండా వెళితే కోటలోపలి పురాతన బావి కనిపిస్తుంది. కోటలోకి ప్రవేశించేటప్పుడు ఎడమవైపు జూనియర్ కళాశాల భవనం కనిపిస్తుంది. కోటలో ఉత్తరం వైపు ఆటస్థలం, తూర్పు వైపు ఎల్లమ్మ దేవాలయం. ఉన్నాయి.

రాజా పెదసోమభూపాలుడు (నలసోమనాద్రి) పూడూరు రాజధానిగా పరిపాలించేవాడు. పూడూరు కోటను మరమ్మత్తు చేస్తుండగా గుప్తనిధి లభించగా, శత్రు దుర్భేద్యంగా ఉండాలనే ఉద్దేశంతో గద్వాలలో మట్టి కోటను కట్టించాడు. కోట నిర్మాణంలో ఎన్నో అవాంతరాలు రావడముతో కేశవాచారి అనే బ్రాహ్మణుడిని బలి ఇచ్చారని, ఆ పాప పరిహారానికి గాను

Scanned with CamScanner

గద్వాల కోటలో చెన్నకేశవ దేవాలయాన్ని నిర్మించారని కథ ప్రచారంలో ఉంది. చెన్నకేశవ స్వామి ఆలయాన్ని నిర్మించిన తరువాత రాజధాని పూడూరు నుంచి గద్వాలకు మార్చాడు. పూడూరును చాళుక్యులు పరిపాలించగా, చాళుక్యులకు, పల్లవులకు మధ్య జరిగిన యుద్ధంలో పెదసోమభూపాలుడు కూడా పాల్గొని గదను, వాలమును ప్రయోగించడం వల్ల ఈ ప్రాంతానికి "గదవాల (గద్వాల)" అనే పేరు వచ్చిందని చెబుతారు. ఆ విధంగా ఈ కోట గద్వాల కోటగా చరిత్రలో మిగిలిపోయింది. 1663 నుండి 1950 వరకు గద్వాల సంస్థానాధీశుల ఆధీనంలో ఉండిన ఈ కోట, సంస్థానాల రద్దు తరువాత ~~1962~~ ప్రభుత్వ పరమైనది. రాష్ట్ర ప్రభుత్వం తరువాత 1962లో జిల్లాలోనే మొట్టమొదటి డిగ్రీ కళాశాలను ఈ కోట లోపల ఏర్పాటు చేసింది. డిగ్రీ కళాశాల పేరు కూడా రాణి పేరు మీదుగా మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ (MALD) డిగ్రీ కళాశాలగా పెట్టబడింది. గద్వాల సంస్థానాధీశులు సాహిత్య ప్రియులు కావడంతో కోటలో తరుచుగా సాహిత్య సభలు జరిగేవి. కవులకు సంస్థానాధీశులు బహుమతులను కూడా అందజేసేవారు.

చినసోమభూపాలుని హయంలో అష్టదిగ్గజాలనే 8 మంది కవులుండేవారు. వారి కాలంలో సాహిత్యం బాగా అభివృద్ధి చెందినది. అందుకే గద్వాలకు "విద్వద్గద్వాల" అని పేరు. తిరుపతి వేంకట కవులు కూడా గద్వాల సంస్థానాన్ని సందర్శించారు.

Scanned with CamScanner



పాలమూరు జిల్లాలోని అతిపెద్ద సంస్థానం గద్వాలలో శ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామి కొలువై ఉన్నారు. కొంగు బంగారమై భక్తుల కోరికలు నెరవేర్చే చెన్నకేశవస్వామి ఆలయాన్ని 17వ శతాబ్దంలో సోమనాథ భూపాలుడు నిర్మించారు. శ్రీ చెన్నకేశవ స్వామి వారత్వానికి, శౌర్యానికి, విజయానికి మారుపేరు. సాధారణంగా విష్ణుమూర్తికి కుడి చేతిలో చక్రం, ఎడుమ చేతిలో శంఖం, మరో చేతిలో గద ఉంటుంది కానీ ఈ ఆలయంలో కొలువైన చెన్నకేశవ స్వామికి కుడి చేతిలో శంఖం, ఎడుమ చేతిలో చక్రం, మరో చేతిలో గద దర్శనమిస్తుంది. ఇదే ఈ ఆలయాన్ని ప్రపంచంలోని విష్ణుమూర్తి ఆలయాల్లో ప్రత్యేకంగా నిలబెడుతోంది. ప్రస్తుతం ఈ గుడి బాధ్యతను మంత్రాలయ శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం చూసుకుంటోంది.

Scanned with CamScanner




ప్రియదర్శిని జూరాల ప్రాజెక్ట్:-

ప్రియదర్శిని ప్రాజెక్ట్ అని పిలవబడే జూరాల ప్రాజెక్టు తెలంగాణాలోని జోగులాంబ గద్వాల జిల్లాలోని కుర్వపూర్ గ్రామానికి 10 కిలోమీటర్ల దూరంలో ఉంది. కృష్ణ నది మీదుగా, రిజర్వాయర్ 1045 అడుగుల స్థాయిలో ఉండేది. 11.94 టిఎం.సి సామర్థ్యం కలిగిన ఈ విద్యుత్ ప్రాజెక్టును 1995 వ సంవత్సరంలో ప్రారంభించారు. ఈ స్థలంలో, కురవపూర్ క్షేత్ర నది నుండి నీరు ఈ ప్రాజెక్టు నీటిలో కలుస్తుంది. జూరాల అనే స్థలం గద్వాల పట్టణాల మధ్య 20 కిలోమీటర్ల దూరంలో ఉంది.

కృష్ణా నది జోగులాంబ గద్వాల జిల్లా ద్వారా తెలంగాణాలోకి ప్రవేశిస్తుంది. తెలంగాణాలో ఏడాది పొడవునా నీరు ఉన్న ఏకైక జలవిద్యుత్ ప్రాజెక్ట్ ఇది, మరియు ఈ కారణంగా ఆనకట్ట జౌలాయంగా

Scanned with CamScanner



ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు, జోగులాంబ గద్వాల.

గ్రామం దగ్గర ఈ ప్రాజెక్టును నిర్మించారు. ఆత్మకూరు నుంచి గద్వాల

ముఖ్యమైనది. మరియు పర్యాటకులు, ముఖ్యంగా కర్ణాటక మరియు మహారాష్ట్ర నుండి ఈ స్థలాన్ని సందర్శిస్తారు. సంవత్సరమంతా జీవితంలో కురిసే ఆనకట్ట కాకుండా, జలాశయం నుండి 1½ కిలోమీటర్ల దూరంలో ఒక జింకల పార్క్ ఉంది. ఈ పార్క్‌లో సుమారు 100 జింకలు ఉన్నాయి. ఈ ప్రదేశానికి ఆధ్యాత్మికత యొక్క సూచనను జోడిస్తే జూరాల ఆనకట్ట సమీపంలోని రామాలయం మరియు పార్థసారథి ఆలయం ఉన్నాయి. ఈ ఆనకట్టలో సంవత్సరానికి అనేక మంది స్థానిక పర్యాటకులు సందర్శిస్తున్నారు.

ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కావడానికి సుమారు 15 సంవత్సరాలు పట్టింది. 1981 జనవరి 6వ తేదిన అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి టి. అంజయ్య శంకుస్థాపన చేశారు. 1996 ఆగస్టు 5వ తేదిన అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మొదటి దశ కింద నీటిని విడుదల చేసి, జాతికి అంకితం చేశారు.

ఈ ప్రాజెక్టు రాతి కట్టడంతో నిర్మించబడింది (మేసనరీ డ్యాం). ఈ ప్రాజెక్టుకు 64 రేడియల్ క్రస్ట్ గేట్లు, ఎడమ వైపు 4 నాన్ ఓవర్ ఫ్లో బ్లాకులు, కుడివైపు 10 నాన్ ఓవర్ ఫ్లో బ్లాకులు, 6 జలవిద్యుత్ ఉత్పాదన కొరకు నిర్మించిన బ్లాకులు వెరసి మొత్తం 84 బ్లాకులు ఉన్నాయి. ఇన్ని బ్లాకులున్న ప్రాజెక్టు దేశంలో ఇదొక్కటే. ఎడమవైపు 1.7 కిలోమీటర్లు, కుడి వైపు 1.84 కిలోమీటర్లు దూరం మట్టికట్టలు (ఎర్త్ డ్యాం) నిర్మించబడి ఉన్నాయి. గద్వాలకు 16 కిలోమీటర్ల దూరంలో ఉన్న ధరూర్ మండలంలోని రేవులపల్లి గ్రామం దగ్గర ఈ ప్రాజెక్టును నిర్మించారు. ఆత్మకూరు నుంచి గద్వాల

Scanned with CamScanner

వెళ్ళే రోడ్డు మార్గములో ఆత్మకూరు పట్టణానికి 15 కిలోమీటర్ల దూరంలో ఈ ప్రాజెక్ట్ ఉంది. ఆత్మకూరు - గద్వాల రహదారి ఈ ప్రాజెక్ట్ పై నుంచి వెళుతుంది.




**గద్వాల రైల్వేస్టేషను:-** గద్వాల రైల్వేస్టేషను జిల్లాలోనే తొలి రైల్వే జంక్షను గా మారింది. రైల్వే జంక్షన పనులు జరుగుతున్న కాలంలోనే రైల్వేస్టేషను ఆధునీకరణ పనులు చేపట్టారు. పురాతన సంస్థానానికి ప్రతీకగా రైల్వే స్టేషను భవన నిర్మాణం కూడా కోట ఆకారంలోనే, పర్యాటకులను ఆకట్టుకొనే విధంగా నిర్మించారు. కోట బురుజులు ఆకారం, గోడంపైన కోట నమూనా స్పష్టంగా కనిపించేటట్లు చేసి భవనం మొత్తాన్ని మట్టి రంగుతో తీర్చిదిద్దారు.

--→ 2001 లో గద్వాల నుండి మాచర్ల వరకు ఒక రైల్వే లైన్ను ప్రభుత్వం ప్రతిపాదించింది. అది పూర్తైతే మన స్టేషను ఇంకా పెద్ద జంక్షనుగా మారుతుంది.

Scanned with CamScanner

# గద్వాల సంస్థానాధీశులు

1947 లో దేశం స్వాతంత్ర్యం పొందిన తరువాత ఏర్పడిన తొలి ప్రజా ప్రభుత్వపు ఉపప్రధాని హోం మంత్రి సర్దార వల్లభాయి పటేల్ గారి కృషి ఫలితంగా 500లకు పైగా ఉన్న దేశీయ సంస్థానాలు మాతృభూమిలో విలినమైన పూర్వపు భూస్వామ్య పద్ధతులు అంతమైనాయి. మన దేశం నాటినుండి ప్రజాస్వామ్య దేశంగా ఏర్పడింది.

పూర్వపు హైదరాబాదు సంస్థానం 1956లో విభజన అయిన తర్వాత ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. నిజాం రాష్ట్రంలోని ఆంధ్ర, మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాలు పరిసర రాష్ట్రాలలో విలినమయ్యాయి. భాషా, రాష్ట్రాలకు అంకురార్పణ జరిగింది. తెలంగాణ ప్రాంతంలో గల మహబూబ్ నగర జిల్లా అసలు పేరు పాలమూరు. ఆరవ నిజాం మహబూబ్ అలీఖాన్ పాలమూరును మహబూబ్-నగర జిల్లాగా, మార్చారు. ఈ జిల్లాలో గల సంస్థానాలు గద్వాల, అమరచింత, వనపర్తి, గోపాల పేట, జటప్రోలు, ఆటకొండు... మొదలగునవి.

Scanned with CamScanner

గద్వాల సంస్థాన వైశాల్యం 1200 చదరపు మైళ్ళు. ఇది కృష్ణా, తుంగభద్రా నదుల మధ్యా వ్యాపించి ఉన్న నడిగడ్డ.



ఓరుగల్లును పాలించిన కాకతీయుల కాలం నుండి ఈ రెండు నదులు గల ప్రాంతాన్ని దోఆబ్ అని కూడా అనేవారు. ఇది అంతా అరణ్యావృతమైన ప్రాంతం. ఓరుగల్లు ప్రభువు ప్రతాపరుద్ర చక్రవర్తి, ఆయన సేనానులు, సామంతులు ఇక్కడి అడవులను నిర్మూలించి, ఈ భూమిని వ్యవసాయ ప్రాంతంగా మార్చారు. క్రీ.శ. 1290లో ప్రతాపరుద్ర చక్రవర్తి "ఐజ" గ్రామ నివాసి అయిన బుద్దారెడ్డిని ఏడుసీమల పరిపాల -నాధికారిగా నియమించారు. ఆ కాలంలో పరిపాలనాధికారిని

నాడెగౌడు అని వ్యవహరించేవారు. బుద్ధారెడ్డి పాలనలో గల ఏడు సీమలలో అలంపూర్ సీమ కూడా ఒకటి.

1323 లో కాకతీయుల సామ్రాజ్యం మహమ్మదీయుల దండయాత్ర వలన అస్తమించింది. దీనితో నాడెగౌడ్లు స్వాతంత్రులు అయిన వారు 1347 నుండి 1489 వరకు బహమనీ సుల్తానులకు సామంతులుగా ఉండేవారు. 17వ శతాబ్దంలో కొంతలపాడు గ్రామవాసి "పెద్దారెడ్డి" కర్నూలు మండలానికి నాడెగౌడ్ గా ఉండేవాడు. ఇతను పూడూరు నాడెగౌడైన 'వీరారెడ్డి' పుత్రిక "ఒకటమ్మను" వివాహం చేసుకున్నాడు. వీరికి పెద్ద సోమ భూపాలుడు జన్మించాడు. ఇతనిని సోమనాద్రి అని కూడా అనేవారు. 1663 నుండి 1712 వరకు అనగా 49 ఏండ్లు ఈయన యోధునిగా, పరిపాలకునిగా, కవిగా పరిపాలనా భారాన్ని వహించాడు. ఈయనకు ఇద్దరు భార్యలు. ఒకటి పేరు అమ్మకట రెండవ ఆమె పేరు లింగమ్మ. అమ్మకట కు సంతానం లేదు. రెండవ భార్య లింగమ్మకు ఇద్దరు మొగపిల్లలు జన్మించారు. 1) రాజా తిరుమల రావు

2) రాజా రామ భూపాలుడు.

పెద్ద సోమ భూపాలుడు పూడూరు కోటను మరమ్మత్తు చేసే కాలంలో దొరికిన నిక్షేపంతో శత్రువులకు అభేద్యంగా ఉండేల గద్వాల కోటను కట్టించాడు. కోటలో చెన్నకేశవ స్వామి ఆలయాన్ని కట్టించి రాజధానిని పూడూరు నుండి గద్వాలకు

మార్చాడు. ఔరంగజేబు పెద్ద సోమభూపాలునికి "రాజా" అనే బిరుదు ఇచ్చి బనగానపల్లెతో పాటు కర్నూల్ సీమలో ఉన్న 6 మహాలుపై సర్వాధికారాన్ని ఇచ్చారు. 1709 నుండి 1712 వరకు కర్నూలు దుర్గం రాజా సోమభూపాలుని ఆధీనంలో ఉండేది. కర్నూలు కోటను స్వాధీనం చేసుకోవడానికి నిజాముల్ ముల్క్ తన సేనాని దిలేర్‌ఖానును పంపాడు. రాజా సోమభూపాలునికి దిలేర్‌ఖానుకు కర్నూల్ సమీపంలో నిడుదూరు మెట్ల వద్ద జరిగిన యుద్ధంలో రాజా సోమభూపాలుడు దెబ్బ తిన్న అప్పుడు రాజు మరణించాడు.



గద్వాల సంస్థానాధీశులు పాలనాటి రెడ్లు. వారిది మిడిమిళ్ళ గోత్రం. వంశం ముష్టిపల్లి. వారి సంప్రదాయం వైష్ణవం. చెన్నకేశవ స్వామి వారి కులదైవం.

పూడూరును చాళుక్యులు పాలించగా. చాళుక్యులకు పల్లవులకు జరిగిన యుద్ధంలో పెద సోమభూపాలుడు ఒక గద, వాలము అనే ఆయుధములను ప్రయోగించాడు. అందుకే ఆయన నిర్మించిన కోటకు (గద+ వాలు) "గద్వాల" అని పేరు పెట్టారు.



గద్వాల దుర్గాన్ని కట్టించేముందు అవిఘ్నాల నివారణకు కోనేరుబావి అనే (బర్నా బావిని బలి ఇచ్చారని, ఆ పాప పరిహారానికి గాను కోటలో చెన్నకేశవ ఆలయాన్ని నిర్మించారని ఒక ప్రతీతి. పెద సోమభూపాలుడు తమ తండ్రి వల్ల లభించిన విజలో తమ తల్లి లకమాంబ పేరున ఒక బావిని త్రవ్వించారు. గద్వాల రాజ్యాన్ని పాలిస్తూ నంద్యాల, సిరిగొప్ప, సిద్ధాపురం, అహోబిలం, బండి ఆత్మకూరు, సిరివెళ్ళ ప్రాంతాల వరకు తమ రాజ్యాన్ని విస్తరింపచేసుకున్నారు. 1909లో కర్నూలు నవాబును గెలిచి, ఆయన ఖడ్గాన్ని అతిపొడవైన (32 అడుగులు) ఫిరంగిని

గద్వాల కు తరలించాడు. సోమనాద్రి జయదేవకవి సంస్కృతంలో "గీత గోవిందాన్ని" తెలుగు భాషలో అనువదించాడు. పెద సోమభూ-పాలుడి మరణానంతరం అతని భార్యలు అమ్మక్క, లింగమ్మ ఇద్దరు, గద్వాల సంస్థానాల పాలనా భారాన్ని నిర్వహించుటకు తమకు విశ్వాసపాత్రులైన "కల్లా వెంకన్న", "రమణయ్యలను" వినియోగించారు. వీరి పర్యవేక్షణ 1712-1723 వరకు గడిచింది. 1723-1724 వరకు రాణి అమ్మక్క పాలన కొనసాగింది. 1724-1738 వరకు రాణి లింగమ్మ పాలన కొనసాగింది. వీరి కాలంలోనే బీచుపల్లి వద్ద కృష్ణానది మధ్యలో గల ఎత్తైన కొండపై నిజాం కోట నిర్మాణం ప్రారంభమైంది. త్రాగునీటి ఎద్దడి నివారణకు గద్వాలలో రాణి లింగమ్మ బావిని త్రవ్వించారు. 1723లో నిజాముల్ ముల్క్ తో సంధి చేసుకొని ఆయన అధికారాన్ని రాణి లింగమ్మ అంగీకరించారు.

రాణి లింగమ్మ ప్రథమ పుత్రుడు రాజా తిరుమలరావు 1739-1742 వరకు పాలన చేశాడు. వీరి కాలంలోనే బీచుపల్లి వద్ద నిజాం కోట నిర్మాణం పూర్తి అయింది. తిరుమలరావు కు ఇద్దరు మంగమ్మ, చొక్కమ్మ. తిరుమలరావు మృతి అనంతరం మంగమ్మ '1' సంవత్సరం పాలించారు. చొక్కమ్మ 1743-1747 వరకు పాలించారు. ఈమె కాలంలోనే నిజాం కోటలో (ఆంజనేయ స్వామి) విగ్రహ ప్రతిష్ఠాపన జరిగింది.

Scanned with CamScanner

పెద సోమభూపాలుని రెండవ కుమారుడు రామారావు. ఇతనిని బోరవెల్లి సంస్థానం రాణి గౌరమ్మ దత్తత తీసుకున్నది. రాణి చొక్కమ్మ అనుమతితో ఆమె కొడుకు చిన సోమభూపాలుని పక్షాన 1747-1761 వరకు రామారావు పరిపాలన కొనసాగించారు. ఈయన హయంలోనే బోరవెల్లి సీమలోని గ్రామాలన్నింటిని గద్వాల సంస్థానంలో చేర్చారు. వారు అలంపూరు నవాబు సహాయంతో కర్నూలు నవాబు పై యుద్ధం చేసి ఓడించారు. కర్నూల్ జిల్లాలోని జొకు వరకు వారు విజయ దుందుభిని కొనసాగించి వేతంచర్లలో చెన్నకేశవ స్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు.

రాజా రామారావు అనంతరం రాజా చిన సోమ భూపాలుడు 1762-1794 వరకు కొనసాగించారు. వారు గంగనపల్లి, ఉప్పేరు, పాలకు-లను ఓడించి, ధరూరు పరగణాను, గద్వాల సంస్థానంలో చేర్చుకున్నారు. వారు గద్వాల కోటలోని చెన్నకేశవ ఆలయ శిఖరాన్ని తమ భార్య పేరున కట్టించారు. 1779లో గద్వాలలోని చెన్నకేశవ ఆలయానికి ఉత్తరాన రామాలయ నిర్మాణం జరిగింది. 1773-1775 మధ్య వేతంచర్ల మహాలు పై వారికి గల నాడగౌడ అధికారాన్ని కర్నూలు నవాబు రద్దు చేశాడు. రాజా చిన్న సోమభూపాలుడు 1794లో వ్యాధిగ్రస్తు-లై మరణించారు.

రాజా చిన సోమభూపాలునికి అభినవ భోజుడు అని బిరుదు కలదు. వారు రతి రహస్యం అనే శృంగార కావ్యాన్ని రచించారు. వారి ఆస్థానంలో అనేకమంది కవి పండితులుండేవారు. చిన సోమ భూపాలుని అనంతరం రామభూపాలుడు 1794-

Scanned with CamScanner

1807 వరకు పరిపాలన కొనసాగించారు. వీరికి పుత్రసంతానం లేదు. రామభూపాలుడు యొక్క కుమార్తె లింగమ్మ, జోళవరం నల్లారెడ్డి కుమారుడు సీతారామారావును వివాహం చేసుకున్నారు. సీతారామారావును, రామభూపాలుడు ఇల్లరికం ఉంచుకొని రాజా రామభూపాలుడు అనిపేరు పెట్టి పాలనా భారాన్ని అప్పగించాడు. 1800లో నిజాం నవాబు రాజా సీతారామ భూపాలునికి బహద్దూర్ అని "భూపాల్" అని బిరుదు ఇచ్చి గౌరవించినారు. వారు 1807-1840 వరకు పరిపాలన సాగించారు. వీరికి లింగమ్మ, అనంతమ్మ, వెంకటలక్ష్మమ్మ అని ముగ్గురు భార్యలు ఉండేవారు. రాజా సీతారామ భూపాల్ మరణానంతరం మొదటి భార్య లింగమ్మ 1839-1840 వరకు పాలన సాగించారు. ఈమె వడ్డేపల్లి నల్లారెడ్డి కూమారుడు, రామన్నను దత్తత తీసుకొని అతనికి 'రాజా సోమభూపాలుడు (తృతీయ) అని పేరు పెట్టి పాలనా భారాన్ని అప్పగించారు. అతనికి సైనికులకు వివాదం ఏర్పడి 1840 జూన్ 3వ తేదిన నిండు దర్బారులోనే సైనికులు అతనిని కాల్చి చంపారు.

అనంతరం రాజా సీతారామ భూపాలుని 3వ భార్య వెంకటలక్ష్మమ్మ 1840 రాజ్య భారాన్ని వహించారు. వారికి కూడ సంతానం లేనందున మేనల్లుడైన వెంకటాపురం రామకృష్ణారెడ్డి కుమారుడు రామన్నను దత్తత తీసుకొని నిజాం ప్రభుత్వ అనుమతి పొంది అతనికి రాజా రామభూపాలుడని పేరు పెట్టి 1845లో పట్టాభిషేకం చేశారు. వెంకటలక్ష్మమ్మ 1840-1865 వరకు రాజ్యాన్ని ఏలారు. ఈమె కాలంలోనే చెన్నకేశవాలయానికి గోపురం కట్టించారు వీరి కాలంలోనే గద్వాలకు పోలీసు, సివిల్, రెవిన్యూ, అధికారాలు లభించాయి. 1865-1901 వరకు రాజ రామ భూపాలుడు-II

Scanned with CamScanner

స్వతంగా పాలనాబాధ్యతలను చేపట్టారు. నిజాం నవాబు పాలనాధి-
కారంలోకి ఈ సంస్థానం వున్ననందున గద్వాల రాజు కూడా (బ్రిటిష్
రాజులతో సంబంధాలు ఏర్పరచుకున్నారు.

రాజా రామభూపాలునికి రాణులు, లక్ష్మీదేవమ్మ అని ఇద్దరు భార్యలు వారికి కూడా సంతానం కలుగలేదు. వారి స్థానంలోనే పాగపుల్లారెడ్డి (ప్రస్తుత పాగపుల్లారెడ్డి తాత) దివానుగా పని చేస్తారు. పాగపుల్లారెడ్డి మాతామహులు వీరారెడ్డి కొత్వాలుగా వారికాలంలో పని చేశారు. రాజరామభూపాల్-II కి సంతానం లేనందున ఆయన సోదరుని పుత్రుడైన వెంకటరామారెడ్డిని పెంచుకున్నారు. ఈయనకే "మహారాజా సీతా[illegible]భూపాల్ బహద్దూర్ అని నామకరణం చేసి నిజాం నవాబు [illegible]ంది 1901 లో గద్వాల సంస్థానం సింహాసనం పై



స్వయంగా పాలనాబాధ్యతలను చేపట్టారు. నిజాం నవాబు పాలనాధి-
కారంలోని ఈ సంస్థానం స్వతంత్రంగా నడిచిన గద్వాల రాజు కూడా (బ్రిటిష్
రాజుతో సంబంధాలు ఏర్పరచుకున్నారు.

రాజా రామభూపాలుని రాణులు, లక్ష్మీదేవమ్మ అని ఇద్దరు భార్యలు వారికి కూడా సంతానం కలుగలేదు. వారి స్థానంలోని సోమపుల్లారెడ్డి (ప్రస్తుత సోగపుల్లారెడ్డి తాత) దివానుగా పని చేస్తారు. సోగపుల్లారెడ్డి మాతామహులు వీరారెడ్డి కొత్వాలుగా వారికాలంలో పని చేశారు. రాజరామభూపాల్-II కి సంతానం లేనందున ఆయన సోదరిని పుత్రుడైన వెంకటరామారెడ్డిని పెంచుకున్నారు. ఈయనకే "మహారాజా సీతారామభూపాల్ బహద్దూర్ అని నామకరణం చేసి నిజాం నవాబు నుండి అనుమతి పొంది 1901 లో గద్వాల సంస్థానం సింహాసనం పై అధిష్ఠింప చేశారు.



మహారాజా సీతారామ భూపాల్ 1901 నుండి 1924 వరకు ఈ సంస్థానాన్ని పరిపాలించారు వారి కాలంలోనే సంస్థానం అభివృద్ధి చెందింది. 1912 లో ఢిల్లీ దర్బారులో వారికి గొప్ప సన్మానం జరిగింది. కర్నూలు తాలూకా ఓటుదాల గ్రామానికి చెందిన కారెడ్డిగారి కుమార్తె ఆదిలక్ష్మి దేవమ్మను వారు వివాహం చేసుకున్నారు. వారికి వరలక్ష్మి దేవమ్మ, శ్రీలక్ష్మి దేవమ్మ అనే ఇద్దరు పుత్రికలు కల్గారు. 1914 మే 12న తేదిన అనారోగ్య కారణాన మహారాజా సీతారామ భూపాల్ చిన్నతనంలోనే మరణించినారు.

రాజా సీతారామ భూపాల్ అనంతరం వారి ఏకైక ధర్మపత్ని మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ పరిపాలనాధికారాన్ని చేపట్టారు. దత్తపుత్ర సంతానం లేనందున 1924 లో నిజాం ప్రభువు గద్వాల సంస్థానమును తమ పాలనలోకి తీసుకున్నారు. గద్వాల సంస్థాన పాలనను తిరిగి ఇవ్వాలని నిజాం ప్రభువుకు నచ్చచెప్పడానికి రాణి గారికి 5 సం|| పట్టింది. తమ పక్షాన వాదించడానికి సుప్రసిద్ధ న్యాయవాది 'బూర్గుల రామకృష్ణారావు గారి'ని నియమించారు. 5 సం|| ల [illegible] తర్వాత రాజ్యపాలనా భారాన్ని తిరిగి రాణిగారికి నిజాం అప్పగించారు. వారి పాలన 1928-1949 వరకు కొనసాగింది. వారి పెద్ద పుత్రిక [illegible] రాజా [illegible] రాజా కృష్ణ రామ్, [illegible] [illegible] రాణి ఆదిలక్ష్మి దేవమ్మ గారు

పాలన సాగించారు.



15 వ ఆగష్టు 1947 లో భారతదేశంలో బ్రిటీష్ అయిన పరాయివాల పాలన అంతమై ప్రజాస్వామ్యం ఆవిర్భవించింది. నిజాం సంస్థానం భారతయూనియన్‌లో 1948 సెప్టెంబర్ 17 న విలీనమైంది. మేజర్ జనరల్ జయంత్‌నాథ్ చౌదరి సైనిక పాలన ఏర్పడింది. 1949 లో జాగీరులు రద్దయినాయి. జాగీర్దారులందరికి రాజభరణాలిచ్చి ఆ సంస్థానాలను, జాగీర్‌లను హైదరాబాదు ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది.

1663 లో మహారాజా పెద సోమభూపాలుని పాలనలో అస్తిత్వం స్వాధీనం చేసుకున్న గద్వాల సంస్థానం 1949 లో మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ పాలనలో అంతమైంది. మహారాణి గారు కూడా 18-08-1953 న దివంగతులైనారు.

Scanned with CamScanner

ఉత్సవ ఊరేగింపును ప్రత్యేక పల్లకీలలో ఆలయాల నుండి కోట ముందు గల రథాల వద్దకు తీసుకొని వచ్చి అక్కడి నుండి మూడు తేర్లలో వేలాడి. ప్రజలు తేరుమైదానం నుండి కోటప్ప స్వామి దేవాలయం వరకు లాగడం, సంస్థానంలోని బలగాలు ఏనుగులు, గుర్రాలు, ఒంటెలు, ఆవులు, ఎద్దులు వెంటరాగా సంగీత నృత్య ప్రదర్శనల భాగవతులు, రాజస్థాన దళసభ్యులు, మహారాజుల వస్త్రాలను ధరించిన రాజవంశీకుల మేడ వెల్లాలలో ఊరేగింపులో రాగా, పండితుల వేద పఠనాల పూజల మధ్య గంటలు మోగిస్తూ తేర్ల ముందు నడవడం, మూడు తేర్లను కోటప్ప స్వామి దేవాలయం వరకు లాగడం, తేరు మైదానంలో రాజుల ఎదుట ముందు చెండుపూలు, రుద్రాక్ష పూలను వెండి తట్టలతో చల్లడం, కేరింతం, ఈలలు, చెక్క భజనలు, కోలాటాలు, బాణా సంచాలను కాల్చడం ఒక ప్రత్యేక ఆకర్షణ. ఇవి గత వైభవ స్మృతులు. సంస్థాన సమయాలలో నుండి ఈ తిరునాల ఉత్సవాలకు ప్రజలు వేల సంఖ్యలో వచ్చేవారు.

రాజా సీతారామ భూపాల్ కూడ ఒక నాటక బృందాన్ని సమకూర్చి శ్రీరామ పట్టాభిషేక, నాటకాన్ని ప్రదర్శించేవారట. ఇది వారి కళాతృష్ణకు ఒక నిదర్శనం. మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ 20 ఏళ్ళ పాలనలో వారి పై పెను బాధ్యతలు పడ్డాయి. నిజాం ప్రభుత్వం నుండి తిరిగి గద్వాల సంస్థాన పాలనాధికారాన్ని పొందడం, తమ జ్యేష్ఠ కుమార్తె వరలక్ష్మి దేవమ్మను దోమకొండ సంస్థానాధీశులు రాజా రామేశ్వర్ రావు పుత్రుడు సోమేశ్వర్ రావుకి



ఇచ్చి వివాహం జరిపించడం, రెండవ కూతురు శ్రీలక్ష్మీదేవమ్మ కు పాపన్నపేట సంస్థానాధీశుడైన రాజా రామచంద్రా రెడ్డి తో వివాహం చేయడం, ప్రథమ కుతురి కొడుకు రాజా కృష్ణరామ భూపాలను పెంచి పట్టాభిషిక్తుని చేయడం, ఆయనకు వరంగల్ జిల్లా మానుకోట తాలుకా మోటాటి రెడ్లకు చెందిన శ్రీలతాదేవి తో వివాహం జరిపించడం, నిజాం నవాబుల కాలంలో గద్వాల సంస్థానాన్ని తన చాతుర్యంతో, నేర్పుతో, కృషి చేసి గద్వాల సంస్థాన యొక్క ప్రజలను తన కన్న బిడ్డలవలె పాలించారు.

ఈ విధముగా గద్వాలను పాలించిన రాజులు గద్వాలకు ఎంతో కీర్తి ప్రతిష్ఠలు తెచ్చారు.

Scanned with CamScanner

MALD. GOVT DEGREE & PG COLLEGE, GADWAL

JOGULAMBA GADWAL DIST

# మన ఊరు-మన చరిత్ర

STUDENT STUDY PROJECT
2022-23

SUBMITTED TO

TELANGANA SAHITYA ACADEMY, HYDERABAD

&

COMMISSIONER OF COLLEGIATE EDUCATION, HYDERABAD

ON

MY VILLAGE: ____________

MANDAL: GADWAL

DISTRICT: GADWAL

SUBMITTED BY

NAME OF THE STUDENT: B. RITHIKA ANAND

HALL-TICKET NO: 8003302490800l

PROGRAM: MANA OORU- MANA CHARITRA

(SUPERVISOR)

(COLLEGE COORDINATOR)

(DIST COORDINATOR)

(PRINCIPAL)

Scanned with CamScanner

# గద్వాల కోట

Scanned with CamScanner

# గద్వాల కోట

గద్వాల కోట మహబూబ్ నగర్ జిల్లాలోని కోటలన్నిటికి ప్రసిద్ధి చెందినది. ఇది గద్వాల పట్టణం నడి బొడ్డున ఉంది. ఈ కోటను రాజా పెద్ద సోమభూపాలుడు క్రీ.శ 1662 లోని నిర్మించారు. ఇతనికి నల్ల సోమనాద్రి అని పేరు కూడా ఉంది. ఇదే కోటలో చెన్నకేశవ స్వామి దేవలయాన్ని సోమనాద్రియే అత్యంత సుందరంగా నిర్మించాడు. దేవాలయ గోడలపై ఉన్న శిల్పకళ దేవాలయం ఎదుట ఉన్న 90 అడుగుల గాలిగోపురం ఇప్పటికీ చూపరులను ఆకట్టుకుంటాయి. కోటలోపల ప్రస్తుతం ప్రభుత్వ డిగ్రీ కాలేజి, ప్రభుత్వ జూనియర్ కళాశాల నడుస్తున్నాయి.



## కోట చారిత్రక నేపథ్యం:

రాజా పెదసోమభూపాలుడు (నల్ల సోమనాద్రి) పూడూరు రాజధానిగా పరిపాలించేవాడు. పూడూరు కోటను మరమ్మత్తు చేస్తుండగా సర్వనిధి లభించగ, శత్రు దుర్భేధ్యంగా ఉండాలని ఉద్దేశంతో గద్వాలలో మట్టి కోటను కట్టించాడు. కోట నిర్మాణంలో ఎన్నో అవాంతరాలు రావడంతో కేశవాచారి అనే బ్రాహ్మణుడిని బలి ఇచ్చారని ఆ పాప పరిహారానికి గాని గద్వాల కోటలో

కోటలోని నిర్మాణాలు:



ఇది వలయాకారంలో ఉన్న మట్టికోట. కోట బయట వైపు ఎత్తైన పెద్ద పెద్ద బురుజులతో మట్టితో వైపు ఎత్తైన పెద్ద పెద్ద నిర్మించబడింది. లోపల వైపు కోట మట్టానికి రాతి గోడ ఒక పొరగా నిర్మించాడు. బయట మట్టి గోడలు వర్షాకాలంలో తరుచుగా కూలిపోతున్నప్పటికి లోపలి రాతి గోడ ఏ మాత్రం చెక్కు చెదరలేదు. కోటలోకి శత్రువులు ప్రవేశించకుండా కోట బయట చుట్టూర నీటితో నింపడానికి కందకం నిర్మించాడు. నేటికి కందకం పట్టణంలోని మురికి నీటితో నిండి నాటి దృశ్యాన్ని తలపిస్తుంది. పశ్చిమాన కోట ప్రవేశద్వారం ఉంది. కోటలోపలికి ప్రవేశించగానే కుడి వైపు శిథిలమైన అధికారుల భట్టుల నివాస స్థావరాలు కనిపిస్తాయి. వాటిని దాటుకొని ముందుకు వెళ్తే కుడివైపు ఎత్తైన ఆలయాల ప్రహరి గోడ కనిపిస్తుంది. ప్రహరిలోపల ఆలయాల సముదాయం కనిపిస్తుంది. వీటిలో మూడు ఆలయాలు చెప్పుకోదగినవి. వాటిలో ప్రధానమైనది గద్వాల సంస్థాన ప్రభువుల ఇలవేల్పైన శ్రీ చెన్నకేశవస్వామి ఆలయం. ఇది మిగిలిన ఆలయాలకు మధ్యలో ఉండి ఎత్తైన వేదిక మీద నిర్మించబడి ఉంది. ఆలయం ముందు గాలి గోపురం ద్వారా ఆలయంలోని వచ్చే దారిలో మెట్ల దగ్గర గంటా వేదిక ఉంది. రాతి స్తంభాలకు చాలా పెద్దదైన గంట వేలాడి ఉంటుంది. ఈ ఆలయానికి ఇరువైపుల మరో రెండు ఆలయాలు ఉన్నాయి. వీటిలో ఒక శివాలయం. ఈ ఆలయాలలోని

శిల్పాలు ఆకట్టుకుంటాయి. ఈ మూడు ఆలయాలు ఒకే ఆవరణలో ఉన్నాయి ఆలయాల ఆవరణలోకి ప్రవేశించడానికి రెండు ప్రధాన మార్గాలు మార్గాలు ఉన్నాయి. తూర్పు వైపు ఉన్న గాలి గోపురం ద్వారా, ఉత్తర ద్వారం ప్రవేశించవచ్చు. దక్షిణం వైపు కూడా మరో ద్వారం ప్రవేశించవచ్చు. దక్షిణం వైపు ద్వారం నుండి వెళితే కోటలోపల పురాతన బావి కనిపిస్తుంది ఆలయాల ప్రక్కన అనుకొని ఆగ్నేయాన రెండు వరుసలలో ఎదురుదురుగా రాజ భవనాలు ఉండేవి. కోటలో తర్వాత ఏర్పాటు చేసిన డిగ్రీ కళాశాలకు చెందిన భవనాలు, రసాయన శాస్త్ర ప్రయోగశాలలో ఏర్పాటు చేశారు. పాత భవనం శిథిలమవ్వగా కొత్త ప్రయోగశాల నిర్మితం తరువాత ఆధునీకరించబడి పూర్తిగా రూపు రేకలు మారిపోయింది. ఈ భవనానికి దక్షిణం వైపు కొన్ని శిథిలాలు మాత్రం మిగిలి గత చరిత్రకు ఆనవాళ్ళుగా కనిపిస్తాయి. ఈ భవనం దక్షిణం వైపు భవనానికి, కోటలోని బావులకి దారి ఉంది. ఈ బావి నాడు రాణి గారికి ఈతకు ఉపయోగించినట్లు తెలుస్తుంది.




గోపురానికి దగ్గరలో ఇటువంటి డిగ్రీ కళాశాల స్వర్ణోత్సవాల సందర్భంగా నాటి సంస్థానపు వీర వనిత మహారాణి ఆదిలక్ష్మమ్మ దేవి విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేశారు. కోటలోపలికి ప్రవేశించినప్పుడు ఎడమవైపు జూనియర్ కళాశాల భవనం కనిపిస్తుంది. కోటలో ఉత్తరం వైపు ఆటస్థలం, తూర్పు వైపు అల్లమ్మ దేవాలయం ఉన్నాయి.

## కోటలో సినిమా చిత్రీకరణలు:

గద్వాల కోటలో కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి నటించిన కొండవీటి రాజా అను తెలుగు చిత్రం షూటింగ్ జరిగింది గద్వాల ప్రాంతానికి చెందిన సినీ ఫైనాన్సియర్, నిర్మాత బుర్రి వెంకట్రామిరెడ్డి నిర్మాణంలో ఈ చిత్రం వచ్చింది. దాదాపు నెల రోజులకు పైగా గద్వాల కోటలో సినిమా చిత్రీకరణ జరిగింది. కోట చుట్టూ ఉండిన కందకంలో, కోట లోపల బావి దగ్గర పెట్టింగులు, కోటలోపల ఆలయ సముదాయంలో అంగాంగ విరాంగమే పాట చిత్రీకరణ జరిగింది. దాదాపు చివరి షూటింగులన్నీ కోటలో చిత్రీకరించబడినవి.



చనుకేవ దేవలయాన్ని నిర్మించిన తరువాత రాజధాని పూడూరు నుంచి గద్వాలకు మార్చాడు. పూడూరును చాళుక్యులు పరిపాలించగా, చాళుక్యులకు పల్లవులకు మధ్య జరిగిన యుద్ధంలో పెద్దసోమనాథబాలుడు కూడా పాల్గొని గదను వాడటము (ప్రయోగించడం) వలన ఈ ప్రాంతానికి 'గదవాల' (గద్వాల) అనే పేరు వచ్చిందని చెబుతారు. ప్రధానంగా ఈ కోట గద్వాల కోటగా చరిత్రలో మిగిలిపోయింది. 1663 నుండి 19950 వరకు సంస్థానాధీశుల ఆధీనంలో ఉండిన ఈ కోట ప్రసంస్థానాల తరువాత ప్రభుత్వం పరమైంది. రాష్ట్ర ప్రభుత్వం తరువాత 1962లో జిల్లాలోనే మొట్టమొదటి డిగ్రీ కళాశాలను ఈ కోటలోపల ఏర్పాటు చేసింది. డిగ్రీ కళాశాల పేరు కూడా రాణి పేరు మీదుగా మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ (మాల్ట్) డిగ్రీ కళాశాలగా పెట్టబడింది. గద్వాల సంస్థానాధీశులు సాహిత్యప్రియులు కావడంతో కోటలో తరుచుగా సాహిత్య సభలు జరిగేవి. కవులకు సంస్థానాధీశులు బహుమతులను కూడా అందజేసేవారు. చినసోమభూపాలుని హయంలో అష్టదిగ్గజాలనే 8మంది కవులుండేవారు. వారి కాలంలో సాహిత్యం బాగా అభివృద్ధి చెందినది. అందుకే గద్వాలకు విద్యాధ్వా అని పేరు. తిరుపతి వేంకట కవులు కూడా గద్వాల సంస్థానాన్ని సందర్శించారు.





**కొప్పు వేంకటాచార్యులు** :- ఈయన గద్వాలకు చెందిన సంస్కృతాంధ్ర కవి "నిజాము రాష్ట్ర ధురవరు" పేరుతో వీరి పద్యాలున్నవి అని గోలకొండ సంచికలో పేర్కొనడం జరిగింది. ఈయన రచనలు లభ్యం కాలేదు.

సంతతాత్మక మానుష సంతతికిన
దినదినం జీవనం బిచ్చి తేజరిల్ల
మహిత నైజాము రాజ్యమిమ్మహి వెలుగు
దిని కేనయగు దేశంబు గానమెందు.

**పురాణం మల్లయ్య** :- ఈయన గద్వాలకు చెందినవారు. క్రీ.శ. 1894 లో జన్మించినవారు. 'రాష్ట్రాభిక్యాత' పేరుతో నిజాం రాష్ట్రాన్ని ప్రశంసిస్తూ పద్యాలు రాయడం జరిగింది.

చెందు నోగాడు గద్వాలయందె వినుడి
ఇట్టి విద్యార్థికులను పోషించునట్టి
యాదిలక్ష్మి మహారాణి ననవరతము
కేశవస్వామి కరుణ రక్షించుగాత.

**తిరుమల కృష్ణమాచార్యులు** :- వీరి కాలం క్రీ.శ. 1762-1794. వీరి నివాసం గద్వాల, యథాశ్లోక తాత్పర్య సహితంగా రామాయణంలోని సుందరకాండను 3 ఆశ్వాసాలలో రాశాడు. కథాగమన విషయంలో రచనలు సహజంగా, సలక్షణంగా ఉండేటట్లు అనువాదం చేశాడు. ఇతడు తన గద్యంలో అష్టభాష కవిత సమానో వైభవ ధురంధరుడని చెప్పుకున్నాడు. ఈయన బ్రౌను దొరగారికి పరిచితుడు. ఈయన సీతారామభూపాలుని ఆస్థానంలో కూడా ఉండేవాడు.

Scanned with CamScanner

**పెరంబుదూర్ వెంకట కృష్ణమాచార్యులు** :- 1864 కాలానికి చెందిన గద్వాలకు చెందిన కవి. "కవితా హూంతారములు" అన్న పేరుతో పద్యాలు రాశారు.

కవితాకల్పకవల్లి పల్లవితమై కన్పట్ట నద్దానికిన్
గవితని రసపుష్టి దోమద విధిన్ గావింప బెంపొందుచున్
భువితవుల్ వెదజల్ల బుష్పవతియై భూరిష్ఠ పాకంబులన్
జవులారన్ రసికాగ్రణి జనమనస్సంతృప్తి గావింపదే.

**ధర్మవరం రామకవి** :- (క్రీ.శ. 1780 ప్రాంతంవారు. గద్వాల నివాసి. సోమభూపాలుని ఆనతితో "ముకుంద విలాసం" ను రచించాడు. కాని అది లభించడం లేదు. గోలకొండ కవుల సంచికలోని శేషాద్రి రమణకవుల పరిచయంలో ఈయన పేరు ఉంది.

**గొబ్బూరు సంజన్న (1882)** :- సంస్కృతాంధ్ర భాషల్లో పండితులైన వారు గద్వాల సంస్థానంలో తహశిల్దారుగా పనిచేశారు. బీచుపల్లి, మల్దకల్ ఆలయాల అభివృద్ధికి పాటుపడినారు. శ్రీ గిరిశాచల వేంకటేశ్వర శతకం, దాంపత్య సుఖబోధిని, మానసబోధ మొదలైన రచనలు చేశారు.

మ. వినుమా కామ్యము కష్టదాయకము గోవిందు ప్రశంసించక
ధనమార్జ్యప్త విభూతి గోర తరమా ధమాజాతిరిక్తంబుగా
ననుమానింపక నవ్య యుననుటకొ వత్తొంత సద్భక్తినో
మనమా సన్నధమాశ్రయుంచి మరుమా మా కాంతు జింతింపుమా

(గోలకొండ కవుల సంచిక)

**పురాణం మల్లయ్య (క్రీ.శ. 1894)** :- గద్వాలకు చెందిన పురాణం మల్లయ్య గురించి గోలకొండ కవుల సంచికలో కొన్ని వివరాలు లభిస్తున్నవి. "నిజాం రాష్ట్ర ప్రశంస", "రాష్ట్రాధిక్యత" పేరుతో వీరివి రెండు సీస పద్యాలు లభిస్తున్నవి.

Scanned with CamScanner

సీ. ఆంధ్రగీర్వాణ విద్యావిశేషములచే

గణుతికెక్కిన సుధీమణులు గలరు

జ్యోతిషప్రముఖ శాస్త్రోత్తమవేత్తలై

చతురతమెఱగు పండితులుగలరు.

సకల ప్రబంధ నాటక శతకంబుల

కృతులొసంగిన కవితతులు గలరు

కమనీయసంగీత కలిత బోధకులైన

గానవిద్యాధిక ఘనులుగలరు

**చెట్లూరి హనుమంత రావు (క్రీ.శ.1900):-** ఈ కవి గద్వాల సంస్థానంలో పరీక్షాధికారిగా ఉండేవాడు. "ప్రతాపరుద్రీయ సారము" వీరి లక్షణ గ్రంథం.

**పుల్లగుమ్మి అహోబలాచార్యులు (1902):-** వీరు పుల్లగుమ్మి వేంకటాచార్యుల కుమారులు. సూర్య సిద్ధాంత సారము, అభినవతిథివల్లి, దృక్సిద్ధగ్రహానితము, వీరి అముద్రిత రచనలు. "హరిస్తవము" పేరుతో గోలకొండ కవుల సంచికలో వీరి పద్యాలు గలవు. వీరు గద్వాల రాణి లక్ష్మీదేవమ్మ అల్లుడైన, దోమకొండ సంస్థానానికి చెందిన రాజా సోమేశ్వరరావుకు అంకితం చేయబడిన రచన "సారతిధ్యాదిసాధనమ్". గద్వాలలోని లక్ష్మి ముద్రాక్షరశాలలో ముద్రితమైంది. దానిలోని అంకితం పద్యం ఇలా ఉంది.

"కోవిదుండగు దోమకొండ రాజేశ్వర

భూపాల శ్రీమంత పుత్రనికు

దాతయౌ గద్వాల నేతృ సీతారామ

నృపతి జామాతయై మెసగునికు

హాలా యావనవిద్యా లొల్పుగా గ్రహించిరి

పూనహార దక్షత బలుగునాకు

విద్యా సంస్కృత లోక వ్యవహారజ్ఞానమ్ము

నలరారు సంతృప్త సాంకలితనాకు

సాదరంబున సురశిక్షణసాధ

నంబు గ్రంథనిచ్చెదను మహానందనమునను

గానము శాశ్వత సుఖముల గనుముమనుము

యమల గుణసాంద్ర హిమవన్నారావనీంద్ర

గొట్టిముక్కల కృష్ణమూర్తి (జ. 1924):- గొట్టిముక్కల కృష్ణమూర్తిది గద్వాల స్వగ్రామం. గాడేపల్లి వీరరాఘవశాస్త్రి శిష్యుడు. దైన్యాలోకం, నాగోడు విజయ ఢంకా వీరి ముద్రిత కృతులు. వేదనాలహరి, శౌనకస్మృతి, అముద్రిత కావ్యాలు. 1971 లో బంగ్లాదేశ్ విమోచనకై పాకిస్తాన్ పై భారత్ సాధించిన యుద్ధ విజయానికి గుర్తుగా "విజయఢంకా" రచించాడు. దైన్యాలోకములోని పద్యాలు నేటి సామాజిక స్థితిని వ్యంగ్యంగా చిత్రిస్తాయి.

"ధీశాలిత్వము, సత్య నిష్ఠయు, జగద్దీపైక లక్ష్యంబును

ద్వేష స్ఫూర్తి దీర్చు దివ్యఋషి గోత్రోత్కుండవయ్యున్ కదా!

లాలూచీపడి పొట్టకూటి కనిసి లక్ష్యంబు వానాడెదే

సాలగ్రామ ఖనిన్ జనించునే కదా జాత్యుల్ల పాషాణముల్".

కలము బట్టిన వారెల్ల కవులుగారు.

కవుల గూర్చెడి దంతయు కవితగాదు.

కాని ఏ గాని కోక కోటి కవుల నేడు

పుట్టగొడుగుల వలె భువి పుట్టిరకట"

Scanned with CamScanner

**నంద్యాల అనంత రాఘవాచార్యులు** :- వీరు గద్వాల సంస్థాన ఆస్థాన కవి కర్ణమడకల అనంతాచార్యుల కుమారులు. సంస్కృతాంధ్ర కవి. సంస్కృత పద భూయిష్ఠమైన పద్య రచన వీరిది.

కలశోదధికన్యాపదకమల రుహాలక్తలక్షితోరస్కం
కమలాపతిమనిశం మమకలయే కారుణ్య సేవధిం మనసి
ఉత్సంగే వినివేశ్య చంద్రవదనా ముత్తుంగ పీనస్తనీం
పద్మాంసనేత్ర పరాజితోత్పల సరోజాతాం జగన్మాతరం.

**వేముల కృష్ణమూర్తి** :- తెలుగు పండితుడిగా పనిచేసి, పదవీ విరమణ చేసినారు. వీరి విద్యాగురువు వేముల రంగయ్య. వీరు ఛత్రపతి శివాజీ మహారాజ (బుర్రకథ), పయోజన విద్య (నాటిక) గొల్లసుద్దులు హాస్యనాటిక (విచిత్ర వేషధారణ), శమంతకమణి (నాటిక) మొదలైనవి రచించారు. ఇవన్నీ అముద్రితాలు.

**ప్రభాకరవర్ధన్ (శాలన్న) (1929 – 2019)** :- గద్వాల వాసి. లక్ష్మమ్మ హనుమన్నగారలు వీరి తల్లిదండ్రులు. గొబ్బూరు సంజన్న మనుమడు. సంస్కృతాంధ్ర ఉర్దూ హిందీ భాషలలో నిష్ణాతులు. ఆయుర్వేదంలో ఉద్దండులు. ఆయుర్వేద గ్రంథమైన 'పుష్పాయుర్వేదం' వారికి విశేషఖ్యాతిని తెచ్చింది. బీచుపల్లి క్షేత్రం, మాలాకావైద్యం వీరి రచనలు. నలసోమ భూపాలీయం, ప్లాను ఆగింది, విద్యాగద్వాల మొదలైన నాటకాలు రాశారు.

**జె. కొండన్న (రేడియం) (జననం : 02.04.1948)** :- జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నివాసి. ఝాడే సావిత్రమ్మ, ఝాడే తిమ్మప్ప వీరి తల్లిదండ్రులు. విశ్రాంత అధ్యాపకులు. నది రేపటిగీతం (కవితా సంకలనం), తీపి చినుకులు (హైకూలు) అవర్ ద సాంగ్ ఆఫ్ టుమారో ముద్రితాలు. వీరి ఆంగ్లకవితలు వివిధ సంకలనాలలో ప్రచురితం. వర్షం (దీర్ఘ కావ్యం), నమ్మలేని నిజాలు, పవనపుత్ర శతకమ్ అముద్రిత రచనలు

Scanned with CamScanner

వచన కవితా ప్రక్రియల్లో వారిది అందెవేసిన చేయి. ఐనా పద్యం పై అభిమానంతో వారు ఆంజనేయ స్వామి పై రాసిన "భావి వీర పార" శతకం ప్రస్తుతం అలభ్యం. వారి పద్య రచనలు చాటువులను పోలి ఉన్నాయి. వారు రాసిన పద్యాలు కొన్ని 'ప్రతిభ' మాసపత్రికలో ముద్రితమైనవి.

దొంగ తనము చేసి దొరలుగా ముసుగేసి
దొరుక బోరు వారు దొంగ గాను
కాల మహిమ కాదు కాంచన మహిమరా!
వినుము నీవు భావి వీర పార!!

జి. వెంకట రమణాచార్యులు (జననం 28.09.1966) :- వారి జన్మస్థలం జోగులాంబ గద్వాల. కీ.శే. జి. కృష్ణమూర్తి, విజయ లక్ష్మి వారి తల్లిదండ్రులు. జూనియర్ తెలుగు పండితులుగా పనిచేశారు. వారి రచన "రమా శతకం". నిత్య పద్య రచనతో అవధాన అంశాలైన సమస్యాపూరణాలు, దత్తపదులు, వర్ణనలు చేస్తుంటారు.

మేడిచర్ల హరినాగభూషణం (జననం - 31.07.1970) :- జోగులాంబ గద్వాల జిల్లా నివాసి. శ్రీమతి మేడిచర్ల సరస్వతమ్మ, శ్రీ మేడిచర్ల శేషావధాని వారి తల్లిదండ్రులు. మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గద్వాల యందు తెలుగు ఉపన్యాసకులుగా పనిచేస్తున్నారు. ప్రవృత్తి పద్య రచన కొత్తూరు సుబ్బరాయుని శతకము, పాగుంట వెంకటేశ్వర శతకము, సుందరరామ శతకము. జములమ్మ శతకము వారి ముద్రిత రచనలు. అభయాంజనేయ శతకము. వివిధ పద్య రచన, వచన సంకలనాలలోనూ, దిన వార పత్రికలలోనూ వారి కవితలు ప్రచురింపబడ్డాయి. ఆధునిక జోడించుకున్న సమకాలీన అంశాలు వారి కవితా వస్తువులు.

Scanned with CamScanner

"భరత ఖండము" శీర్షికన భారతదేశ ఔన్నత్యాన్ని, సంస్కృతి సంప్రదాయాలను వెల్లడిచేస్తుంది. పద్యప్రభంజనం సంకలనంలో వారు రాసిన పద్యాన్ని గమనిస్తే వారి పద్య రచనా మాధుర్యం వెల్లడౌతుంది.

ఏ దేశ విజ్ఞాన మేడేడు లోకాల
వెలుగుల నందించి విస్తరిల్లె
నా దేశ సంస్కృతి మేడాడు లోకాల
సంప్రదాయము నేర్పి సంస్కరించె.
నా దేశ శాస్త్రంబు లేడేడు లోకాల
చదువు సంధ్యల నేర్పి చక్కదిద్దె
నా దేశ గౌరవం బేడేడు లోకాల
పది కాలముల పాటు పరిఢవిల్లె
నరయ నా దేశ సంపద నవని జనుల
గట్టి పడవైచి దరిజేర్చి ఘనత గాంచె
నట్టి భరత ఖండము నందు పుట్టినట్టి
పుణ్య పురుషుల గొలువంగ బలకరింతు.

తే.గీ. వీరు లెందరో పుట్టిన వీర భూమి
కర్మ యోగుల కనువైన కర్మ భూమి.
విద్య విఖ్యాత మొందిన వేదభూమి
పాడి పంటల తులతూగు భాగ్యభూమి."

Scanned with CamScanner

**అంబటి భానుప్రకాశ్ (07.11.1979):-**

జోగులాంబ గద్వాల జిల్లాలో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. వీరు పద్యకవి. "జోగులాంబ గద్వాల జిల్లా దర్శన పుణ్యక్షేత్రాలు" సంకలనం మేడిచర్ల హరినాగ భూషణంతో కలిసి సంపాదకత్వం వహించారు. చిత్రకవుల హనుమ శతకం, శౌరి శతకం, సమస్యా పూరణాలు, ఖండికలు అముద్రితాలు. వీరు సైనికార్చన సంకలనంలో రాసిన సీసమాలిక వీరి పద్య రచనా మాధుర్యానికి ఉదాహరణం.

మాతృదేశపు భక్తి మాన్యతన్ గూరుచు
ఘనుడవో సైనికా! కదనమందు
శాంతి మంత్రము తోడ సాగిరమ్మని జెప్పి
సందు గొందుల దూరి చంపి నావె!
ఏపూట శత్రువు బెదిరించినను గాని
ఎదురొడ్డి ప్రాణముల్ వదలినావు!
ఏ వైపు గొడవైన, మా వైపు రానీక
యోద్ధగా నిలిచిన అండ నీవు!
సరిహద్దు కాపరై చలియెండలన కనక
సాగినాడవు కద! సాహసమున
శత్రుమూకల తోడ సమరమున్ సాగించి
త్యాగంబు జేసిన ధన్యజీవి!
తనవారి కోసమే తనువున్నదని చెప్పి
నిజదేశ నేమంబు నిలిపి నావె!
కనుల కాయలు గాయగ కాపుగాసి
కాయమలసిపో వగనెంత కష్టమైన

అనిమోని మహేందర్ (అవని శ్రీ) :- జోగులాంబ గద్వాల జిల్లా నివాసి. తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. వీరు రాసిన వచన, గేయ కవితలు, వ్యాసాలు వివిధ సంకలనాలలో, దిన, మాసపత్రికలలో ప్రచురితాలు.

మేలుకో! మేలుకో!
మేలుకో ఓటరన్న మేలుకో!
ఏలుకో నీ భవితను ఏలుకో! "మేలుకో"

చరణం. రాజ్యాంగం నాకిచ్చిన రాజకీయ హక్కు
ప్రతి పౌరుడు కదలాలి ప్రతిన పూని నడవాలి
ఐక్యతతో మెలగాలి చైతన్యం తేవాలి.....
ఓటు విలువ పెంచాలి జనశక్తిని చాటాలి.....
ఓటన్నది నీ హక్కు ఓటెయ్యగ మరవద్దు "మేలుకో"

ఈ విధంగా జోగులాంబ గద్వాల జిల్లాలో ఆధునిక గేయ కర్తలు సామాజిక బాధ్యతతో, సమకాలీన అంశాలను, సమస్యలను ఎత్తి చూపుతూ, ప్రజలను చైతన్యవంతుల్ని చేస్తున్నారని చెప్పవచ్చు. కృష్ణా తుంగభద్ర నడిమి ప్రాంతంగా నడిగడ్డగా పిలవబడే ఈ నేల పై నిరంతర సాహిత్య కృషి జరుగుతున్నది. అవని శ్రీ, గౌరీశ్, కొన్నోజు కవితా దేవి, ప్రవీణ్ కుమార్, మొదలైన వారు ఈ జిల్లాలో గేయకవిత్వాన్ని రాస్తున్నారు. ఆధునిక యువతకు, విద్యార్థులకు సరైన ప్రోత్సాహం అందిస్తే ఈ జిల్లా అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుంది.

Scanned with CamScanner

# Project Work

Name :- G. Supraja

Group :- B.A (H.E.P)

Medium :- English

Roll No :- 2003302412 9027

Scanned with CamScanner

## గ్రామ చరిత్రల నిర్మాణానికి ప్రశ్నావళి

### 1) చారిత్రక అంశాలు

i) గ్రామం ఎప్పుడు ఏర్పడింది? అప్పుడున్న ఊరు పేరు ఏమిటి? కాలానుగుణంగా

ii) ఆ ఊరికి ఆ పేరు రావటానికి ప్రత్యేక కారణాలు ఉన్నాయా?

iii) ఊర్లో ఉన్న ఆలయాలు - వాటి ప్రాచీనత?

iv) ఊర్లో ఎక్కడైనా శాసనాలు ఉన్నాయా?

Scanned with CamScanner

## చారిత్రక అంశాలు:—

1) గ్రామ ఏర్పాటు?

గద్వాల:— ఇది జోగులాంబ గద్వాల జిల్లాకు పరిపాలనా కేంద్రం. మండలానికి, గద్వాల అసెంబ్లీ నియోజకవర్గానికి కేంద్రంగా కూడా ఉంది.

పట్టణ స్వరూపం:—



సోమనాద్రి

రెవెన్యూ డివిజన్ కేంద్రమైన గద్వాల పట్టణం డివిజన్ లోనే అతిపెద్దది. జోగులాంబ గద్వాల జిల్లాలోని ముఖ్య పట్టణాలలో ఒకటి. ఇది 16°14' ఉత్తర అక్షాంశం, 77°48'

Scanned with CamScanner

తూర్పు రేఖాంశంపై ఉంది.

## గణాంకాలు:-

### పట్టణ జనాభా



కృష్ణారెడ్డి బంగ్లా

2001 జనాభా లెక్కల ప్రకారం పట్టణ జనాభా 53,601. ఇందులో పురుషుల సంఖ్య 51%, స్త్రీల సంఖ్య 49%, ఇక్కడి సగటు అక్షరాస్యత 57% (పురుషుల సంఖ్యలో 67%, మహిళలలో 48%), జనాభాలో 13% వయస్సు 6 సంవత్సరాలలోపు ఉంటుంది.

## పరిపాలన:-

⇒ ప్రధాన వ్యాసం: గద్వాల పురపాలక సంఘం:-

గద్వాల పట్టణం పరిపాలన పురపాలక సంఘం ద్వారా నిర్వహించబడుతుంది. 1952లో ఏర్పాటు చేయబడిన పురపాలక సంఘం అప్పటి నుండి మూడవ గ్రేడు పురపాలక సంఘంగా ఉండగా, ఫిబ్రవరి 2009లో

ప్రభుత్వ ఉత్తర్వు ద్వారా రెండవ గ్రేడు పురపాలక సంఘంగా అప్‌గ్రేడ్ చేయబడింది. ప్రస్తుతం ఏటా కోటి రూపాయల ఆదాయం (ఆస్తిపన్ను, నీటిపన్నుల ద్వారా పురపాలక సంఘానికి లభిస్తుంది. ప్రభుత్వం నుంచి లభిస్తున్న నిధులతో పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి.

## రవాణా:—




గద్వాల రైల్వే స్టేషను:—

## రైలు సౌకర్యం:—

గద్వాల రైల్వే స్టేషను దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో హైదరాబాదు - కర్నూలు మధ్య హైదరాబాదు నుంచి దక్షిణంగా 175 కిలో మీటర్ల దూరంలో ఉంది. మహబూబ్‌నగర్ నుంచి 75 కిలో మీటర్ల దూరంలో, కర్నూలు

దారికి 16 కిలోమీటర్ల దూరంలో ఉంది. హైదరాబాదు
నుండి బస్సు సౌకర్యం కలదు. దూరం ఎక్కువగా
ప్రయాణం చేసే ప్రయాణికులకు చాలా అనువుగా ఉంది.



ఇక్కడి నుండి కర్నూలుకు రాష్ట్ర
రాజధానికి అనువుగా రైలు
మార్గం ఉన్నది. రైలు
సికింద్రాబాద్ నుండి రాయచూరు
వెళ్ళే రైలు ఈ మార్గం గుండా
వెళుతుంది. ఈ మార్గం ద్వారా గద్వాల ప్రముఖంగా
మారింది. వ్యాపారపరంగా కూడా గద్వాల పట్టణం మరింత
అభివృద్ధి చెందడానికి ఈ మార్గం దోహదపడు
తుందని ప్రజలు భావిస్తున్నారు.

రోడ్డు రవాణా :-

గద్వాల పట్టణం 44 నంబరు జాతీయ రహ
దారికి 16 కిలోమీటర్ల దూరంలో ఉంది. హైదరాబాదు
కర్నూలు మార్గంలో జాతీయ రహదారి ప్రక్కన ఉన్న
ఎర్రవల్లి చౌరస్తా నుండి గద్వాలకు రోడ్డు మార్గం కలదు



నుంచి కుడివైపున వెళ్ళవలసి ఉంటుంది. కృష్ణానది పై
ము లో వంతెన లేనందున వంతెన దాటి గద్వాల వెళ్ళడం
హైదరాబాదు, మహబూబ్ నగర్ నుంచి వచ్చు వాహ-
నాలకు దూరం అధికం అవుతుంది. గద్వాల నుంచి కర్నూలు
వనపర్తి అయిజా, ఆత్మకూరు, కొల్లాపూర్, కర్ణాటకలోని
రాయచూరు పట్టణాలకు బస్సు సౌకర్యాలు బాగా
ఉన్నాయి. గద్వాలలో తెలంగాణా రాష్ట్ర రోడ్డు రవాణా
సంస్థ డిపో కూడా ఉంది. ఇది
మహబూబ్ నగర్ జిల్లాలోని 8
డిపోలలో ఒకటి. పరిసర ప్రాం-
తాలలోని బస్సు స్టేషనుల నిర్వ-
హణ ఈ డిపో ద్వారానే
జరుగుతుంది.



గద్వాల పట్టణంలోని రాజీవ్ రహదారి

## చారిత్రక విశేషాలు:—



గద్వాల కోట లోపల మాజీ సంస్థానాధీశులు నిర్మించిన చెన్నకేశవస్వామి ఆలయం

1663 సంవత్సరం నుండి 1712 మధ్యకాలంలో పెద సోమభూపాలుడు (ఇతనినే నల సోమనాద్రి అనేవారు) పూడూరు రాజధానిగా పరిపాలించేవాడు. పూడూరు కోటను మరమ్మత్తు చేస్తుండగా గుప్తనిధి లభించగా, శత్రు దుర్భేధ్యంగా ఉండాలనే ఉద్దేశంతో గద్వాలలో మట్టి కోటను కట్టించాడు. కోట నిర్మాణంలో ఎన్నో ఆటంకాలు రావడంతో కేశవాచారి అనే బ్రాహ్మణుణ్ణి బలి ఇచ్చారని, ఆ పాప పరిహారానికి గాను గద్వాల కోటలో చెన్నకేశవ దేవాలయాన్ని నిర్మించారని కథ ప్రచారంలో ఉంది. చెన్నకేశవ స్వామి ఆలయాన్ని

... నుంచి గద్వాలకు మార్చాడు. గద్వాల సంస్థానాధీశులకు చెన్న-కేశవ స్వామి కులదైవం.




1709 నుండి 1712 వరకు కర్నూలు దుర్గం రాజా పెదసోమభూ-పాలుని ఆధీనంలో ఉండేది. బహద్దూర్ షా అనుయాయులు గద్వాల రాజు ఆధీనంలో ఉన్న కర్నూలు దుర్గాన్ని స్వాధీనం చేసుకోవడానికి నిజాం తన సేనాని దిలేర్ ఖాన్ ను పంపించాడు. దిలిప్ ఖాన్ పెద సోమభూపాలునికి మధ్య కర్నూలు సమీపంలోని నిడు-జూరు గ్రామం దగ్గర జరిగిన యుద్ధంలో రాజా పెదసోమభూపాలుడు జ్యేష్ఠ శుక్ల అష్టమి రోజు మరణించాడు. నిజాం గద్వాల సంస్థానాన్ని వశం చేసుకోకుండా పెదసోమభూపాలుని భార్య లింగమ్మతో

సంధిచేసుకొనడంతో నిజాం రాజ్యంలో గద్వాల స్వతంత్ర రాజ్యంగా అవతరించింది. అప్పటి నుంచి 1948లో నిజాం సంస్థానం భారతదేశంలో విలీనం అయ్యేవరకు గద్వాల సంస్థానం కొనసాగినది.



సంస్థానాల కాలం నాటి గద్వాల మట్టికోట

పూడూరును చాళుక్యులు పరిపాలించగా, చాళుక్యులకు, పల్లవులకు మధ్య జరిగిన యుద్ధంలో పెదసోమభూపాలుడు గదను, వాలమును ప్రయోగించడం వలన ఈ కోటకు "గదవాల, వాలమును (గద్వాల)" అనే పేరు వచ్చిందని చెబుతారు. ఈ విధంగా 1663 నుండి 1950 వరకు గద్వాల సంస్థానాధీశులచే పరిపాలింపబడింది. రాజాభరణాల రద్దు తరువాత ఈ కోటను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకొని, తరువాత 1962లో జిల్లాలోనే మొట్టమొ-

Scanned with CamScanner

దటి డిగ్రీ కళాశాలను కోటలోపల ఏర్పాటు చేసినారు. డిగ్రీ కళాశాల పేరు కూడా రాణి పేరు మీదుగా మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ (మహిళ) డిగ్రీ కళాశాలగా పెట్టబడింది.



## విద్య :-

### పి.జి. కళాశాలలు :-



గద్వాల బస్సుస్టేషను

* పోస్ట్ గ్రాడ్యుయేట్ కళాశాల : గతంలో ఉస్మానియా యూనివర్సిటీకి అనుబంధంగా గద్వాలకు పి.జి. కళాశాల మంజూరైంది. ఆ కళాశాలలో ఎం.సి.ఎ. కోర్సు మాత్రమే ఉండేవి. డి.కె. సత్యారెడ్డి బంగ్లాలో కొద్ది కాలం కళాశాల నడుపబడింది. తరువాత పట్టణానికి ఉత్తరాన ఉన్న అనగమారం

గాను సమీపాన కళాశాల నూతన భవనాన్ని నిర్మించారు. కళాశాల అక్కడికి మార్చబడింది. తదనంతర కాలంలో బి.సి.ఏ. కోర్సుకు డిమాండ్ లేకపోవడంతో విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడం వలన కళాశాల మూతపడింది.



కళాశాలలోని కంప్యూటర్లు పాడైపోతుంటే, పాలమూరు యూనివర్సిటీ ఏర్పడ్డాక మహబూబ్ నగర్‌కు తరలించారు. ఇక్కడి విద్యావసరాలు గుర్తించి, విద్యార్థులు. పి.జి. కళాశాల గురించి మళ్లీ ఉద్యమించగా గద్వాల సాహిత్య నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకొని,

* ఎస్.వి.యం. పి.జి. కళాశాల: ఈ కళాశాలలో విజ్ఞాన శాస్త్రానికి సంబంధించిన కోర్సులు ఉన్నాయి.

డిగ్రీ కళాశాలలు:—

* మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

* నివేదిత డిగ్రీ కళాశాల.

Scanned with CamScanner

## జూనియర్ కళాశాలలు:—

* ప్రభుత్వ జూనియర్ కళాశాల
* సోమనాద్రి జూనియర్ కళాశాల: ఇది గద్వాల పట్టణంలో మొదటి ప్రైవేటు జూనియర్ కళాశాల
* జ్ఞానప్రభ జూనియర్ కళాశాల
* ఎస్.వి.యం. జూనియర్ కళాశాల
* కృష్ణవేణి జూనియర్ కళాశాల.

## వృత్తి విద్యా కళాశాలలు:—

* సెయింట్ థామస్ బి.ఇ.డి. కళాశాల: ఇది గద్వాల పట్టణంలో తొలి వృత్తివిద్యా కళాశాల
* సెయింట్ థామస్ టి.టి.సి. కళాశాల
* భవాని హిందీ పండిట్ కళాశాల
* కృష్ణవేణి తెలుగు పండిట్ కళాశాల

## సాంకేతిక విద్యా కళాశాలలు:—

1) ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల: ప్రస్తుతం కె.ఎల్.వి. అతిథి గృహం సమీపాన ఈ కళాశాల, నడుపబడుతున్నది. గద్వాలకు పశ్చిమాన మూడు

కిలోమీటర్ల దూరంలో, గోనుపాడు గ్రామ సమీపాన నూతన భవనాన్ని నిర్మించారు,

## విశేషాలు :-

గద్వాల చేనేత చీరలకు ప్రసిద్ధి చెందింది, ఇది ఒక చారిత్రాత్మకమైన స్థలం కూడా. పట్టణం నడిబొడ్డున సంస్థానాధీశుల కాలం నాటి పూర్తిగా మట్టితో నిర్మించిన కోట ఉంది. గద్వాల సమీపంలో ఆత్మకూరు వెళ్ళు రహదారిలో "ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు" ఉంది. 7వ నెంబరు జాతీయ రహదారి నుండి 18 కిలోమీటర్ల లోపలికి ఉన్న గద్వాల పట్టణానికి రైలు మార్గం ఉంది. దాదాపు 600 సంవత్సరాల చరిత్ర కలిగిన గద్వాల సంస్థానం చరిత్ర పట్టణానికి ఉంది.

గద్వాల సమీపంలోని పలు గ్రామాల కూడా చారిత్రక ప్రాశస్త్యం కలవి. గద్వాల మండలములోని పూడూరును రాజధానిగా చేసుకొని పాలించిన చరిత్ర ఉంది. ఐజా, రాజోలి, వేణిసోంపూర్, ఆలంపూర్ తదితర గ్రామాల కూడా చారిత్రకంగా, పర్యాటకంగా ప్రఖ్యాతిగాంచినవి.

Scanned with CamScanner

## చేనేత పరిశ్రమ:-

చేనేత పరిశ్రమలో ముఖ్యంగా చీరల తయారీలో గద్వాల పట్టణం జిల్లా లోనే కాకుండా రాష్ట్రంలోనే ప్రముఖ పేరు సంపాదించింది. ఇక్కడి నుంచి ప్రముఖ పట్టణాలను వస్త్రాలు ఎగుమతి అవుతుంటాయి. చేనేత వస్త్రాలకు డిమాండు తగ్గినను అతినాణ్యత కల జరీ చీరలు నేసే కళాకారులు గద్వాలలో ఇప్పటికీ ఉన్నారు. బ్రిటీష్ కాలంలో చేనేత కళాకారులకు ఎలాంటి ప్రోత్సాహం లభించకున్ననూ సంస్థానాధీశులు మాత్రం వీరిని ప్రోత్సహించారు. గద్వాల సంస్థానాధీశుల కాలంలో అప్పటి మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ గద్వాల నుంచి ఇద్దరు చేనేత కళాకారులను ఉత్తర ప్రదేశ్ లోని వారణాసికి పంపించి బనారస్ జరీ చీరలను నేసేందుకు శిక్షణ ఇప్పించింది.

## తిరుమలేశునికి గద్వాల పంచెలు:-

సుమారు నాలుగు శతాబ్దాలుగా గద్వాల సంస్థానాధీశుల కాలం నుంచి తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వారికి పంచెలను సమర్పించే సంప్రదాయం ఉంది. నాటి రాజు సీతారాం

Scanned with CamScanner

భూపాల్ గద్వాల సంస్థానాధీశుల ఇష్టదైవమైన వెంకటేశ్వర-స్వామి వారికి పంచెలను సమర్పించే పద్ధతిని ప్రవేశపెట్టారు, అతని వారసులు నేటికి కూడా ఈ పద్ధతిని కొనసాగిస్తున్నారు.

## గద్వాల మార్కెటింగ్ కమిటీ:-

పరిసర ప్రాంతాల రైతులు తమ పంట ఉత్పత్తులను అమ్ముకోవడానికి వీలుగా 1974లో గద్వాల పట్టణంలో అయిజా వెళ్ళు మార్గములో మార్కెటింగ్ కమిటీని ఏర్పాటుచేశారు. ప్రారంభంలో ఏటా 24 లక్షల ఆదాయం ఉండేది. కాలక్రమేణా ఆదాయం పెరిగి 2006-07లో కోటి రూపాయల ఆదాయం దాటింది. 2008-09 నాటికి వార్షిక ఆదాయము కోటి 60 లక్షలకు చేరింది. ఇది మహబూబ్ నగర్ జిల్లాలోని 18 మార్కెటింగ్ కమిటీలలో ఒకటి, గద్వాల డివిజన్‌లో పెద్దది. 2009లో పత్తి మార్కెట్ కూడా ప్రారంభించబడింది.

Scanned with CamScanner

## సమీపంలోని పర్యాటక ప్రదేశాలు:—

**గద్వాల కోట:—** ఈ కోట గద్వాల పట్టణం నడిబొడ్డున ఉంది. పూర్తిగా మట్టితో కట్టబడిన ఈ కోట ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్ననూ పర్యాటక ప్రదేశంగానూ గుర్తింపు పొందింది, ఇక్కడ సినిమా షూటింగులు కూడా నిర్వహించారు.



—: గద్వాల కోట :—

**ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు:—** గద్వాల నుంచి ఆత్మకూరు వెళ్ళు మార్గంలో మహబూబ్ నగర్ జిల్లాలోనే పెద్దదైన ఈ ప్రాజెక్టు కృష్ణానదిపై ఉంది.

**చంద్రగడ్ కోట:—** చంద్రసేనుడు నిర్మించిన చంద్రగఢ్ కోట జూరాల ప్రాజెక్టు సమీపంలో ఎత్తయిన కొండలపై ఉంది. కోటలోపల శిథాలయాలున్నాయి.

Scanned with CamScanner

## ఆలయాలు పవిత్ర స్థలాలు:-



జమ్ములమ్మ దేవాలయం:-

**జమ్ములమ్మ దేవాలయం:-** గద్వాల పట్టణం నుంచి 7వ నెంబరు జాతీయ రహదారికి వెళ్ళు మార్గంలో గద్వాల నియోజకవర్గంలోనే ప్రముఖమైన జమ్ములమ్మ దేవాలయం ఉంది. దేవాలయం ప్రక్కనే పెద్ద చెరువు కూడా ఉంది. చల్లని గాలులు, సుందర ప్రకృతి దృశ్యాలు భక్తులను ఆకట్టుకుంటారు.

**కృష్ణా అగ్రహారం:-** కృష్ణా పుష్కరాల సమయంలో అనేక వేల భక్తులు వచ్చి పవిత్ర స్నానమాచరించే కృష్ణా అగ్రహారం గద్వాల పట్టణం సమీపంలో ఉంది. రైలు మార్గం ద్వారా కృష్ణానది వంతెన దాటునప్పుడు పుష్కర స్థలం కనిపిస్తుంది.

Scanned with CamScanner

రాబాద్ నిజాం యొక్క సామ్రాజ్యం. దీని ముల్లిశెట్టి వంశీయులు రక్షించారు. ఈ కోట నాగప్ప అని పిలువబడే నాగి రెడ్డి, గద్వాల్ సంస్థానానికి చెందిన అంగరాజకులు (రాజా సోమనాద్రి మైనర్), అతను సుల్తాన్లతో యుద్ధంలో మరణించాడు. నాగప్ప తరువాత గద్వాల్ సంస్థానం అంగరాజకులుగా నర్సప్ప వచ్చాడు, కాని ప్యాలెస్ నుండి బయలుదేరాల్సి వచ్చింది.



గద్వాల్ కోట ఒక గంభీరమైన నిర్మాణం, దీని చుట్టూ పెద్ద పట్టణం విస్తించి ఉంది. ఈ కోటలో అనేక పాత దేవాలయాలు ఉన్నాయి, వాటిలో ముఖ్యమైనవి శ్రీ చెన్నకేశవ స్వామి. మరో ప్రసిద్ధ ఆలయం, జమ్ములమ్మ నగరానికి పశ్చిమున ఉంది.

Scanned with CamScanner

ప్రియదర్శిని జూరాల ప్రాజెక్ట్ గద్వాల్ లోని పెద్ద ఆనకట్ట,
ఇది దాదాపు 62 గేట్లను కలిగి ఉంది మరియు దాని
ఉత్పత్తి సామర్థ్యం 234 మెగావాట్లు,







చేనేత జొరి

గద్వాలా చేనేత జొరి చీరాలు(గద్వాలా చీరలు) కు ప్రసిద్ధి చెందింది. భౌగోళిక సూచికల వస్తువుల (రిజిస్ట్రేషన్ అండ్ ప్రొటెక్షన్) చట్టం, 1999 ద్వారా ఇది తెలంగాణా నుండి వచ్చిన భౌగోళిక సూచికలలో ఒకటిగా నమోదు చేయబడింది. అవి చీరలపై ఉన్న జొరికి చాలా ముఖ్యమైనవి, చీరలో పట్టు పల్లుతో పత్తి శరీరం ఉంటుంది, చీరను అగ్గిపెట్టెలో ప్యాక్ చేయవచ్చు. లార్డ్ వెంకటేశ్వర తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) బ్రహ్మోత్సవం ప్రతి సంవత్సరం గద్వాలా-నేసిన పట్టు వస్త్రాలతో ప్రారంభమవుతుంది.

Scanned with CamScanner

గద్వాల సంస్థానాధీశులు పాకనాటి రెడ్లు. వీరిది మిడిమిళ్ల గోత్రం, వంశం ముష్టిపల్లి. వీరి సంప్రదాయం వైష్ణవం. చెన్నకేశవ స్వామి వీరి కులదైవం. గద్వాల సంస్థానాధీశులు అనేక యుద్ధాలు చేసి తమ రాజ్యాన్ని విస్తరింపచేసుకున్నారు. పూడూరును చాళుక్యులు పాలించగా, చాళుక్యులకు పల్లవులకు జరిగిన యుద్ధంలో పెదసోమభూపాలుడు ఒక గద, వాలము అనే ఆయుధములను ప్రయోగించాడు.



ఒక గద, వాలము అనే ఆయుధములను ప్రయోగించాడు. అందుకే ఆయన నిర్మించిన కోటకు (గద+వాల) గద్వాల అని పేరు పెట్టారు.

17 వ శతాబ్దంలో కొంతలపాడు గ్రామనివాసి పెద్దారెడ్డి కర్నూలు మండలానికి "నాడిగౌడ" గా ఉండేవారు, నాడిగౌడ అనగా పరిపాలనా అధికారి అని అర్థం. ఇతను పూడూరు నాడిగౌడ వీరారెడ్డి పుత్రిక ఒక్కమాంబను.

Scanned with CamScanner

పెదసోమభూపాలుడు జన్మించారు. ఇతనినే "(తండ్రి) కర్నూలు మండలంలో "సోమనాద్రి" అని కూడా అనేవారు. ఇతని తండ్రి కర్నూలు మండలంతో పాటు పూడూరును పరిపాలి-ంచారు.

పెదసోమభూపాలునికి ఇద్దరు భార్యలు, ఒకరి పేరు అమ్మక్క, రెండవ భార్య లింగమ్మ. అమ్మక్కకు సంతానం కలుగలేదు, రెండవ భార్య లింగమ్మకు ఇద్దరు మొగపిల్లలు జన్మించారు, మొదటి కుమారుడు రాజా తిరుమల రావు రెండవ కుమారుడు రాజా రామభూపాలుడు. 1663 నుండి 1712 మధ్యకాలంలో పెదసోమభూపాలుడు ఈ ప్రాంతంలో పేర్కొనదగిన అనేక కార్యాలను నిర్వహించారు. అందులో ఒకటి పూడూరు కోట మరమ్మత్తు, ఆ కోటను మరమ్మత్తు చేసే కాలంలో దొరికిన నిక్షేపంతో శత్రువులకు అభేద్యంగా ఉండేలా గద్వాల కోటను కట్టించాడు. ఆ కోటలో చెన్నకేశవ స్వామి ఆలయాన్ని నిర్మించాడు. అనంతరం రాజధాని పూడూరు నుండి గద్వాలకు మార్చాడు.

Scanned with CamScanner

మహారాజు సీతారామభూపాల్ 1901 నుండి 1924 వరకు సంస్థానాన్ని పాలించారు. వీరు కర్నూలు తాలూకా ఉటుకూరు గ్రామానికి చెందిన కరెడ్డి గారి కుమార్తె ఆదిలక్ష్మి దేవమ్మను వీరు వివాహం చేసుకున్నారు, రాజా సీతారామభూపాలునికి మహాలక్ష్మి దేవమ్మ, శ్రీ లక్ష్మి దేవమ్మ, అనే ఇద్దరు పుత్రికలు, వీరి ప్రథమ పుత్రికను దోమకొండ రాజా సోమేశ్వర రావు భార్య మహాలక్ష్మి దేవమ్మ, జేష్టపుత్రుడైన రాజా కృష్ణ రామభూపాల్ ను చిన్న వయసులోనే దత్తత తీసుకొని పట్టాభిషిక్తులను చేసారు. రాజా వారి పశ్చాత రాణి ఆదిలక్ష్మి దేవమ్మ గారి పాలన కొనసాగింది, రెండవ కుమార్తె శ్రీ లక్ష్మి దేవమ్మను వనపర్తి సంస్థానాధీశుడైన రాజా రామచంద్ర రెడ్డితో వివాహం జరిగింది.




మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ పాలనలో కవి, పండితులకు కళాకారులకు విశేష ఆదరణ లభించింది, గద్వాల సంస్థానానికి "విద్వత్-గద్వాల" అనే కీర్తి చంద్రికలు లభించాయి, ప్రతియేటా కార్తీక శుద్ధ పౌర్ణమి నాడు కవులకు పండితులకు సన్మానాలు జరిగేవి.

Scanned with CamScanner



# జమ్ములమ్మ దేవాలయం

## [illegible]మ్మ దేవాలయం ఆలయం ప్రాచీనత :-

జమ్ములమ్మ దేవాలయం:- గద్వాల పట్టణం నుంచి
నెంబరు జాతీయ రహదారికి వెళ్ళు మార్గంలో గద్వాల
యోజకవర్గంలోనే ప్రముఖమైన జమ్ములమ్మ దేవాలయం
ంది. దేవాలయం ప్రక్కనే పెద్ద చెరువు కూడా ఉంది.
ల్లని గాలులు, సుందర ప్రకృతి దృశ్యాలు భక్తులను
కట్టుకుంటాయి. కాబట్టి ప్రజలు ప్రతి సంవత్సరం వ్యవ-
[illegible] వెళ్తే ముందు దేవతను ప్రార్థిస్తారు. జమ్మిచేడ్
ామంలో అమ్మవారు భూమి నుండి పైకి లేచారు.
అమ్మవారిని జమ్ములమ్మ దేవతగా పూజిస్తారు.
ఆరాధనలో పాండవులు కూడ అమ్మవారిని ముందటి
ప్రాధాన్యత ఇచ్చారని కూడా నమ్ముతారు.

Scanned with CamScanner



## జమ్ములమ్మ దేవాలయం

*జమ్ములమ్మ దేవాలయం ఆలయాం ప్రాచీనత :-

జమ్ములమ్మ దేవాలయం:- గద్వాల పట్టణం నుంచి 7వ నెంబరు జాతీయ రహదారికి వెళ్ళు మార్గంలో గద్వాల నియోజకవర్గంలోనే ప్రముఖమైన జమ్ములమ్మ దేవాలయం ఉంది. దేవాలయం ప్రక్కనే పెద్ద చెరువు కూడా ఉంది. చల్లని గాలులు, సుందర ప్రకృతి దృశ్యాలు భక్తులను ఆకట్టుకుంటాం. కాబట్టి ప్రజలు ప్రతి సంవత్సరం విత్తనాలు విత్తే ముందు దేవతను ప్రార్థిస్తారు. జమ్మిచేడ్ గ్రామంలో అమ్మవారు భూమి నుండి పైకి లేచారు. అమ్మవారిని జమ్ములమ్మ దేవతగా పూజిస్తారు. ఆరాధనలో పాండవులు ఈ అమ్మవారిని మొదటి ప్రాధాన్యత ఇచ్చారని కూడా నమ్ముతారు.

Scanned with CamScanner

గద్వాల పాలకులు కూడా అమ్మవారికి పూజలు చేశారు. అమ్మవారి ఆశీస్సులతో మంచి పంట పండుతుందని ప్రజల నమ్మకం. కాబట్టి ప్రజలు ప్రతి సంవత్సరం విత్తనాలు వేసే ముందు దేవతను ప్రార్థిస్తారు. జమ్మిచేడ్ గ్రామంలో అమ్మవారు భూమి నుండి పైకి లేచారు, అమ్మవారిని జమ్ములమ్మ దేవతగా పూజిస్తారు. ఆరాధనలో పాండవులు ఈ అమ్మవారికి మొదటి ప్రాధాన్యత ఇచ్చారని కూడా నమ్ముతారు. గద్వాల పాలకులు కూడా అమ్మవారికి పూజలు చేశారు.



Scanned with CamScanner




1957లో ఏర్పడిన ఈ నియోజకవర్గానికి ఒక ఉప
న్నికతో సహా ఇప్పటివరకు 11 సార్లు ఎన్నికలు జరగా,
కాంగ్రెస్, కాంగ్రెస్ (ఐ)లు ఐదుసార్లు, తెలుగుదేశం,
జనతా పార్టీలు ఒక్కోసారి గెలుపొందంగా, మూడుసార్లు
స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు. అభ్యర్థుల
వారీగా చూస్తే డి.కె సమరసింహారెడ్డి అత్యధికంగా
4 సార్లు విజయం సాధించాడు. అతడి తండ్రి డి.కె.
సత్యారెడ్డి రెండు సార్లు గెలుపొందినాడు.

MALD. GOVT DEGREE & PG COLLEGE, GADWAL

JOGULAMBA GADWAL DIST

# మన ఊరు - మన చరిత్ర

STUDENT STUDY PROJECT

2022-23

SUBMITTED TO

TELANGANA SAHITYA ACADEMY. HYDERABAD

&

COMMISSIONER OF COLLEGIATE EDUCATON, HYDERABAD

ON

MY VILLAGE: Gadwal

MANDAL: Gadwal

DISTRICT: Jogulamba Gadwal

SUBMITTED BY

NAME OF THE STUDENT: C. Sumana

HALL TICKET NO: 2003302446 8016

PROGRAM: ____________

(SUPERVISOR)

(COLLEGE COORDINATOR)

(DIST COORDINATOR)

(PRINCIPAL)

Scanned with CamScanner

# "గద్వాల"

గద్వాల (Gadwal), తెలంగాణా రాష్ట్రం, జోగులాంబ గద్వాల జిల్లా, గద్వాల మండలానికి చెందిన పట్టణం.

## గద్వాల సంస్థానం:

గద్వాల సంస్థాన చరిత్ర కాకతీయ ప్రభువుల కాలం నుండి ఉన్నట్లు చరిత్ర చెబుతుంది. కృష్ణా, తుంగభద్ర నదుల మధ్య వ్యాపించి ఉన్న సువిశాల గద్వాల ప్రాంతానికి "దోఅబ్" ప్రాంతం అని, "నడిగడ్డ" అని పేరు.

గద్వాల సంస్థానాధీశులు పాకనాటి రెడ్లు. వీరిది మిరిమిల్ల గోత్రం, వంశం ముష్టిపల్లి. వీరి సంప్రదాయం వైష్ణవం, చెన్నకేశవస్వామి వీరి కులదైవం. గద్వాల సంస్థానాధీశులు అనేక యుద్ధాలు చేసి తమ రాజ్యాన్ని విస్తరింప చేసుకున్నారు.

## గద్వాల నామచరిత్రం:

గద్వాల రాజవంశీయుల తొలి రాజధాని "పూడూరు". ఇక్కడ వారు 'చెన్నకేశవస్వామి' ఆలయాన్ని నిర్మించారు. గద్వాల ప్రభువుల రాజపత్రాలలో పూడూరు ను 'కేశవనగరం'గా పేర్కొనబడింది. పూడూరి ని పాలించిన చాళుక్యులకు, పల్లవులకు యుద్ధాలు జరిగాయి. ఈ యుద్ధ సందర్భంగా గద్వాల ప్రభువు పెద్దసోమభూపాలుడు గద, ఆలము అనే ఆయుధాలను ప్రయోగించాడు. పూడూరుకు 5 మైళ్ళ దూరంలో ఉన్న ఒక విశాల ప్రదేశంలో పెద కోటను సోమనాద్రి నిర్మించాడు. అందుకే ఆయన నిర్మించిన కోటకు (గద+వాల) గద్వాల అని పేరు పెట్టారు.

## గద్వాల ప్రభువు:

17వ శతాబ్దంలో కొంతలపాడు గ్రామనివాసి పెద్దారెడ్డి కర్నూలు మండలానికి "నాడిగౌడ్" గా ఉండేవారు. నాడిగౌడ్ అనగా పరిపాలనా అధికారి అని అర్థం. ఇతను పూడూరు నాడిగౌడ వీరారెడ్డి పుత్రిక బుక్కమాంబను వివాహం చేసుకున్నాడు. పెద్దారెడ్డి,

Scanned with CamScanner

బుక్కమాంబలకు పెదసోమభూపాలుడు జన్మించారు. ఇతనినే "సోమనాద్రి" అని కూడా అనేవారు. పెదసోమభూపాలునికి ఇద్దరు భార్యలు. ఒకరి పేరు అమ్మక్క, రెండవ భార్య లింగమ్మ. అమ్మక్కకు సంతానం కలుగలేదు. రెండవ భార్య లింగమ్మకు ఇద్దరు మొగపిల్లలు జన్మించారు. మొదటి కుమారుడు రాజా తిరుమల రావు, రెండవ కుమారుడు రాజా రామభూపాలుడు. 1663 నుండి 1712 మధ్యకాలంలో పెదసోమభూపాలుడు ఈ ప్రాంతంలో పేర్కొనదగిన అనేక కార్యాలను నిర్వహించారు. అందులో ఒకటి పూడూరు కోట మరమ్మత్తు. ఆ కోటను మరమ్మత్తు చేసే కాలంలో దొరికిన నిక్షేపంతో శత్రువులకు అభేద్యంగా ఉండేలా గద్వాల కోటను కట్టించాడు నల్లసోమనాద్రి. అనంతరం రాజధానిని పూడూరు నుండి గద్వాలకు మార్చాడు.

## గద్వాల కోట:

గద్వాల కోట, మహబూబ్‌నగర్ జిల్లాలోని కోటలన్నిటిలోకి ప్రసిద్ధిచెందినది. ఇది గద్వాల పట్టణం నడి బొడ్డున ఉంది. ఈ కోటలో చెన్నకేశవస్వామి దేవాలయాన్ని సోమనాద్రియే అత్యంత సుందరంగా నిర్మించాడు. దేవాలయ గోడలపై ఉన్న శిల్పకళ, దేవాలయం ఎదుట ఉన్న 90 అడుగుల గాలిగోపురం ఇప్పటికీ చూపరులను ఆకట్టుకుంటాయి.

ఇది వలయాకారంలో ఉన్న మట్టికోట. కోట బయటి వైపు ఎత్తైన పెద్ద పెద్ద బురుజులతో మట్టితో నిర్మించబడింది. లోపలి వైపు కోట మొత్తానికి రాతి గోడ ఒక పొరగా నిర్మించబడింది. కోటలోకి శత్రువులు ప్రవేశించకుండా కోట బయట చుట్టూరా నీటితో నిండడానికి కందకం నిర్మించారు. పశ్చిమాన కోట ప్రవేశద్వారం ఉంది. కోటలో కుడి వైపు ఎత్తైన ఆలయాల ప్రహరీ గోడ కనిపిస్తుంది. గాలి గోపురం ద్వారా ఆలయంలోని వచ్చే దారిలో మెట్ల దగ్గర, రాతి స్తంభాలకు చాలా పెద్దదైన గంట వేలాడి ఉంటుంది. ఈ ఆలయంలో శివాలయం కూడా ఉంది. ఆలయాల ఆవరణలోకి ప్రవేశించడానికి రెండు ప్రధాన మార్గాలు ఉన్నాయి. తూర్పు వైపు ఉన్న గాలి గోపురం ద్వారా, ఉత్తరద్వారం ద్వారా ప్రవేశించవచ్చు. దక్షిణ వైపు మరో ద్వారం ఉండినప్పటికీ అది ప్రవేశ ద్వారం కాదు. ఆ ద్వారం గుండా వెళితే కోటలోపలి పురాతన బావి కనిపిస్తుంది. ఆలయాల ప్రహరీకి ఆనుకొని ఆగ్నేయాన రెండు వరుసలలో ఎదురెదురుగా రాజ భవనాలు ఉండేవి. ఒకటి దక్షిణం వైపు భవనం, మరొకటి

Scanned with CamScanner

దక్షిణ భవనానికి అభిముఖంగా ఉండేది. ఈ భవనంలోని గోడలు అందమైన చిత్రకళలతో అలరారేవి.

రాజభరణాల రద్దు తరువాత ఈ కోటను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకొని, తరువాత 1962లో జిల్లాలోనే మొట్టమొదటి డిగ్రీ కళాశాలను కోటలోపల ఏర్పాటు చేసారు. డిగ్రీ కళాశాల పేరు కూడా రాణిపేరు మీదుగా "మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ (MALD) డిగ్రీ కళాశాల"గా పెట్టబడింది. రాజ గోపురానికి దగ్గరలో నాటి సంస్థానపు వీర వనిత మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేశారు. కోటలోని పడమవైపు జూనియర్ కళాశాల భవనం, ఉత్తరం వైపు ఆటస్థలం, తూర్పు వైపు వల్లమ్మ దేవాలయం ఉన్నాయి.

కోట నిర్మాణంలో ఎన్నో అవాంతరాలు రావడంతో కేశవాచారి అనే బ్రాహ్మణుడిని బలి ఇచ్చారని, ఆ పాప పరిహారానికి గాను గద్వాల కోటలో చెన్నకేశవ దేవాలయాన్ని నిర్మించారని కథ ప్రచారంలో ఉంది. నల్లసోమ భూపాలుడు 1709లో కర్నూలు నవాబుని గెలిచి, గెలుపునకు గుర్తుగా కర్నూలు పట్టణ కొండారెడ్డి బుర్జు పై ఉన్న వల్లమ్మ ఫిరంగిని తీసుకొచ్చాడని చరిత్రకారులు చెబుతున్నారు. ఆయన ధ్వజాన్ని అతి పొడవైన 32 అడుగుల "వల్లమ్మ ఫిరంగి"ని గద్వాలకు తరలించా-డు. సంస్థానాలు రద్దు అయిన తర్వాత కృష్ణానది పుష్కరాల సందర్భంగా మాజీ మంత్రి డీకే సమరసింహారెడ్డి చొరవతో పాత బస్టాండ్‌ను ఐలాండ్‌గా ఏర్పర్చి రాజీవ్ మార్గ్ ప్రారంభంలో ఫిరంగిని ఉంచారు. ఈ ఫిరంగి ఇలా ఏర్పాటు చేయడం వల్ల పట్టణానికి మరింత శోభను తెచ్చింది. ఇది గద్వాల యుద్ధ చరిత్రను, సంస్కృతిని ప్రతిబింబజేస్తుంది. 32 అడుగుల ఫిరంగి, పొడవైనది రాష్ట్రంలో ఎక్కడా లేదని తెలుస్తుంది. గద్వాల కోట, గుడులు, గోపురాలు, చరిత్ర కట్టడాలు శిథిలమవుతున్న వల్లమ్మ ఫిరంగి మాత్రం గద్వాల సంస్థాన పురాతన చరిత్రను ఎల్లకాలం నిలిపే ఉంచుతుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు.

అంతే కాదు, గద్వాల కోటలో కె.రాఘవేంద్రరావు దర్శకత్వంలో 'మెగాస్టార్ చిరంజీవి' నటించిన "కొండవీటి రాజా"

Scanned with CamScanner

అను తెలుగు చిత్రం షూటింగ్ జరిగింది. గద్వాల ప్రాంతానికి చెందిన సినీ ఫైనాన్సియర్, నిర్మాత బుర్రి వెంకట్రామి రెడ్డి నిర్మాణంలో ఈ చిత్రం వచ్చింది. దాదాపు నెలరోజులకు పైగా గద్వాల కోటలో సినిమా చిత్రీకరణ జరిగింది. కోట చుట్టూ ఉండిన కందకంలో, కోటలోపలి బావి దగ్గర ఫైటింగ్‌లు, కోటలోపల ఆలయ సముదాయంలో 'అంగరంగ వైభోగామే' పాట చిత్రీకరణ జరిగింది. దాదాపు సినిమా చివరి ఘట్టాలన్నీ కోటలో చిత్రీకరించబడినవే.

చరిత్ర:- సోమభూపాలుడు రాజకీయాలలోనే కాక భక్తి, భావనలోను, కవిత్వంలోను ప్రసిద్ధుడు. ఇతను జయదేవ కవి సంస్కృతంలో రచించిన "గీతాగోవిందాన్ని" తెలుగు భాషలో అనువదించాడు.

'విద్వద్గద్వాల'గా పండితులచే కీర్తింపబడిన గద్వాల సంస్థానం తెలంగాణా సంస్థానాలన్నింటిలో విశిష్టమైనది. విలక్షణమైనది. సాహిత్యకళా పోషణలో, పాండిత్య పరీక్షల నిర్వహణలో, పండిత పోషణలో, ప్రజారంజక పాలనలో సాధించిన ఘనత "గద్వాల ప్రభువుల" ప్రత్యేకతను తెలియజేస్తుంది.

గద్వాల సంస్థానాన్ని మొత్తం 12 మంది పురుషులు, 7 గురు మహిళలు పాలించారు. రాజా పెదసోమభూపాలునితో మొదలై రాజాకృష్ణరామ భూపాల్ వరకు మొత్తంగా 290 సంవత్సరాలు దాదాపు పాలన సాగింది.

సోమభూపాలునికి నిజాముల్ ముల్క్-సేనాని దిలిప్ ఖాన్ కు కర్నూలు సమీపంలోని నిడుదూర మిట్టల వద్ద జరిగిన యుద్ధంలో రాజు పెదసోమభూపాలుడు శ్రేష్ట నుక్క

అప్పని రోజున మరణించాడు.

సోమభూపాలుడు మరణించిన తర్వాత మొదటి భార్యా అమ్మక్క 1723 నుండి 1724 వరకు పాలనకొనసాగించింది. తర్వాత రెండవ భార్యా లింగమ్మ 1724 నుండి 1738 వరకు 13 ఏండ్లు పాలన కొనసాగింది. త్రాగునీటి నివారణకు గద్వాలలో రాణి లింగమ్మ బావిని త్రవ్వించింది. లింగమ్మకు ఇద్దరు కుమారులు. ఒకరు రాజా తిరుమలరావుకు ఇద్దరు భార్యాలు, వారి పేర్లు మంగమ్మ, చొక్కమ్మ. రాజా తిరుమలరావు మృతి అనంతరం ఆయన మొదటి భార్యా మంగమ్మ 1742 వరకు పాలించింది. 1743 నుండి 1747 వరకు రెండవ భార్యా చొక్కమ్మ పాలించి నిజాం కోటలో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన జరిగింది. ఆమె పేరుతో గద్వాలలో "చొక్కం బావి" త్రవ్వించారు. రాణి చొక్కమ్మ అనుమతితో అతని కుమారుడు చినసోమభూపాలుని పక్షాన 1747 నుండి 1761 వరకు రామారావు పరిపాలన కొనసాగింది.

చిన సోమభూపాలుని అనంతరం రామభూపాలుడు తన కుమార్తె లింగమ్మను సీతారామారావుకు ఇచ్చి వివాహం చేసాడు.

సీతరామరావును, రామభూపాలుడు ఇల్లరికం ఉంచుకొని "రాజా రామభూపాలుడు" అని పేరు పెట్టి పాలనా భారాన్ని అప్పగించాడు.

1800 సంవత్సరంలో నిజాంనవాబు, సీతరామభూ-పాలునికి "బహద్దూర్" అని, "భూపాల్" అని బిరుదు

ఇచ్చి గౌరవించారు.

సీతారామభూపాలునికి ముగ్గురు భార్యలు వారి పేర్లు 'లింగమ్మ', 'అనంతమ్మ', 'వెంకటలక్ష్మమ్మ'.

మహారాజా సీతారామభూపాల్ 1901 నుండి 1924 వరకు సంస్థానాన్ని పాలించారు. వీరు కర్నూలు తాలూకా ఉంటువాం గ్రామానికి చెందిన కరెడ్డి గారి కుమార్తె ఆదిలక్ష్మి దేవమ్మను వివాహం చేసుకున్నారు. రాజా సీతారామభూపాలునికి వరలక్ష్మి దేవమ్మ, శ్రీ లక్ష్మి దేవమ్మ అనే ఇద్దరు పుత్రికలు. వీరి ప్రథమ పుత్రికను దోమకొండ రాజా సోమేశ్వరరావుకు భార్యగా చేశారు. వీరికి జ్యేష్ఠ పుత్రుడైన రాజాకృష్ణ రామభూపాల్‌ను చిన్న వయస్సులోనే దత్తత తీసుకొని పట్టాభిషిక్తులను చేసారు. రాజా వారి పక్షాన రాణి ఆదిలక్ష్మి దేవమ్మ గారే పాలన కొనసాగించింది. రెండవ కూతురు శ్రీ లక్ష్మి దేవమ్మను పాపన్నపేట సంస్థానాధీశుడైన రాజా రామచంద్ర రెడ్డితో వివాహం జరిపించారు.

మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ పాలనలో కవి, పండితులకు, కళాకారులకు విశేష ఆదరణ లభించినది. గద్వాల సంస్థానానికి "విద్వద్గద్వాల్" అనే కీర్తిచంద్రికలు లభించాయి. ప్రతి ఏటా కార్తీక శుద్ధ పౌర్ణమినాడు కవులకు, పండితులకు సన్మానాలు జరిగేవి. వారికి భూరి సంభావనాలు, వస్త్రా సంభావనాలు గద్వాల కోట

Scanned with CamScanner

ముఖ్య ద్వారమైన కంచు మొగసాలలు ఇచ్చి సత్కరించారు.

కార్తీక మాసంలో పండితులు కోటలోకి వెళ్ళేటప్పుడు గడప నుండి సభ వరకు తెల్లని వస్త్రాన్ని పరిచేవారు. కార్యక్రమాలు ముగిసిన తర్వాత పండితులు నడిచిన ఆ పాదధూళిని ఎత్తి సంగ్రహం చేసి ప్రతిరోజు ఆ రోజులు నుదుట ధరించేవారట. ఈ సంస్థాన విద్వత్సభలకు ప్రతి సంవత్సరం వచ్చే పండితుల సంఖ్య మూడు వేలకు పైనే ఉండేది.

మాఘ మాసంలో సంగీత సాహిత్యాది సభలు జరిగేవి. ఈ సభలలో అవధానులు, ఆశుకవులు, గాయకులు, కథకులు, నటులు, సంకీర్తనాపరులు మొదలైన వారు పాల్గొనేవారు. ఇవి మాఘ శుద్ధ ద్వాదశి నుండి బహుళ విదియ వరకు జరిగేవి.

ఈ విధంగా గద్వాల సంస్థానంలో ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో, మాఘమాసంలో విద్వత్సభలు జరిగేవి. కార్తీకంలో జరిగేవి వేదశాస్త్ర సభలు. ఇవి శుద్ధ పంచమిలో మొదలై పూర్ణిమలో పూర్తయ్యేవి. ఇందులో ఘనాపాఠీలు, లోనపాఠీలు, తర్క-వ్యాకరణ, జ్యోతిష్య పండితులు పాల్గొనేవారు.

జోగులాంబ గద్వాల్ జిల్లాలో తెలంగాణా, రాయలసీమ, కర్ణాటక మిశ్రమ సంస్కృతి ఉంది.

Scanned with CamScanner

## సమీప నదులు:

గద్వాల జిల్లాకు దక్షిణాన తుంగభద్ర నది ఉంది. కర్ణాటక నుండి రాష్ట్రంలో కృష్ణ నది ప్రవేశ ద్వారం వద్ద నిర్మించిన అవుటర్ డ్యాం గద్వాల సమీపంలో గల జూరాలా డ్యాం ఉంది.

ప్రియదర్శిని జూరాలా ప్రాజెక్ట్ గద్వాలల్ లోని పెద్ద ఆనకట్ట. ఇది దాదాపు 62 గేట్లను కలిగి ఉంది మరియు దాని ఉత్పత్తి సామర్థ్యం 234 మెగావాట్లు. భారీ ఆనకట్ట యొక్క కట్టడం ఒక ఆహ్లాదకరమైన దృశ్యాలను అందిస్తుంది మరియు ఒక ప్రముఖ పర్యాటక ఆకర్షణగా మారింది, ప్రజలందరినీ ఆకర్షించింది.

## ఆలయాలు పవిత్ర స్థలాలు:

• జములమ్మ దేవాలయం: గద్వాల పట్టణం నుంచి 7వ నెంబరు జాతీయ రహదారికి వెళ్ళే మార్గంలో గద్వాల నియోజకవర్గంలోనే ప్రముఖమైన జములమ్మ దేవాలయం ఉంది. దేవాలయం ప్రక్కనే పెద్ద చెరువు కూడా ఉంది. చల్లని గాలులు, సుందర ప్రకృతి దృశ్యాలు భక్తులను ఆకట్టుకుంటాయి. దీనిని జమ్మిచేడ్ పుణ్యక్షేత్రంగా భావిస్తారు.

• కృష్ణా అగ్రహారం: కృష్ణా అగ్రహారం గద్వాల పట్టణ సమీపంలోనే ఉంది. కృష్ణా పుష్కరాల సమయంలో అనేక వేల భక్తులు వచ్చి పవిత్ర స్నానమాచరించి పుణ్యాన్ని

Scanned with CamScanner

సందర్శిస్తారు.

• అలంపూర్: దక్షిణ కాశీగా పేరుగాంచిన అలంపూర్. పట్టణంలోని జోగులాంబ ఆలయం, నవబ్రహ్మ ఆలయాలు, కూడవెల్లి సంగమేశ్వర ఆలయం, పాపనాశి ఆలయాలు మరియు అలంపూర్ పురావస్తు ప్రదర్శనశాల అన్ని గద్వాల జిల్లాకి పర్యాటక ప్రదేశాలు.

• బీచుపల్లి: గద్వాలకి వచ్చిన ప్రతి ఒక్కరు తప్పని సరిగా బీచుపల్లి గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయాన్ని దర్శించుకుంటారు.

• మల్దకల్ గ్రామంలోని శ్రీ స్వయంభూలక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవస్థానం, చింతరేవుల గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయం – గద్వాల జిల్లా సమీపంలోని పవిత్ర స్థలాలు.

సమీప జిల్లాలు:

ఈ గద్వాల జిల్లాకు దక్షిణాన కర్నూలు జిల్లా; ఉత్తర, ఈశాన్య, తూర్పు, నైరుతి దిశల్లో వనపర్తి జిల్లా; పశ్చిమ, వాయువ్య దిశల్లో కర్ణాటక లోని రాయచూరు జిల్లా; సరిహద్దులుగా ఉన్నాయి.

రైలు సౌకర్యం:

గద్వాల రైల్వే స్టేషను దక్షిణ మధ్య రైల్వే జోన్ లో హైదరాబాదు - కర్నూలు మధ్య హైదరబాదు

Scanned with CamScanner

నుంచి దక్షిణముగా 175 కిలోమీటర్ల దూరంలో ఉంది. మహబూబ్ నగర్ నుంచి 75 కిలోమీటర్ల దూరంలో, కర్నూలు నుంచి 56 కిలోమీటర్ల దూరంలో ఉంది. ప్రతి రోజు సికింద్రాబాద్ నుండి రాయచూర్ కు డెమో రైలు ఈ మార్గం గుండా తిరుగుతుంది. ఈ మార్గం ఏర్పడ్డాకా "గద్వాల జంక్షన్"గా మారింది. వ్యాపార పరంగా కూడా గద్వాల పట్టణం మరింత అభివృద్ధి చెందటానికి ఈ మార్గం దోహదపడుతుందని ప్రజలు భావిస్తున్నారు.

**రోడ్డు రవాణా:**

గద్వాల పట్టణం 7వ నెంబరు జాతీయ రహదారికి 15 కిలోమీటర్ల దూరంలో ఉంది.

హైదరబాదు - కర్నూలు మార్గంలో జాతీయ రహదారి పై కృష్ణా నది వంతెన దాటిన కొద్దిదూరంలో ఉన్న ఎర్రవల్లి కూడలి నుంచి కుడి వైపున వెళ్ళవలసి ఉంటుంది. కృష్ణానదిపై మరో వంతెన లేనందున వంతెన దాటి గద్వాల వెళ్ళడం హైదరాబాదు, మహబూబ్ నగర్ నుంచి వచ్చు వాహనాలకు దూరం అధికం అవుతుంది. కావున గద్వాల నుంచి కర్నూలు, వనపర్తి, అయిజా, ఆత్మకూరు, కొల్లాపూర్, కర్ణాటకలోని రాయచూరు పట్టణాలకు బస్సు సౌకర్యాలు బాగుగా ఉన్నాయి.

గద్వాలలో తెలంగాణా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ డిపో కూడా ఉంది. ఇది మహబూబ్‌నగర్ జిల్లాలోని 8 డిపోలలో ఒకటి. పరిసర ప్రాంతాలలోని బస్సు సేవనుల నిర్వహణ ఈ డిపో ద్వారానే జరుగుతుంది.

## చేనేత పరిశ్రమ:

చేనేత పరిశ్రమలో ముఖ్యంగా చీరల తయారీలో గద్వాల పట్టణం జిల్లా లోనే కాకుండా రాష్ట్రంలోనే ప్రముఖ పేరు సంపాదించింది.

గద్వాల చేనేత జరీ చీరాలు (గద్వాల చీరలు) కు ప్రసిద్ధి చెందింది. చీరలో పట్టు పల్లులో పత్తి శరీరం ఉంటుంది. దీనిని సికో చీరలు అని పిలుస్తారు. నేత చాలా తేలికగా ఉంటుంది, చీరను అగ్గిపెట్టెలో ప్యాక్ చేయవచ్చు.

గద్వాల నుంచి ప్రముఖ పట్టణాలకు వస్త్రాలు ఎగుమతి అవుతుంటాయి. చేనేత వస్త్రాలకు డిమాండు తగ్గినను అతినాణ్యత కల జరీ చీరలు నేసే కళాకారులు గద్వాలలో ఇప్పటికే ఉన్నారు.

బ్రిటిష్ కాలంలో చేనేత కళాకారులకు ఎలాంటి ప్రోత్సాహం లభించకున్ననూ సంస్థానాధీశులు మాత్రం వారిని ప్రోత్సహించారు.

గద్వాల సంస్థానాధీశుల కాలంలో అప్పటి మహారాణి

ఆదిలక్ష్మి దేవమ్మ గద్వాల నుంచి ఇద్దరు చేనేత కళాకారులను ఉత్తర ప్రదేశ్ లోని వారణాసికి 'బనారస్' జరీ చీరలను నేసేందుకు శిక్షణ ఇప్పించింది.

తిరుమలేశునికి గద్వాల పంచెలు:

సుమారు నాలుగు శతాబ్దాలుగా గద్వాల సంస్థానాధీశుల కాలం నుంచి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పంచెలను సమర్పించే సంప్రదాయం ఉంది.

నాటి రాజు సీతారాం భూపాల్ గద్వాల సంస్థానాధీశుల ఇష్టదైవమైన వెంకటేశ్వర స్వామి వారికి పంచెలను సమర్పించే పద్ధతిని ప్రవేశ పెట్టాడు. అతని వారసులు నేటికి కూడా ఈ పద్ధతిని కొనసాగిస్తున్నారు.

ఈ విధంగా లార్డ్ వెంకటేశ్వర తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) బ్రహ్మోత్సవం ప్రతి సంవత్సరం గద్వాలలో నేసిన పట్టు వస్త్రాలతో ప్రారంభమవుతుంది.

జిల్లా ప్రముఖులు:

సురవరం ప్రతాపరెడ్డి, పాగ పుల్లారెడ్డి లాంటి స్వాతంత్ర్య సమరయోధులు ఈ గద్వాలలోనే జన్మించారు. అంతేకాదు, గడియారం రామకృష్ణ శర్మ లాంటి సాహితీవేత్తలు, సురవరం సుధాకర్ రెడ్డి, ఆముదాలపాడు జితేందర్ రెడ్డి, మందా జగన్నాథం లాంటి వర్తమాన రాజకీయవేత్తలకు ఈ జిల్లా పుట్టినిల్లు.

గద్వాల సంస్థానాధీశులు సంస్కరించి ముద్రింపజేసిన ప్రాచీన గ్రంథాలు :

1). భానుమతీ పరిణయం - రెంటూరి రంగరాజు

2). దేవకీనందన శతకం - కర్త తెలియదు

3). శ్రీ కృష్ణశతకం (తాళపత్రి) - మతలోకృష్ణప్రధానుడు

4). కపట్రాళ్ల చెన్నకేశవ శతకం - మతలోకృష్ణప్రధానుడు
(తాళపత్రి)

5). ఒంటిమిట్ట రఘువీరశతకం - త్రిపురాంతక కవి

6). శ్రీ సంతాన గోపాలకృష్ణస్తోత్రము

7). శ్రీ సంతాన గోపాల స్తోత్రము

8). ఆపన్నివారణ శ్రీరామస్తోత్రము

9). స్తోత్ర రత్నావళి:

10). శ్రీగౌరీ, తులసీ, సంతాన గోపాల పూజా విధానాలు

11). శ్రీ రామ సహస్రనామ స్తోత్రము

12). ఆపదుద్ధారక స్తోత్రము

13). అష్టోత్తర కబరథము

పైన తెలిపినవన్నీ గద్వాలకు చెందిన ప్రాచీనమైన గ్రంథాలు.

Scanned with CamScanner

ఇతర అంశాలు:

పట్టణ జనాభా:- 2001 జనాభా లెక్కల ప్రకారం పట్టణ జనాభా 53,601. ఇందులో పురుషుల సంఖ్య 51%, స్త్రీల సంఖ్య 49%. ఇక్కడి సగటు అక్షరాస్యత 57%, పురుషుల సంఖ్యలలో 67%, మహిళలలో 48%.

పరిపాలన:- జోగులాంబ గద్వాల్ జిల్లా తెలంగాణాలోని 33 జిల్లాలలో ఒకటి. ఈ జిల్లా పరిపాలన కేంద్రం గద్వాల.

ఈ జిల్లా 2016 అక్టోబరు 11న అవతరించింది. ఈ జిల్లాలో 12 మండలాలు, 1 రెవెన్యూ డివిజన్ ఉన్నాయి. ఇందులోని అన్ని మండలాలు మునుపటి మహబూబ్ నగర్ జిల్లా లోనివే.

గద్వాల పట్టణం పరిపాలన పురపాలక సంఘం ద్వారా నిర్వహించబడుతుంది.

1952లో ఏర్పాటు చేయబడిన పురపాలక సంఘం అప్పటి నుండి మూడవ గ్రేడు పురపాలక సంఘంగా ఉండగా, ఫిబ్రవరి 2009లో ప్రభుత్వ ఉత్తర్వులు ద్వారా రెండవ గ్రేడు పురపాలక సంఘంగా అప్ గ్రేడ్ చేయబడింది.

ప్రస్తుతం ఏటా కోటి రూపాయల ఆదాయం ఆస్తిపన్ను, నీటిపన్నుల ద్వారా పురపాలక సంఘానికి లభిస్తుంది. ప్రభుత్వం నుంచి లభిస్తున్న నిధులతో పట్టణం

Scanned with CamScanner

గద్వాల ప్రాంతంలో ఉన్న గ్రామాలకు ఆ పేర్లు ఎలా వచ్చాయి. వాటి వెనుక చరిత్ర ఏమిటి అనే విషయాలు తెలుసుకుందాం.

గద్వాల సీమలో చాలా గ్రామాలు ఊరు, బండ, దొడ్డి, కొండ, కుంట, పల్లె, గిద్ద, గూడెం, పురం, చేడు, ఏరు, చెరువు, వరం, పాడు, దిన్నె, గడ్డ, దోణి, పాళెం, మొరుసు అనే పేర్లతో ఏర్పడినవి. ఇవన్నీ ఆ గ్రామ సమీపంలో ఉండే పరిసరాల వైవిధ్యాన్ని, వైశిష్ట్యాన్ని, చరిత్రను తెలియజేస్తూ ఏర్పడినవే గ్రామనామాలు. కొన్ని గ్రామ నామాలను పరిశీలిస్తే...

గుర్రంగడ్డ: గద్వాల సంస్థానం ఏర్పడిన తొలినాళ్లలో ఒక రాజు గారి గుర్రం తప్పిపోయింది. తప్పిపోయిన గుర్రం ఈ ప్రాంతానికి వచ్చింది. గుర్రాన్ని వెతుకుతూ వచ్చిన సైనికులకు ఈ ప్రాంతంలో గుర్రం కనిపించడంతో గుర్రం కనిపించిన గడ్డ అని, కాలక్రమంలో గుర్రంగడ్డగా మారిపోయింది.

చెనుగోనిపల్లె: చెనుగోని పల్లె పూర్వనామం చెన్న బోయుని పల్లె. పూర్వము చెన్నడు అనే బోయవాడికి ఈ గ్రామాన్ని ఒక నాటి రాజులు దత్తతగా ఇచ్చినందున ఈ గ్రామానికి చెన్న బోయుని పల్లె అనే పేరు వచ్చింది. అదే కాలక్రమంలో చెనుగోని పల్లెగా మారింది.

ధరూర్: ఈ గ్రామ సమీపంలో ఒక గట్టు ఉంది. దాన్ని దర్ గట్టు అని పిలిచేవారు. దర్ గట్టు దగ్గర ఉండటం వల్ల దాన్ని ధరూర్ అన్నారని ఒక కథనం.

Scanned with CamScanner

కోటలో తరచుగా సాహిత్య సభలు జరిగేవి. చినసోమభూపాలుని హయాంలో అష్టదిగ్గజాలనే 8 మంది కవులుండేవారని చరిత్ర ద్వారా తెలుస్తుంది.

## బాలభవన్:

కళలకు నిలయంగా గద్వాల పట్టణం నడిబొడ్డున ఉన్న బాలభవన్ విరాజిల్లుతోంది. దీనిని ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ శాసనసభ్యుడైన పాగ పుల్లారెడ్డి ఏర్పాటు చేశాడు, [1982లో]. ఆంధ్రనాటక ప్రముఖుడైన నటరాజు రామకృష్ణ పాఠశాలలోని కళాకారుల ప్రతిభను గుర్తించాడు. 1990లో హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి బాలల రంగస్థల ఉత్సవాలలో పాల్గొని గద్వాల విద్యార్థులు ప్రథమ బహుమతిని పొందారు. రాష్ట్రంలో ఏ బాలభవన్‌కు లేని ప్రత్యేకతలు గద్వాల బాలభవన్‌కు ఉన్నాయి. ఏకకాలంలో 600 ప్రేక్షకులు తిలకించడానికి అవకాశం ఇక్కడ ఉంది. 2000లో మినీ థియేటర్‌ను, 2004లో ఆర్ట్‌గ్యాలరీని ఏర్పాటు చేశారు. ఇక్కడ ఏటా 700 మంది సంగీతం, వాయిద్యాం, నృత్యాం, చిత్రలేఖనం, అల్లికలు వంటి విభాగాలలో శిక్షణ పొందుతారు.

## గద్వాల జాతర:

తెలంగాణ రాష్ట్రంలోని జాతరలన్ని జనపదుల జీవన విధానానికి, విశ్వాసాలకు, ధార్మిక జీవనానికి అద్దం పడుతాయి. తెలంగాణలోని పల్లెపల్లెలో జాతరలు జరుగుతుంటాయి. వాటిలో గద్వాల జాతర కూడా ప్రముఖమైనది.

గద్వాల జాతర కేంద్రంలోని కోటలో ఉన్న శ్రీ చెన్నకేశవస్వామికి జరుపుతారు. ప్రతి యేటా కార్తిక శుద్ధ పౌర్ణమి నాడు గద్వాల జాతర అత్యంత వైభవంగా జరుగుతుంది. దీనిని "పెద్ద జాతర" అని కూడా అంటారు.

Scanned with CamScanner

MALD. GOVT DEGREE & PG COLLEGE, GADWAL

JOGULAMBA GADWAL DIST

# మన ఊరు-మన చరిత్ర

STUDENT STUDY PROJECT

2022-23

SUBMITTED TO

TELANGANA SAHITYA ACADEMY, HYDERABAD

&

COMMISSIONER OF COLLEGIATE EDUCATION, HYDERABAD

ON

MY VILLAGE: Gadwal

MANDAL: Gadwal

DISTRICT: Jogulamba Gadwal

SUBMITTED BY

NAME OF THE STUDENT: M Anil

HALL-TICKET NO: 20033024468047

PROGRAM: ______

(SUPERVISOR)

(COLLEGE COORDINATOR)

(DIST COORDINATOR)

(PRINCIPAL)

Scanned with CamScanner

# గద్వాలలోని కవులు

చరిత్రా, సాహిత్య చరిత్ర గల ప్రాచీన సంస్థానాలలో గద్వాల ఒకటి. చరిత్ర వల్ల కుంఫిణీ యుగంలో గద్వాలను ఏలుకొన్న ఏడుగురి పేర్లను కింది విధంగా క్రోడీకరించవచ్చు.

| | | |
|---|---|---|
| రాజా చిన్నసోమ భూపాలుడు | - | 1762 - 1793 |
| రాజా చిన్నరామ భూపాలుడు | - | 1794 - 1806 |
| రాజా సీతారామ భూపాలుడు | - | 1806 - 1840 |
| రాణీ లింగమ్మ | - | 1840 - 1844 |
| రాజా మూడవ సోమభూపాలుడు | - | (1840 - 1844) |
| రాణీ వెంకటలక్ష్మమ్మ | - | 1844 - 1875 |
| రాజా రాంభూపాలుడు | - | 1843 (జ) - 1907 |

ఈ ఏడుగురి పరిపాలనా కాలంలో గద్వాలలో చక్కని సాహిత్య పోషణ జరిగింది. ఏటేటా ప్రతి కార్తీక మాసంలో పండితులను, మాఘ మాసంలో కవి గాయకులను సన్మానించే చక్కని సంప్రదాయాన్ని ఆరిలో పెద సోమన్న గారే గద్వాలలో నెలకొల్పారు. ఈ సంప్రదాయాన్ని మొదలుపెట్టిన తాతగారి అడుగు జాడల్లోనే నడచిన చినసోమభూపాలుడు స్వయంగా కవి. చక్కని పోషకుడు. ఇతనికి "సారస్వత వైభవాభినవ భోజరాజు" నే బిరుదు కూడా లభించింది.

ఆన తాతగారు యథాశ్లోక మహాభారతాన్నివాదాన్ని ఆకాంక్షించినట్టే యథాశ్లోక తాత్పర్య రామాయణ రచనను కూడా సంకల్పించినట్టు చిన్న సోమనకు తెలుసు. దానిని నెరవేర్చాలని ఆయన నిశ్చయించుకొన్నాడు. ఆన ఆస్థానంలోని కవులను పిలచి ఇలా చెప్పినట్టు ఆయన యథాశ్లోక తాత్పర్య రామాయణం అవతారికలోని అప్పలాచార్యుల వారి పద్యాల వల్ల తెలుస్తుంది.

ఈ పద్యాల వలన ఏయే కవులు ఏయే కాండలు విరచించినదో

Scanned with CamScanner

విశదమవుతున్నది. ఆ భోగట్టానే ఇలా క్రోడీకరించవచ్చు.

| | | |
|---|---|---|
| బాలకాండ | - | కాణాదం పెద్దన సోమయాజి. |
| అయోధ్యా కాండ | - | కొత్తపల్లి రామాచార్యులు |
| అరణ్యా కాండ | - | గార్గేయపురం సుబ్బశాస్త్రి. |
| అవతారిక, కిష్కింధ కాండ | - | కామసముద్రం అప్పలాచార్యులు |
| సుందర కాండ | - | తిరుమల కృష్ణమాచార్యులు. |
| యుద్ధ కాండ | - | బోరవెల్లి శేషయ్య. |

ఈ కవులు కేవలం ఈ ఆరుకాండలనే కాక ఇతర గ్రంథాలను కూడా ఈ రచనకు ముందూ వెనుకా విరచించారు. ఈ ఆరుగురే కాక గద్వాల సంస్థానంలో ఈ యుగంలో ఇంకా మరికొందరు కవులు ప్రసిద్ధులే ఉన్నారు. వారి వారి వివరాలు కొద్దిగా ముచ్చటించుకొందాం.

## కాణాదం పెద్దన సోమయాజి :

ఈ కవి తాను ఉభయ కవితా నిస్సహాయ సాహితీ నిహారుణ్ణని తన
గద్యలో చెప్పుకొన్నాడు. ఇతనికి "భూసుర కవితా విలాస పాండిత్యం" తో బాటు
"ఆంధ్రవచస్సమ తృతులు" కూడా తెలుసు. ఒక్క గద్వాలలోనే కాక ఇతర సంస్థానా
-లలో కూడా కృతులు రచించాడు. మన్ననలు పొందాడు. సురపురం సంస్థానంలో.
బహరిపామన్నపాటిడి కొలువులో మత్స్యపురాణం రచించాడు. "విప్రవంశం" అనే పేరు
-తో నందవరీక బ్రాహ్మణుల చరిత్రను చిన్న గ్రంథంగా వ్రాశాడు. భో[illegible]డు.
సంస్కృతంలో రచించిన చంపు రామాయణాన్ని సంస్కృతంలోనే వ్యాఖ్యానం
రాంటి టీకను సమకూర్చాడు. మొత్తానికి పెద్దన సోమయాజి గారి ముకుంద విలా
-సం రసజ్ఞులను వరించేది మాత్రమే కాదు. రసజ్ఞులు వలచేది. పెద్దనగారు యథా
వాల్మీకంలో బాలకాండను అనువదించినా ఆయనకు ఇతర రచనల వల్లనే

ఎకువ పేరు వచ్చింది.

కొత్తపల్లి రామాచార్యులు :

1709 నుండి 1712 వరకు కర్నూలు దుర్గం రాజా పెదభూపాలుని ఆధీనంలో ఉండేది. బహద్దూర్ షా అనుయాయులు గద్వాల రాజు ఆధీనంలో ఉన్న కర్నూలు దుర్గాన్ని స్వాధీనం చేసుకోవడానికి నిజాం తన సేనాని దిలేర్ ఖాన్ ను పంపించాడు. దిలేర్ ఖాన్ కు పెద సోమభూపాలునికి మధ్య కర్నూలు సమీపంలోని నిడదూరు గ్రామం దగ్గర జరిగిన యుద్ధంలో రాజా పెద్దసోమభూపాలుని జ్యేష్ఠ శుక్ల అష్టమి రోజు మరణించాడు. నిజాం గద్వాల సంస్థానాన్ని వశం చేసుకోకుండా పెద్దసోమభూపాలుని భార్య లింగమ్మతో సంధి చేసుకోవడంతో నిజాం రాజ్యంలో గద్వాల స్వతంత్ర రాజ్యంగా అవతరించింది. అప్పటి నుంచి 1948 లో నిజాం సంస్థానం భారతదేశంలో విలీనం అయ్యేవరకు గద్వాల సంస్థానం కొనసాగినది.

పూడూరును చాళుక్యులు పరిపాలించగా, చాళుక్యులకు, పల్లవులకు మధ్య జరిగిన యుద్ధంలో పెద్దసోమభూపాలుడు గదు

Scanned with CamScanner

/ వాలమును ఉపయోగించడం వలన ఈ కోటకు "గదువాల (గద్వాల)"
అనే పేరు వచ్చిందని చెబుతారు. ఈ విధంగా 1663 నుండి
1950 వరకు గద్వాల సంస్థానాధిపతులచే పరిపాలించబడింది.
రాజభరణాల రద్దు తరువాత ఈ కోటను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం
చేసుకొని, తరువాత 1962 లో జిల్లాలోనే మొట్టమొదటి డిగ్రీ
కళాశాలను కోటలోపల ఏర్పాటు చేసారు. డిగ్రీ కళాశాల పేరు
కూడా రాణి పేరు మీదుగా మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ
(మాల్డ్) డిగ్రీ కళాశాలగా పెట్టబడింది.

## విద్య

### పి.జి. కళాశాల

• పోస్ట్ గ్రాడ్యుయేట్ కళాశాల; గతంలో ఉస్మానియా యూనివర్సిటీకి
అనుబంధంగా గద్వాలకు పి.జి. కళాశాల మంజూరైంది. తొలినాళ్లలో
ఎం.సి.ఎ కోర్సు మాత్రమే ఉండేది. డి.కె. సత్యారెడ్డి బంగ్లాలో కొద్ది
కాలం కళాశాల నడుపబడింది. తరువాత పట్టణానికి ఉత్తరాన
ఉన్న అగ్రహారం గ్రామ సమీపాన కళాశాల నూతన భవనాన్ని
నిర్మించాక కళాశాల అక్కడికి మార్చబడింది. తదనంతర కాలంలో
ఎం.సి.ఎ కోర్సుకు డిమాండ్ లేకపోవడంచే విద్యార్థులెవరో
చేరుకోపోవడం వల్ల కళాశాలకు ఎవరు చేరరాలగ లేరు. అందువల్ల
కళాశాల మూతబడింది. కళాశాలలోని కంప్యూటర్లు చెడిపోవడంతో
ఆ కంప్యూటర్లు మహబూబ్‌నగర్ కు తరలించారు. ఇకపోతే
విద్యావేత్తలు గుర్తించి, విద్యార్థులు పి.జి. కళాశాల గురించి మళ్లీ
ఉద్యమించగా గద్వాల సాహిత్య నేపథ్యంలో దృష్టిలో పెట్టుకొని పాలమూరు
యూనివర్సిటీకి అనుబంధంగా తెలియజేశారు. ఆ కోర్సును తెలుగులో
ప్రవేశ పెట్టారు. తరువాత మరో రెండు భాషల కోర్సులను కూడా
ప్రవేశ పెట్టారు.

• ఎస్.వి.ఎం. పి.జి. కళాశాల ఈ కళాశాలలో విజ్ఞాన శాస్త్రానికి
సంబంధించిన కోర్సులు ఉన్నాయి.

Scanned with CamScanner

## డిగ్రీ కళాశాలలు

- మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల
- నిషిత డిగ్రీ కళాశాల

## జూనియర్ కళాశాలలు

- ప్రభుత్వ జూనియర్ కళాశాల
- సోమనాద్రి జూనియర్ కళాశాల : (ఇది గద్వాల పట్టణంలో మొదటి ప్రైవేటు జూనియర్ కళాశాల).
- జ్ఞానప్రభ జూనియర్ కళాశాల
- ఎస్.వి.యం. జూనియర కళాశాల
- కృష్ణవేణి జూనియర్ కళాశాల

## వృత్తి విద్య కళాశాలలు :

- సెయింట్ థామస్ బి.ఇ.డి. కళాశాల : (ఇది గద్వాల పట్టణంలో తొలి వృత్తివిద్య కళాశాల)
- సెయింట్ థామస్ టి.టి.సి. కళాశాల.
- భవాని హిందీ పండిట్ కళాశాల.
- కృష్ణవేణి తెలుగు పండిట్ కళాశాల.

## సాంకేతిక విద్య కళాశాలలు

- ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల : ప్రస్తుతం కె.ఎల్.బి అతిథి గృహం సమీపాన ఈ కళాశాల నడుపబడుతుంది. గద్వాలకు పశ్చిమాన మూడు కిలోమీటర్ల దూరంలో, గోనుపాడు సమీపాన ఈ నూతన భవనాన్ని నిర్మించారు. ఇటీవల గద్వాల శాసన సభ్యురాలు డి.కె. అరుణ నూతన భవనాన్ని ప్రారంభించారు. కళాశాల నూతన భవనంలోకి మార్చవలసి ఉంది.
- షాలిమా ఐ.టి.ఐ కళాశాల : జ్ఞానప్రభ జూనియర్ కళాశాల యజమాన్యంలో నడుపుతున్న ప్రైవేట్ కళాశాల.
- శ్రీరాజరాజేశ్వరి కళాశాల, మేళ్ళచెర్వు రోడ్ గద్వాల

Scanned with CamScanner

## ప్రభుత్వ పాఠశాలలు

1) ప్రభుత్వ ఉన్నత పాఠశాల (బాలుర), గంజి రోడ్.
2) ప్రభుత్వ ఉన్నత పాఠశాల (బాలికలు), పాతబస్టాండు.
3) ప్రభుత్వ అభ్యున్నత పాఠశాల, పోలీస్ క్వార్టర్స్
4) ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బుర్దపేట.
5) ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మెలినేడుపల్లి.

## ప్రైవేటు పాఠశాలలు :

1) శ్రీ సరస్వతి విద్యామందిరం, గంజిపేట.
2) నేతాజీ విద్యామందిర, షేరలి వీధి.
3) దయానంద విద్యామందిర, వేదనగర్,
4) ప్రగతి విద్యానికేతన్, బంటెలపేట.
5) శ్రీ శారదా విద్యానికేతన్, అగ్రహారం.
6) సర్వోదయ ఉన్నత పాఠశాల, నల్లకుంట.

## విశేషాలు

గద్వాల చేనేత చీరలకు ప్రసిద్ధి చెందింది. గద్వాల సమీపంలో నడిబడ్డున నల్లసోమనాద్రి వంశస్తులు కట్టిన కోట చాలా ప్రసిద్ధి చెందినది. గద్వాల సమీపంలో ఆత్మకూర్ వెళ్లే రహదారిలో "ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు" ఉంది, 7వ నెంబరు జాతీయ రహదారి నుండి 18 కిలోమీటర్ల సమీపంలో గద్వాల రైల్వే స్టేషన్ ఉంది. దాదాపు 600 సంవత్సరాలలో చరిత్ర కలిగిన గద్వాల. సంస్థానం చరిత్ర పట్టణానికి ఉంది.

గద్వాల సమీపంలో పల్లె గ్రామాలు కూడా ఎంతో చరిత్ర, ప్రసిద్ధి కలిగినవి ఉన్నాయి.

గద్వాల మండలములోని పూడురుని రాజధానిగ చేసుకొని పాలించిన చరిత్ర కూడ ఉన్నది. అయిజ, రాజోళి, వేణుసోంపురం ఆలంపూరు ఇలా కొన్ని ఊర్లు పర్యాటక ప్రదేశాలు కూడా ఉన్నాయి.

Scanned with CamScanner

ప్రఖ్యాతిగాంచినవి ఈ పర్యాటక ప్రదేశాలు. కళలకు నిలయంగా [illegible] విరాజిల్లుతుంది. జిల్లా 1982 ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, మాజీ శాసనసభ్యుడు పాగ పుల్లారెడ్డి గారు నిర్మించారు. వందేమాతరం, రామచంద్రరావు, వీరభద్రరావు, పాగపుల్లారెడ్డి, లక్ష్మి భీమన్న లాంటి ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు ఈ పట్టణానికి చెందినవారు. రాజకీయంగా కూడా గద్వాల ప్రముఖ స్థానం పొందింది. గతంలో రాష్ట్ర మంత్రి పదవికి భరత్ సింహారెడ్డి, డి.కె. అరుణ గారు కూడా గద్వాల పట్టణానికి చెందినవారే.

## చేనేత పరిశ్రమ

చేనేత పరిశ్రమలో ముఖ్యంగా చీరల తయారీలో గద్వాల జిల్లా రాష్ట్రంలో ప్రముఖ పేరు పొందింది. ఇక్కడి నుంచి ప్రముఖ పట్టణాలకు చీరలు వస్త్రాలు ఎగుమతి అవుతుంటాయి. చేనేత చీరలకు డిమాండ్ తగ్గినను అతినాణ్యత గల జరీ చీరలు నేసే కళాకారులు గద్వాలలో ఇప్పటికీ ఉన్నారు. బ్రిటిష్ కాలంలో చేనేత కళాకారులకు ఎలాంటి ప్రోత్సాహం లభించకున్న సంస్థానాధీశులు మాత్రం వీరిని ప్రోత్సహించారు. అప్పటి కాలంలో ఆదిరాజు ఆదిలక్ష్మి దేవమ్మ మహారాణి గద్వాల నుంచి ఇద్దరి చేనేతలను ఉత్తరప్రదేశ్ లోని వారణాసికి పంపించి బెనారస్ జరీ చీరలను నేసేందుకు శిక్షణ ఇప్పించింది.

## తిరుమలేశునికి గద్వాల పంచెలు

గద్వాల సంస్థానాధీశులు కాలం నుంచి సుమారు నాలుగు శతాబ్దాలుగా తిరుమల వెంకటేశ్వరునికి పంచెలను సమర్పించే సంప్రదాయం ఉంది. నాటి సీతారాం భూపాల్ రాజు గద్వాల సంస్థానాధీశుల ఇష్టదైవమైన వెంకటేశ్వరుని స్వామికి పంచెలను సమర్పించే పద్ధతిని ప్రవేశ పెట్టారు. అతని వారసులు నేటికి కూడా ఈ పద్ధతిని కొనసాగిస్తున్నారు.

Scanned with CamScanner

## చారిత్రక కోట:-

గద్వాల పట్టణంలో నడిబొడ్డున ఉన్న చారిత్రకమైన మట్టితో కట్టిన కోటను పెద్ద సోమభూపాలుడు క్రీ.శ 1662లో నిర్మించాడు. ఇతనికి నల్ల సోమనాద్రి అనే పేరు కూడ ఉంది. ఇదే కోటలో చెన్నకేశవస్వామి దేవాలయాన్ని వారే అత్యంత సుందరంగా కోటలో ఈ దేవాలయాన్ని నిర్మించారు. దేవాలయం పై ఉన్న శిల్పకళ, దేవాలయ ఎదుట ఉన్న 90 అడుగుల గాలిగోపురం ఇప్పటికీ ఆకట్టుకుంటుంది. కోట లోపల ప్రస్తుతం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల నడుస్తున్నది.

## సాహిత్యం:-

గద్వాల సంస్థానాధీశులు సాహితీప్రియులు కావడంతో వారి కాలంలో సాహిత్యం బాగా అభివృద్ధి చెందినది. తిరుపతి వేంకట కవులు కూడ గద్వాల సంస్థానాన్ని సందర్శించారు. కోటలో తరచూ సాహిత్య సభలు జరిగేవి. కవులకు సంస్థానాధీశులు బహుమతులను కూడ అందజేసేవారు. చినసోమభూపాలుని హయాంలో అష్టదిగ్గజాలు 8 మంది కవులుండేవారని చరిత్ర ద్వారా తెలుస్తోంది.

## బాలభవన్

గద్వాల పట్టణం నడిబొడ్డున ఉన్న బాలభవన్ కళలకు నిలయంగా విరాజిల్లుతుంది. దీని 1982లో ప్రముఖ స్వాతంత్ర్యసమరయోధుడు మాజీ శాసనసభ్యుడు పాగ పుల్లారెడ్డి ఏర్పాటు చేశారు. 1985లో ఆంధ్రనాటక ప్రముఖుడైన నటరాజు రామకృష్ణ పాఠశాలలోని కళాకారుల ప్రతిభను గుర్తించాడు. 1990లో హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి బాలల రంగస్థల ఉత్సవాలలో పాల్గొని గద్వాల విద్యార్థులు ప్రథమ బహుమతిని పొందినారు. రాష్ట్రంలో ఏ బాలభవన్‌కు లేని ప్రత్యేకతలు గద్వాల బాలభవన్‌కు ఉన్నాయి. ఏకకాలంలో 600 ప్రేక్షకులు తిలకించడానికి అవకాశం ఇక్కడ ఉంది. 2000లో

Scanned with CamScanner

మిని థియేటర్‌ను, 2004లో ఆర్ట్ గ్యాలరీని ఏర్పాటు చేశారు. ఇక్కడ ఏటా 700 మంది సంగీతం, వాయిద్యం, నృత్యం, చిత్ర-లేఖనం, కుట్లు, అల్లికలు, వంటి విభాగాలలో శిక్షణ పొందుతున్నారు.

## గద్వాల మార్కెటింగ్ కమిటీ

పరిసర ప్రాంతాల రైతులు తమ పండు ఉత్పత్తులను అమ్ముకోవడానికి, మార్కెటింగ్ కమిటీని అయిజ వెళ్ళు మార్గములో మార్కెటింగ్ కమిటీని 1974లో ఏర్పాటు చేశారు. ప్రారంభంలో ఏటా 24 లక్షలు ఆదాయం ఉండేది. కాలక్రమేణా ఆదాయం పెరిగి 2006-2007లో కోటి రూపాయల ఆదాయం దాటింది, 2008-2009 నేటికి వార్షిక ఆదాయము కోటి 60 లక్షలకు చేరింది. ఇది మహబూబ్‌నగర్ జిల్లాలోని 18 మార్కెటింగ్ కమిటీలలో ఒకటి, గద్వాల డివిజన్‌లో పెద్దది. 2009లో పత్తి మార్కెట్ కూడా ప్రారంభించబడింది.

## సమీపంలోని పర్యాటక ప్రదేశాలు

- గద్వాల కోట :- ఈ కోట గద్వాల పట్టణం నడిబడ్డున ఉంది. పూర్తిగా మట్టితో కట్టబడిన ఈ కోట ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్నను పర్యాటక ప్రదేశంగాను గుర్తింపు పొందింది, ఇక్కడ సినిమా షూటింగులు కూడా నిర్వహించారు.
- ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు :- గద్వాల నుంచి ఆత్మకూరు వెళ్ళే మార్గంలో మహబూబ్ నగర జిల్లాలోనే పెద్దదైన ఈ ప్రాజెక్టు కృష్ణానదిపై ఉంది.
- చంద్రగఢ్ కోట :- చంద్రసేనుడు నిర్మించిన చంద్రగఢ్ కోట జూరాల ప్రాజెక్టు సమీపంలో ఎత్తయిన కొండలపై ఉంది. కోటలోపల శివాలయములున్నాయి.

Scanned with CamScanner

# ఆలయాలు పవిత్ర స్థలాలు

- **జములమ్మ దేవాలయం:-** గద్వాల పట్టణం నుంచి 7వ నెంబరు జాతీయ రహదారికి వెళ్ళు మార్గంలో గద్వాల నియోజకవర్గంలో ప్రముఖమైన జములమ్మ దేవాలయం ఉంది. దేవాలయం పక్కన పెద్ద చెరువు కూడా ఉన్నది. చల్లని, గాలులు, సుందర, ప్రకృతి దృశ్యాలు భక్తులను ఆకట్టుకుంటాయి,
- **కృష్ణ అగ్రహారం:-** కృష్ణా పుష్కరాల సమయంలో అనేక వేల మంది అనేక రాష్ట్రాల నుంచి భక్తులు వచ్చి పవిత్ర స్నానమాచరించే కృష్ణ అగ్రహారం గద్వాల పట్టణం సమీపంలోనే ఉంది. రైలు మార్గం ద్వారా కృష్ణానది వంతెన దాటునప్పుడు పుష్కర స్థలం కనిపిస్తుంది.
- మల్దకల్ లో శ్రీ స్వయంభూ లక్ష్మీవెంకటేశ్వర స్వామి దేవస్థానం. మల్దకల్ తిమ్మప్ప స్వామి అని కూడా అంటారు, పేదల తిరుపతి అని కూడా అంటారు. ప్రతి ఏటా డిసెంబరు నెలలో జాతర చాలా ఘనంగా జరుగుతుంది.
- **సంతాన వేణుగోపాలస్వామి దేవాలయం:-** గద్వాలలోని సంతాన వేణుగోపాలస్వామి దేవాలయంలో ప్రతి ఏటా రథోత్సవం జరుగుతుంది. చాలా ఘనంగా జాతర కూడా జరుగుతుంది.

# గద్వాల - కొన్ని విషయాలు

- ప్రతి మండలంలోని గ్రామపంచాయితీలు = 25
- శాసనసభ నియోజకవర్గం - గద్వాల శాసనసభ నియోజకవర్గం.
- లోకసభ నియోజకవర్గం - నాగర్‌కర్నూలు లోకసభ నియోజకవర్గం.
- మండల పరిషత్ అధ్యక్షులు (ఎంపిపి) సుభాన్. ఇతను మెల్లచెరువు గ్రామ వాసి.
- ఎస్టిడి కోడ్ - 08546
- గద్వాల పోస్టల్ పిన్ కోడ్ - 509125

Scanned with CamScanner

- మండల సెన్సస్ కోడ్ : 0055
- ముఖ్యమైన పంటలు :- వరి, పత్తి, వేరుశెనగ, పండుమిర్చి, కందులు, ఇలా అనేక రకాల పంటలు పండిస్తున్నారు.

**కొన్ని సంఘటనలు :-**

- 2013, అక్టోబరు 12 ; నూతనంగా నిర్మించిన గద్వాల రాయచూర్ రైలుమార్గం ప్రారంభమైంది.
- 2010లో, అక్టోబరు 20 ; ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, గద్వాల అసెంబ్లీ నియోజకవర్గం తొలి శాసనసభ్యుడు, పురపాలక సంఘం చైర్మన్‌గా, మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పనిచేసిన పాగపుల్లారెడ్డి మరణం.
- 2010, జూన్ 14 ; మహారాజ కూరగాయల మార్కెట్‌లో పాత దుకాణాలు కూలి 10 మంది మరణించారు.
- 2009 ఫిబ్రవరి ;- గద్వాల పురపాలక సంఘం మూడవ గ్రేడు నుంచి 2వ గ్రేడుకు మార్చబడింది.
- 2006 ఫిబ్రవరి ; రాష్ట్రస్థాయి బాలల రంగస్థల ఉత్సవాలు నిర్వహించబడ్డాయి.
- 1952 :- పురపాలక సంఘము ఏర్పాటు చేయబడింది.

**ప్రముఖ వ్యక్తులు**

**i) వందేమాతరం రామచంద్రరావు**

ఇతని అసలు పేరు రామచంద్రయ్య. తరువాత రామచంద్రరావుగా మార్చుకున్నాడు, మొదట గద్వాల రాజు సీతారాం భూపాల్ చెల్లెలు వద్ద గుమస్తా పనిచేసి, పుల్లారెడ్డితో కలిసి హైదరాబాద్‌లో విద్యనభ్యసించి, గద్వాల సంస్థానం సబ్ ఇన్‌స్పెక్టర్‌గా నియమితులు అయ్యారు. ఈ ఉద్యోగాన్ని వదిలి హిందు మహాసభలో చేరాడు. పోలీసు చర్య ముందు రజాకారుల రహస్యాలు చేరవేసే గూఢచారిగా పనిచేశాడు. వందేమాతరం ఉద్యమంలో పనిచేస్తూ

Scanned with CamScanner

పోలీసులకు పట్టుబడి జైలు శిక్ష అనుభవించారు, విచారణ చేసేటప్పుడు వందేమాతరం అని సమాధానం ఇచ్చాడు. జైలు నుంచి వచ్చాక వందేమాతరం రామచంద్రరావుగా పిలవడం మొదలుపెట్టారు. ఇతని సోదరుడు వీరభద్రరావు కూడా స్వాతంత్ర్య సమరయోధుడు.

**పాగ పుల్లారెడ్డి:** స్వాతంత్ర్య సమరయోధుల జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన పాగ పుల్లారెడి మహాత్మాగాంధీ స్ఫూర్తితో జాతీయోద్యమం పట్ల ఆకర్షితుడై అనేక ఉద్యమాలలో పాలుపంచుకున్నాడు, స్వాతంత్ర్యానంతరం రాజకీయాల్లో అనేక పదవులు పొంది గద్వాల పట్టణానికి సేవలందించాడు. 1972లో గద్వాలలో రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభించిన ఘనత కూడా ఇతనిదే. 1972 శాసనసభ ఎన్నికల్లో డి.కె. సత్యారెడ్డిపై విజయం సాధించి ఆరేళ్ళపాటు శాసనసభ్యునిగా కొనసాగాడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా, పురపాలక సంఘం చైర్మన్‌గా పనిచేసాడు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించాడు. అక్టోబరు 20, 2010న మరణించారు.

**లడ్డు భీమన్న:** స్వాతంత్ర్య సమరయోధుడైన లడ్డు భీమన్న గద్వాల వాసి. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలోనూ, విమోచన ఉద్యమంలోను ముఖ్య పాత్ర పోషించాడు. 2008, ఫిబ్రవరి 28న గద్వాల ప్రాంతంలో మరణించాడు.

**సమర సింహారెడ్డి:** 4 సంవత్సరాలకు పైగా రాష్ట్ర మంత్రిగా, 14 సంవత్సరాల పాటు శాసనసభ్యుడిగా పనిచేసిన సమర సింహారెడ్డి గద్వాలకు చెందిన రాజకీయ నాయకుడు, 1979 నుంచి 1994 వరకు గద్వాల అసెంబ్లీ నియోజక వర్గం తరఫున శాసనసభ్యుడిగా వ్యవహరించాడు. 1994లో స్వంత తమ్ముడు భారత సింహారెడ్డి చేతిలో ఓడిపోయిన తరువాత అధికార పదవులకు దూరమైనాడు. గద్వాల నియోజకవర్గపు మాజీ శాసనసభ్యురాలు డి.కె. అరుణ గారు ఇతని మరదలు.

Scanned with CamScanner

## భారతి సింహారెడ్డి

సమరసింహారెడ్డి సోదరుడైన భారత సింహారెడ్డి గద్వాల పట్టణపు రాజకీయనేతలలో ఒకడు. 1994 శాసనసభ ఎన్నికలలో సమర సింహారెడ్డిపై 32 వేలకు పైగా మెజారిటీతో విజయం సాధించాడు. ప్రస్తుతం గద్వాల నియోజకవర్గం శాసనసభ్యురాలైన డి.కె. అరుణ ఇతని పేరు.

## డి.కె. అరుణ

స్వాతంత్ర్య సమరయోధుడు, రాజకీయవేత్త 2005, ఆగష్టు 15న నారాయణపేటలో నక్సలైట్ల తూటాలకు బలైన నర్సిరెడ్డి కూతురైన డి.కె. అరుణ గద్వాల నియోజకవర్గపు మాజీ శాసనసభ్యురాలు. 2004లో తొలిసారి విజయం సాధించగ, 2009లో మళ్లీ శాసనసభ్యురాలిగా ఎన్నికై రాష్ట్రమంత్రివర్గంలో స్థానం పొందినది. 2014లో తిరిగి శాసనసభ్యురాలుగా ఎన్నిక అయింది. 2019లో తన సమీప బంధువైన మేనల్లుడు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతిలో ఓడిపోయింది.

## పట్నం శేషాద్రి

ఇతడు కవితాసుమాలు, అక్షరదళాలు, విచిత్ర వర్ణాలు అనే పుస్తకలను వెలువరించిన కవి.

## బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

తెలంగాణ రాష్ట్రానికి చెందిన రాజకీయ నాయకుడు, గద్వాల్ శాసనసభ నియోజకవర్గ శాసన సభ్యుడు. 2018లో జరిగిన తెలంగాణ ముందస్తు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ టికెట్ పై పోటీ చేసి సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డి.కె. అరుణ పై 51,687 ఓట్లు మెజారిటీతో గెలుపొందాడు.

పైన చెప్పినవి అన్ని మా గద్వాల విషయాలు. ఎంతో ప్రసిద్ధి గాంచిన పేరు మా గద్వాలు. మా గద్వాల గురించి తెలియని ప్రసిద్ధి గాంచిన మానవుడికి హిందువు లేడు. అరుంధతి సినిమా చూసిన ప్రతి ఒక్కరికి మా గద్వాల కోట గురించి, బాగా తెలిసింది. గద్వాల వాసిగా నేను గర్విస్తున్నాను.

# ప్రియదర్శిని జూరాల ప్రాజెక్ట్

(శ్రీ ఓ. మల్లేశ్వర్లు
బి.ఎస్‌సి. బి.ఇ. ఎం.ఐ.ఇ
కార్యనిర్వాహక ఇంజనీరు జె.పి. సర్కిల్
[గద్వాల్]

## సంక్షిప్త ఉపోద్ఘాతము:-

రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ తరువాత అనావృష్టిచే బాధ పడుచూ, అన్ని విధముల వెనుకబడియున్న మహబూబ్ నగర్ జిల్లాను జిల్లాలోని గద్వాల, అలంపూర్, ఆత్మకూరు, వనపర్తి మరియు కొల్లాపూర్ తాలూకాలకు విరివిగానైనా నీటిని మరలించుటకై కె.డబ్ల్యు.డి. ట్రిబ్యునల్ వారు "17.84" టి.ఎం.సి.ల నీటిని కేటాయించిరి. పి.జె.పి. ఆనకట్ట దగ్గర లభించు మొత్తం నీరు "386" టి.ఎం.సి. కృష్ణానది జలాల వివాద సంఘం వారి అంచనాల ప్రకారము, కృష్ణా నదిలో లభించు మొత్తం నీరు "2060" టి.ఎం.సి. ఈ మొత్తము నీరును ఈ క్రింద విధముగా మూడు రాష్ట్రములకు కేటాయించనైనది.

| | |
|---|---|
| మహారాష్ట్ర | 560 టి.ఎం.సి. |
| కర్ణాటక | 700 టి.ఎం.సి. |
| ఆంధ్రప్రదేశ్ | 800 టి.ఎం.సి. |
| | 2060 టి.ఎం.సి. |

Scanned with CamScanner

పి.జె.పికి కేటాయించిన "17.84" టి.యం.సి.ల నీరు, ఈ క్రింది విధముగా ఉపయోగించబడును.

| | | |
|---|---|---|
| సాగునీరు | 13.2555 | టి.యం.సి. |
| ఆవిరి | 4.3791 | టి.యం.సి. |
| త్రాగునీరు | 0.2000 | టి.యం.సి. |
| | 17.8346 | టి.యం.సి. |
| | లేక 17.84 | టి.యం.సి. |

దీనిని వినియోగించుటకై కృష్ణానదిపై ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు నిర్మించి, దాదాపు "1,02,200" ఎకరముల భూమిని ఖరీఫ్‌లో సాగుచేసికొనుటకు సంకల్పించబడినది.

తత్ఫలవసానముగా, ధరూరు మండలంలోని రేవుల పల్లి గ్రామమునకు "1/2 కి.మి." ల దూరములో, అనగా కర్ణాటక రాష్ట్ర సరిహద్దు నుండి "18 కి.మి." దిగువ భాగమున, ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు నిర్మించబడు చున్నది. ఈ ప్రాజెక్టు పూర్తయిన పిదప దాదాపు "1,02,200" ఎకరముల భూమి సాగులోనికి వచ్చును. అందులో ఎడమ కాలువ ద్వారా "64,500" ఎకరములు మరియు కుడి కాలువద్వారా "37,700" ఎకరములు సాగు లోనికి వచ్చును. ఈ ప్రాజెక్టు ద్వారా కుడి వైపున "221.40" మెగావాట్ల జల విద్యుత్ ఉత్పత్తి అగును.

Scanned with CamScanner

ఈ ప్రాజెక్టు జలాశయములో "8(ఎనిమిది)" గ్రామములు మరియు "6 (ఆరు)" గ్రామములు నీటి ముంపునకు గురి అయినవి.

## ప్రాజెక్టు అంచనాలు:-

జూరాల ప్రాజెక్టు "1979-80" ఎస్.ఎస్.ఆర్. రేట్ల ప్రకారము నిర్మాణపు అంచనాలు మొదట "రూ.లు 76.40" కోట్లకును మరియు "1985-86" ఎస్.ఎస్.ఆర్. రేట్ల ప్రకారము పునరుద్ధరించిన అంచనా "రూ.లు. 204.75" కోట్లకును తయారు చేయబడినది. ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య "154" (నీటి పారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ) తేది 26-5-1988 లో పార్ట్ అడ్మినిస్ట్రేటివ్ అనుమతి "రూ. 180.00ల" కోట్లకు మంజూరు చేయబడినది.

ప్రియదర్శిని ప్రాజెక్టు అని పిలువబడే జూరాల ప్రాజెక్ట్ తెలంగాణాలోని జోగులాంబ గద్వాల్ జిల్లాలోని కురవపూర్ గ్రామానికి "10 కి.మీ." దూరంలో ఉంది. కృష్ణా నది పైన, రిజర్వాయర్ "1045" అడుగుల స్థాయిలో ఉంది. "11.94." టి.ఎం.సి. సామర్థ్యం కలిగిన ఈ విద్యుత్ ప్రాజెక్టును "1995" సంవత్సరంలో ప్రారంభించారు.

Scanned with CamScanner

## ప్రాజెక్టు యొక్క ముఖ్య అంశములు!-

### హెడ్ వర్క్స్ (ప్రధాన నిర్మాణములు):-

ఈ ప్రాజెక్టు యొక్క రాతి కట్టడము "1822 మీటర్ల" పొడవును, "27.80 మీ" ఎత్తును కలిగియున్న నది గర్భములో "12 మీ. 8516 మీటర్ల" రేడియల్ గేట్లను అమర్చడము జరిగెను. ఇట్టి గేట్లు "62" యుండును. మొత్తం మీద "62" స్పిల్ వే బ్లాకులు (పొర్లు కట్ట) ఎడమ వైపున "4" నాన్ ఓవర్ ఫ్లో బ్లాకులు, "ఒక" అన్‌లోడింగ్ మరియు బ్లాక్ మరియు "6" విద్యుత్ ఉత్పాదన బ్లాకులు మొత్తం "88" బ్లాకులు యుండును.

### మట్టి కట్టలు!-

ప్రాజెక్టు ఎడమ వైపున "1.74 కి.మీ" పొడవు గల మట్టికట్ట నిర్మించబడినది. కుడివైపున "1.47 కి.మీ" పొడవు గల మట్టికట్ట నిర్మించబడినది.

### ప్రధాన జల క్రమబద్ధ ద్వారములు (హెడ్ రెగ్యులేటర్స్):

ఈ ప్రాజెక్టుకు ఎడమవైపున "2.52 మీ." కొలతలో "4" ద్వారములు గల రెండు హెడ్ రెగ్యులేటర్స్ నిర్మించబడినవి. వీటి ద్వారా నీటిని ఎడమ వైపు కాలువలోనికి "33.94" క్యూసెక్కు మరియు కుడి వైపు కాలువలోనికి "4084" క్యూసెక్కు నీటిని విడుదల చేయుటకు సాధ్యపడును.

Scanned with CamScanner

ప్రధాన కాలువలు:-

కుడి కాలువ "50.027" కి.మీ. పొడవు కలిగియుండి
ధరూరు, గద్వాల, ఇటిక్యాల మరియు మానోపాడు
మండలములలో "37.700" ఎకరముల భూమిని సాగులోనికి
తెచ్చును. ఎడమ కాలువ "89.733" కి.మీ. పొడవును
కలిగియుండి, ఆత్మకూర్, కొత్తకోట, పెబ్బేరు వీపనగండ్ల [illegible]
మరియు కొల్లాపూర్ మండలములోని "64,500" ఎకరముల
భూమిని సాగులోనికి తెచ్చును.

అప్పటి వరకు సాధించిన ప్రగతి మరియు
1.6.1992 నుండి జూన్, 93 లోగా పూర్తి చేయుటకు
తల పెట్టబడిన పనుల వివరములు:

ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు నిర్మాణపు
పనులు "80-81 సం||లో" చేపట్టడము జరిగినది.
ఇంతవరకు డ్యాంకు, ఇరువైపున నున్న మట్టికట్టల
నిర్మాణము పూర్తి చేయడము జరిగినది. ఈ మట్టికట్టల
మధ్యలో ఉన్న "83" బ్లాకులు రాతి కట్టడంలో "62"
స్పిల్‌వే బ్లాకులు "14" నాన్ ఓవర్ బ్లాకులు ఫ్లో బ్లాకులలో,
"1" ఐల్ లోడింగ్ బే మరియు "6" పవర్ బ్లాకులు ఉన్నవి.
పైన తెలిపిన మొత్తము "83" బ్లాకులలో ఇంతవరకు అన్ని
బ్లాకులలో పనులు మొదలు పెట్టడము జరిగినది.
మరియు ఈ పనులు వివిధ దశలలో ఉన్నవి.
కుడి, ఎడమ కాల్వలు త్రవ్వకము పని కూడ
చేపట్టడము జరిగినది. అట్టి పనులలో ఎడమ కాలువ

"35 కి.మీ." పొడవున మరియు కుడి కాల్వ "44.875 కి.మీ." పొడవున చేపట్టిన పనులు వివిధ ప్రగతిలో ఉన్నవి.

ఎడమ కాల్వ "35.00 కి.మీ." వరకు పూర్తి చేసి "12,900" ఎకరాలు మరియు కుడి కాల్వ "44875 కి.మీ." వరకు పూర్తి చేసి "31,900" ఎకరాలు వెరసి మొత్తము "44.800 ఎకరాలు" ఆయకట్టును "6/93" లోగా వివిధ పంటలకు అవసరమయ్యే "5,800" మిలియను ఘనపుటడుగుల నీటిలో మున్ముందుగా పాక్షిక లాభము పొందుటకు ఒక నిర్దిష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించబడినది. ఇందుకుగాను "315.00" లెవల్ వరకు నీటిని నిలువ చేయుడము జరుగును.

## నిర్మాణముల ప్రస్తుత దశ మరియు ప్రతిపాదనలు:-

| Sl. No. | పని వివరములు | ప్రస్తుత దశ | 6/92 నుండి 6/93 వరకు ప్రతిపాదించిన పని వివరములు |
|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 |
| 1/ | మట్టి కట్టలు | ప్రాజెక్టు కిరువైపుల పూర్తి చేయబడ్డినది. మట్టికట్టలు. | మట్టికట్టపై పారాపెట్ గోడ నిర్మించుట. |
| 2/ | విడుదలవైపున నాన్ ఓవర్ ఫ్లో బ్లాకు 1 నుండి 4 వరకు | 324.70 మట్టము వరకు పూర్తి అయినది. | ఈ బ్లాకులపై రహదారి మార్గము కాంక్రీటుతో నిర్మించుట. |
| 3/ | స్పిల్‌వే బ్లాకులు 5 నుండి 21 వరకు. | 328.00 మట్టము వరకు పూర్తి అయి నది. | — |
| 4/ | స్పిల్‌వే బ్లాకులు 22 నుండి 28 వరకు. | బ్లాకు 22 నుండి 24 వరకు 310.00 మట్టం వరకు పూర్తి అయినది. బ్లాకు 25 మట్టము 315.00 వరకు బ్లాకు 26 మరియు 27 మట్టము 316.00 వరకు బ్లాకు 28 మట్టము 322 వరకు పూర్తి అయినది. స్తంభములు మాత్రమే నిర్మించవలయును. | ఈ బ్లాకులలో స్తంభములు మాత్రమే నిర్మించవలసి యున్నది. 28-2-93 వరకు పూర్తి అగును. |
| 5/ | స్పిల్‌వే బ్లాకులు 29 నుండి 32 వరకు | ఈ బ్లాకులు పూర్తి మట్టము 328.00 వరకు నిర్మించబడినది. | — |

Scanned with CamScanner

| | | | |
|---|---|---|---|
| 6) | స్పిల్వే బ్లాకులు 33 నుండి 44 వరకు. | బ్లాకులు 33 నుండి 35 వరకు 311.00 మట్టము వరకు పూర్తి అయినది. బ్లాకు 36 మట్టం 296.00 బ్లాకు 37 మట్టం 296.67 బ్లాకు 38 మట్టం 296.30 బ్లాకు 39 మట్టం 292.73 బ్లాకు 40 మట్టం 293.25 బ్లాకు 41 నుండి 44 వరకు గల బ్లాకులలో పునాదులు లెవెల్లు పూర్తి అయినది. | ఈ బ్లాకులు మట్టము 328.00 వరకు 31-3-93 నాటి వరకు నిర్మించబడును. |
| 7) | స్పిల్వే బ్లాకులు 45 నుండి 51 వరకు. | బ్లాకు 45 నుండి బ్లాకు 46 వరకు పునాదులలో లెవెల్లు జరిగినది. బ్లాకు 47 మట్టం 308.00 బ్లాకు 48 నుండి బ్లాకు 50 వరకు 310.50 బ్లాకు 51 మట్టం 311.50. | ఈ బ్లాకులు మట్టం 328.00 వరకు 31-3-93 నాటికి పూర్తి అగును. |
| 8) | స్పిల్వే బ్లాకులు 52 నుండి 56 వరకు. | బ్లాకులు 52 నుండి 56 వరకు మట్టం 310.00 వరకు పూర్తి అయినది. | ఈ బ్లాకులు మట్టం 328.00 వరకు 31-3-93 నాటికి పూర్తి అగును. |
| 9) | స్పిల్వే బ్లాకులు 57 నుండి 60 వరకు. | బ్లాకులు 57 మరియు 58 మట్టం 300.00 వరకు పూర్తి అయినది ఈ బ్లాకులు నదిలో | బ్లాకులు 57 మరియు 58 మట్టం 310.00 వరకు బ్లాకులు 59 మరియు 60 328.00 |

Scanned with CamScanner

| | | | |
|---|---|---|---|
| | | అడుగుల నీరు ఉన్నప్పుడు పిడుగండా నీరు ప్రవహించుటకు వదలబడినవి. బ్లాకులు 59 మరియు 60 వద్ద 311.50. | వరకు 31-3-93 వరకు పూర్తి చేయబడినది. |
| 10) | స్పిల్ వే బ్లాకులు 61 నుండి 66 వరకు. | 328.00 వరకు పూర్తి అయినది. | — |
| 11) | అన్‌లోడింగ్ బే 67 పవర్ బ్లాకులు 68 నుండి 73 వరకు. | బ్లాకు 67 328.00 వరకు పూర్తి అయినది. బ్లాకులు 68 నుండి 71 వరకు వద్ద 313.00 మరియు బ్లాకులు 72 నుండి 73 వరకు వద్ద 321.00 వరకు పూర్తి అయినది. | పవర్ బ్లాకులు 67 నుండి 73 వరకు 9/93 వరకు పూర్తి అగును. |
| | నాన్ ఓవరు ఫ్లో బ్లాకు 74 నుండి 83 వరకు. | బ్లాకులలో పని 325.00 వరకు పూర్తి అయినది. | — |

ఇందులో 31-10-1992 నాటికి "11.89 కోట్లు" ఖర్చు చేయబడినవి.

Scanned with CamScanner

## బడ్జెటు కేటాయింపులు - వ్యయము

| బడ్జెటు కేటాయింపులు | | |
|---|---|---|
| సంవత్సరము | రూ.లు లక్షలలో | ఖర్చు రూ.లు లక్షలలో |
| 1980 - 81 | 36.70 | 36.82 |
| 1981 - 82 | 85.00 | 100.51 |
| 1982 - 83 | 190.00 | 202.50 |
| 1983 - 84 | 647.00 | 665.42 |
| 1984 - 85 | 610.00 | 610.00 |
| 1985 - 86 | 807.50 | 807.00 |
| 1986 - 87 | 1200.00 | 1152.00 |
| 1987 - 88 | 1415.00 | 1415.00 |
| 1988 - 89 | 2000.00 | 2098.00 |
| 1989 - 90 | 1500.00 | 1499.00 |
| 1990 - 91 | 2400.00 | 2400.00 |
| 1991 - 92 | 1639.10 | 1639.10 |
| మొత్తము రూ.లు. | | 12620.05 |

"1992-93" ఆర్థిక సంవత్సరములో పి.డి.పి.కి "రూ. 30.00 కోట్లు (ముప్పది కోట్లు)" కేటాయించబడినవి. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ద్వారా నిర్మాణము కొరకు "రూ.లు 18.00 కోట్లు" మరియు కాలువల నిర్మాణము కొరకు "రూ. 12.00 కోట్లు" నిర్దేశించబడినవి.

Scanned with CamScanner

## ప్రాజెక్టులు - రిజర్వాయర్లు

### జూరాల ప్రాజెక్టు :-

జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రముఖ పర్యాటక స్థలం. గద్వాలకు "16 కిలో మీటర్ల" దూరంలో ఉన్న ధరూరు మండలంలోని రేవులపల్లి గ్రామం దగ్గర ఈ ప్రాజెక్టును నిర్మించారు. ఆదివారాలు, ఇతర సెలవు దినాలలో సమయంలో సందర్శకులు వస్తుంటారు. వర్షాకాలం ఈ ప్రాజెక్టు నీటితో కళకళలాడుతుంది. ఈ సమయంలో అధిక సంఖ్యలో పర్యాటకులు ప్రాజెక్టును సందర్శిస్తుంటారు. ఇక్కడే జలవిద్యుత్ కేంద్రాన్ని సైతం చూడవచ్చు. ఆత్మకూరు నుంచి గద్వాల వెళ్ళే రోడ్డు మార్గంలో ఆత్మకూరు పట్టణానికి "15 కి.మీ." గద్వాలకు "16 కిలో మీటర్ల" దూరంలో ఈ ప్రాజెక్టు ఉంది.

### ర్యాలంపాడు రిజర్వాయర్ :-

జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూరు మండలంలో ఈ గ్రామం ఉంది. ఈ గ్రామానికి సమీపంలో నెట్టెంపాడు ప్రాజెక్టుకు సంబంధించిన రెండవ దశ ఎత్తిపోతల కేంద్రం ద్వారా ఎత్తిపోసిన నీటిని నిల్వ చేయడం కొరకు పెద్ద జలాశయం ఏర్పాటు చేశారు. దీనిని ర్యాలంపాడు రిజర్వాయర్‌గా పిలుస్తారు. ఈ రిజర్వాయర్ సందర్శనకై తరచూ పర్యాటకులు ఇక్కడికి వస్తూ ఉంటారు.

Scanned with CamScanner

ఇది మండల కేంద్రమైన ధరూర్ నుండి "7 కి.మీ." దూరం లోను, సమీప పట్టణమైన గద్వాల నుండి "17 కి.మీ." దూరంలోనూ ఉంది.

## గుండాల జలపాతం:-

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండల పరిధిలో రేకులపల్లి వద్ద కృష్ణానది ప్రవాహ మధ్యభాగంలో సహజ సిద్ధంగా ఏర్పడ్డ గుండాలు ఉన్నాయి. కృష్ణ మూడు పాయలుగా కిందికి దూకడం వలన గుండాలు ఏర్పడినవి. ఇక్కడే ఒక శివాలయం ఉన్నది. భక్తులు శివరాత్రి, ఏకాదశి పర్వ దినాలలో ఈ గుండాల్లో పుణ్యస్నానాలు చేసి స్వామిని దర్శించుకుంటారు. వరదల సమయంలో ఇక్కడ ప్రవాహ పరుగులను చూడడానికి పర్యాటకులు పెద్ద ఎత్తున వస్తుంటారు. గద్వాలకు పన్నెండు కి.మీ. దూరంలో దిగువ జూరాల వద్ద ఉన్న గుండాల జలపాతం చూపరులను ఆకట్టుకుంటున్నది.

# 1939లోనే గద్వాలలో జల విద్యుత్కేంద్రం ప్రాజెక్ట్

- నిజాంకారి మురళీధర్

నడిగడ్డను ప్రేమించే ప్రతి ఒక్కరు చదివి గర్వించాల్సిన వార్త ఇది. తెలంగాణా తేజస్సును చాటడంలో నడిగడ్డ పాత్రను పాత్రను తెలియజేసే వార్త ఇది. గద్వాల సంస్థానాధీశుల కీర్తిని ప్రపంచానికి చాటే ఇది. అదే..... 90 ఏళ్ల క్రితం గద్వాల సంస్థానంలో జలాల ఆధారంగా విద్యుత్ ఉత్పాదనకు జరిగిన గొప్ప ప్రయత్నం. ఆశ్చర్యం. ఆసక్తిని కలిగిస్తూ చరిత్రకు అందకుండా పోయిన ఈ నిజాన్ని ఇంజనీర్ల సహాయంతో వెలుగులోకి తెచ్చే ప్రయత్నం.

## మినీ జలవిద్యుత్ కేంద్రం

తెలంగాణా రాజరిక చరిత్రలో గద్వాల సంస్థానాధీశులది ప్రత్యేక స్థానం. కృష్ణ-తుంగభద్ర నదుల మధ్య ఉన్న నడిగడ్డను వారు 286 సంవత్సరాల (1663-1949) పాటు పాలించారు. పలురంగాల్లో వారు చేసిన కృషి తెలంగాణా చరిత్ర కొంత అందిపుచ్చుకోగా మరికొంత స్థానికంగానే ఉండిపోయింది. అలా ఉండిలను నదుల పై నిర్మిస్తుంటారు. ఇందులో ఆశ్చర్యపోయేదేమి లేదు. అయితే ఎప్పుడో 90 ఏళ్ల క్రితం సాంకేతిక పరిజ్ఞానం ఏ మాత్రం అభివృద్ధి చెందని రోజులలో గద్వాల రాజులు చేసిన ఈ ప్రయత్నం ఇప్పుడు ఓ గొప్ప విషయంగా నిలిచిపోతుంది బయటి ప్రపంచానికి ఏమాత్రం తెలియని ఈ నిజం మనకు జోగులాంబ గద్వాల జిల్లా, గద్వాల మండలం రేకులపల్లి వద్ద కృష్ణా నది పై శిథిలాల రూపంలో కనిపిస్తుంది.

Scanned with CamScanner

## ఇంజనీర్ల సహకారంతో

ఈ మినీ జల విద్యుత్ కేంద్రానికి సంబంధించిన కథనాలు స్థానిక దిన పత్రికలలో ప్రచురితమయ్యాయి. అయితే సాంకేతికంగా ఎప్పుడూ పరిశోధన జరపలేదు. ఈ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఎవరు ఏ సంవత్సరంలో నిర్మించారు? ఎంతకాలం పనిచేసింది? విద్యుత్పత్తి ఎంత? తదితర సాంకేతిక విషయాలు ఇదమిత్థంగా నైనా ఎవరికీ తెలియవు. ఈ విషయంలో కాస్త లోతుగా వెళ్లి పరిశోధన చెయటం ద్వారా పలు కొత్త విషయాలను తెలుసుకోవటం జరిగింది. ఇందుకోసం 2012 లో గద్వాల విద్యుత్ శాఖ ఇంజనీర్ ఇ.ఇ కామేష్ నేతృత్వంలో ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ఇ.ఇ రవీంద్రబాబు, మరో నలుగురు సబ్ ఇంజనీర్లు, నేను ఓ బృందంగా ఏర్పడినాం. ఈ కేంద్ర నిర్మాణం పై నేను దృశ్యాలను, అక్షరాలను సమకూరిస్తే ఇంజనీర్ల బృందం కాలగర్భంలో కలిసిపోయిన పలు నిజాలకు ప్రాణం పోసి మన ముందు ఆవిష్కరింపజేసింది.

## నిర్మాణ సంవత్సరం వెలుగులోకి వచ్చిన తీరు

రెండు దఫాలుగా నిర్మాణ స్థలాన్ని సందర్శించి మా బృందం సాక్ష్యాధారాల కోసం శ్రమించింది. ఎర్రటి ఎండాకాలం (1.5.12) శిథిలమైన నిర్మాణం, నదిలోని రాళ్ల గుట్టల మధ్యా నడిచి అలసిపోయి ఓ చోట కూర్చున్నాం. ఈ క్రమంలో కామేష్ నదిలోని నీటిని బాటిల్స్ లో నింపుకొచ్చి అక్కడ ఉన్న రాతి గుండ్లను శుభ్రం చేస్తూ చిన్న ఇనుప స్తంభంలో ఉన్న మరో రాతి గుండు వద్దకు చేరుకున్నారు. అప్పటికే మాతో పాటు అలసిపోయి ఉన్న కామేష్ సార్ ముఖంలో ఒక్కసారిగా ఆనందం

Scanned with CamScanner

వెళ్లిపోయింది. ఏదో తెలిసిందని మేము సార్ దగ్గరికి చేరుకున్నాం. ఆ లోపు సార్ నీటితో శుభ్రం చేస్తూ, పొలాల్లో పడి ఉన్న బొగ్గుతో రాతి గుండు పై చెక్కి ఉన్న సంఖ్యలను, అక్షరాలను (కని కనిపించకుండా) నింపడు ప్రారంభించారు. ఆ క్షణమే అప్పటి వరకు ఎవరికీ తెలియని నిర్మాణ సంవత్సరం (10.12.1939), నిర్మాణ సంస్థ (హెచ్.ఈ.సి) పేర్లు వెలుగులోకి వచ్చాయి.

రెండవ ప్రయత్నం

తేదీ, నిర్మాణ సంస్థ పేరును కొనుగొన్న సంతోషంలో బృందం రెండవసారి (29.5.12) నిర్మాణ స్థలం వద్దకు చేరుకుంది. రోజంతా అక్కడే ఉండి చిన్న పాయల మధ్య నిర్మించిన కట్ట ఎత్తును, సిమెంటు పైపులు వ్యాసాన్ని లెక్కించడం జరిగింది దీని ఆధారంగా ఎంత విద్యుత్ ఉత్పత్తి జరిగి ఉంటుందో లెక్క గట్టారు. ఆ తర్వాత నది ఒడ్డున ఉన్న రేకులపల్లి గ్రామంలో 90 ఏళ్లు పైబడిన వృద్ధులను, గద్వాల హౌసింగ్ బోర్డులో నివాసముంటున్న స్వాతంత్ర్య సమరయోధుడు, చరిత్రకారుడు శేషన్నను కలుసుకోవడం జరిగింది. వారందరూ కృష్ణానది పై విద్యుత్ ఉత్పత్తి జరిగిందని, కోటలోని అంతఃపురానికి అక్కడి నుంచి విద్యుత్ వాడినట్లు చెప్పారు.

మూడవ ప్రయత్నం

ఈ విషయాన్ని నిర్ధారించుకోవటానికి తేది 24.7.12న గద్వాలలోని కోట బురుజులు పైకి చేరుకున్నాం. ఈ భారీ కోట పైకి చేరుకోవటానికి ఎలాంటి దారి లేకపోవడంతో దాదాపు పాకుతూ పైకి చేరుకున్నాం. అదే సమయంలో మహారాణి ఆది లక్ష్మి దేవమ్మ ప్రభుత్వ కళాశాల స్వర్ణోత్సవ కార్యక్రమం కోసం కూలీలు కోటపైన ముళ్ళ చెట్లను తొలగించటం కలిసి వచ్చింది. అయితే కోట

Scanned with CamScanner

బురుజుల పై విద్యుత్ సరఫరాకు సంబంధించి ఎలాంటి ఆధారాలు దొరకలేదు. అక్కడి నుంచి అంతఃపురంలోని రాణి మహల్‌కు చేరుకొని శిథిలమైన గదులను పరిశీలించడం జరిగింది. విధానాన్ని ఈ క్రమంలో గదులపై విద్యుత్ వైరింగ్ ఆధారాలు లభించాయి. వైరింగ్ జరిగిన విధానాన్ని ఇంజినీర్ కామేష్ అక్కడి నుంచే హైదరాబాదులో ఉన్న తన సీనియర్ ఇంజినీర్లకు తెలియజేశారు. అది ఈ కాలం నాటి వైరింగ్ పద్ధతి కాదని బహుశా 70, 80 ఏళ్ల నాటిదై ఉంటుందని వారు అభిప్రాయ పడ్డారు. వాటన్నింటి ఆధారంగా గద్వాల రాజుల విద్యుత్ ఉత్పత్తి చేపట్టి అంతఃపురంలోకి వాడినట్లు బృందం చివరకు ఓ నిర్ధారణకు వచ్చింది.

## రికార్డులోకి ఎక్కలేదు

ఇది ప్రయోగాత్మకంగా చేపట్టిన ప్రాజెక్టు కావడంతో పాటు ఎక్కువ రోజులు పనిచేయక పోవడంతో రికార్డులలోకి ఎక్కలేదు. గుందాల జలపాతం సమీపంలో కృష్ణానదిపైన ఉన్న రెండు చిన్న పాయల మధ్య దీనిని నిర్మించారు. ఐదు లక్షల క్యూసెక్కులకు మించి నీరు పారితే ఈ నిర్మాణం మునిగి పోతుందని ఇరిగేషన్ ఇఇ రవీంద్ర బాబు తెల్పారు. దీనితో దీన్ని ప్రయోగాత్మకంగానే నిర్మించారని, 1939 నాటి వర్షాకాలంలోనే పమో వృద్ధులు చెప్పిన దాని ప్రకారం మద్రాసుకు చెందిన ఇంజినీర్ ఒకరు రెండు లక్షలతో దీని నిర్మాణానికి ముందుకు వచ్చారు. మొదట రాజులో నమ్మకం కలిగించడానికి ప్రయోగాత్మకంగా దీని నిర్మాణం చేపట్టి అంతఃపురంలోని గదులకు విద్యుత్ సరఫరా చేసి బల్బులు వెలిగించారు. సదరు ఇంజినీర్ పై రాజుకు నమ్మకం కలగటంతో గద్వాల పురంలోని ప్రధాన వీధులలో బల్బులు వెలిగించడానికి ఒప్పందం చేసుకున్నారు. అయితే ఈ ఒప్పందం అమలు చేసే క్రమంలో కృష్ణా నదికి వచ్చిన భారీ వరదలతో (ఏడు లక్షల క్యూసెక్కులకు మించి) ఈ మినీ ప్లాంట్

Scanned with CamScanner

మునిగిపోయింది. దీనితో ఈ పని కోసం ఒప్పందం చేసుకున్న మద్రాసు ఇంజనీరు ప్రాణ భయంతో పారిపోయినట్లు అప్పుడు తాను 14 సంవత్సరాల పిల్లవాడినని చరిత్రకారుడు శాలన్న తెలిపారు. ఆ తరువాత సదరు ఇంజనీరు ఇంజనీరు బెంగుళూరులో పట్టుబడ్డాడు. అయితే ఆ ఇంజనీర్ తాను నిర్మించుకున్న ఇంటిపై రాజాకృష్ణ రాంభూపాల్ నివాసం అని వ్రాసి ఉండటంతో క్షమించి వదిలేసినట్లు శాలన్న గతాన్ని మా ముందు ఉంచారు. కాగా ఇప్పుడు దాదాపు ఇదే ప్రాంతంలో దిగువ జూరాల జలవిద్యుత్ కేంద్రాన్ని నిర్మించి 240 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదనను చేస్తున్నారు. దీనితో గద్వాల రాజులు ఆ రోజుల్లో విద్యుత్ ఉత్పాదన కోసం ఎంచుకున్న స్థలం ఎంత సరైనదో దీనివల్ల రూఢీ అవుతున్నది.

## ముగింపు

ఇక్కడ చివరగా మనమో విషయన్ని గుర్తించాలి. ఇది ఎంత కాలం పనిచేసిందనే విషయాన్ని పక్కన పెడితే అసలు సాంకేతికపరిజ్ఞానం లేని ఆ రోజుల్లో గద్వాల రాజులకు ఇంత అద్భుతమైన ఆలోచన తట్టడమే గొప్ప విషయంగా భావించాల్సి ఉంటుంది. ఎందుకంటే అందుబాటులో ఉన్న నిజాం కాలం నాటి రికార్డులను బట్టి 1939 ముందు భారతదేశంలో పశ్చిమ బెంగాల్‌లో తప్ప మరెక్కడా నదీ జలాల ఆధారంగా విద్యుత్ ఉత్పాదన జరగలేదు. ఇంతటి ఘనమైన చరిత్ర బహుశా ఏ సంస్థానాధీశులు భారతదేశానికి అందించకపోయి వుండవచ్చు. కనుమరుగైన ఈ చరిత్రకు సజీవ సాక్ష్యంగా ప్రస్తుతం మిగిలి ఉన్న శిథిల కట్టడాన్ని అరుదైన సంపదగా భావించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిరక్షించుకోవాల్సి వున్నది.

Scanned with CamScanner

# మన ఊరు మన చరిత్ర

Name of the Student :- K. Shashira
Roll Number :- 20033024445554
Group & Medium :- Bsc [BZC] T/m
year & Semester :- III year, VI sem

Scanned with CamScanner

# గద్వాల్ పట్టు చీరలు

## గద్వాల్ చీర :-

భారతదేశంలోని మహబూబ్ నగర్ జిల్లాలో తయారవుతున్న సాంప్రదాయక చీర! ఇవి జరీ కోటకుట్టుకాని ప్రసిద్ధి పొందాయి. (కాటన్, సిల్క్, కాంట్రాస్ట్ పల్లు, బార్డర్, ప్లెయిన్ బాడీ, ఈ చీర ప్రత్యేకత. పేరు, కాటన్ బార్డర్ యాన్ ప్రత్యేకత వలన ఖ్యాతి పొందింది.

గద్వాల్ చీర :- రూపకర్త : గద్వాల్ చేనేత కారులు
సంవత్సరం : 1930 దశకం ; చీర మెటీరియల్ : పట్టు.



5.5 మీటర్ల పొడవుతో గల చీరను చిన్న అగ్గిపెట్టె లో పట్టేనంత సన్నగా సామర్థ్యం గల చేనేత కార్మికులు ఇక్కడ ఉన్నారు. ఈ చీరలు 1930 నుండి ప్రాముఖ్యతను సంతరించుకు న్నాయి. నూలు, పట్టుపోగుల నుంచి దారం తీయడం, వివిధ రకాల రంగులు అద్ది కళాత్మకమైన చీరలను నేస్తారు. చీరల్లో కింది అంచులు జరీతో ఉండే, అంచులు యార్నెంతో సాని తర్వాత ప్రత్యేకంగా జోడిస్తారు. కొంగులను జరీని వాడుతారు.

Scanned with CamScanner

## గద్వాల్ చేతితో చేసిన చీర :-

గద్వాల్ చీర భారతదేశంలోని జోగులాంబ గద్వాల్ జిల్లాలోని గద్వాల్‌లో చేతితో తయారుచేసిన నేసిన చీర శైలి.

### తెలంగాణా రాష్ట్రం :-

గద్వాల్ చీరలు సాధారణంగా ఒస్సాల్ లేదా పట్టు/ కాటన్ మరియు సిల్క్‌తో తయారు చేస్తారు. "సాధారణంగా చీరల పట్టు రంగు వేయబడి ఉంటుంది, ఇక్కడ నుండి చాలా వరకు ఉత్పత్తి పట్టు అంచులతో రంగుల్ని అల్లుతారు, ఇక్కడ ఉత్పత్తి అంతా రంగు చాలా కాలం పాటు ఉంటుంది. ఇది వస్తువుల భౌగోళిక సూచిక (రిజిస్ట్రేషన్ మరియు రక్షణ) చట్టం, 1999 ద్వారా తెలంగాణా నుండి భౌగోళిక సూచికలో ఒకటిగా నమోదు చేయబడింది.

గద్వాల్ ట్వంటీకంటే ప్రసిద్ధి చెందినవి ఒక్క చీరను నేయడానికి నియమ్యమై ఉన్న చిన్న గాలు నమూనాలు మొత్తం ఉంది. ఈ పేరు గల ఒకటిని మూడు వీటించడానికి రకాల గాలుల ప్రతిరోజు 800 దారాలను ఉపయోగిస్తారు. ఇక్కడ ఉత్పత్తి చేయబడిన అన్ని చీరలు గద్వాల్‌ని మాస్టర్ వీవర్లు తయారు చేస్తారు. అందుకే బయాలజీ రంగు లేని నేతను ఇష్టపడుతుంది. గట్టి మన్నికైనవి, పట్టు మరియు నూలు చీరలు వంటి ఇతర రకాలైన గాయాలు తయారు చేస్తారు.



" ఇంటర్‌లాకింగ్ వెఫ్ట్ టెక్నిక్‌ను ఉపయోగించి మాత్రమే ఒక
ందమైన గద్వాల్ చీరను తయారు చేయడానికి వారం రోజులపాటు
సమయంపట్టు వుంటుంది. అప్పుడు కూడా, నాణ్యత సంతృప్తికరం కనిపించ
గాదు; అతను చీరను పూర్తి చేయడానికి వాడిన ఉపయోగ
ించి పట్టు అంచుని ఖచ్చితంగా కత్తిరించాలి, చీరపై వ
ర్య జరీకి అవి చాలా ముఖ్యమైనవి, చీరలో నిర్దిష్ట పల్లులో కం
ప్ మార్పు వుంటుంది. దీనికి లేక చీర అని కొత్త పేరు కూ



దా పెట్టారు. చీరను అగ్గిపెట్టె లో పెట్టేంత తేలికగా నేత వుంది.

## చీర యొక్క నాణ్యత :-

తక్కువ నాణ్యత గల పట్టును ఉపయోగించి మెషీన్లో తయారు చేయబడిన చీరలు తక్కువ సమయం తీసుకుం టాయి. మరియు అసలైన గద్వాల్ చీరలుగా మార్కెట్లో విక్రయి చబడతాయి. గద్వాల్ చీర యొక్క నిజమైన లక్షణం సరియా న్లో పత్తి మరియు పట్టు దారాలను కలపడం, ఇది పవర్‌లూ మ్‌లో తయారు చేయబడిన చీర నుండి వేరు చేస్తుంది

## ప్రజాదరణ సంతరించుకుంటున్న గద్వాల్ చీరలు :-

ఘన చరిత్ర కలిగిన సంస్థానం. కళలకు కాణాచి గద్వాల్ గద్వాల్‌గా ఖ్యాతి, అంతకుమించి. చేనేతకు చిరునా మా, అటు కాటన్ ఇటు సిల్క్ మేళవింపుతో, సరికొత్త చీరం దాన్ని సృష్టించారు, అక్కడి నేతన్నలు. పంచభూతాలకు అధిపతి



తిరుమల వెంకటేశ్వరుడు కూడా బ్రహ్మోత్సవాల్లో గద్వాల్ నుం చేనేత వస్త్రాలు ధరిస్తాడు, అగ్గిపెట్టెలో పట్టేలా గద్వాల్ చీర చేయాలంటే నేర్పరితనం కావాలి. సంప్రదాయం అయినా, ఈ ఘనత ఆ ఊరునుంచి కాదు. చేనేత కళా రంగంగా పేరుపడ్డ జిల్లాగా చెప్పొచ్చు.

*** పరుసవేది విద్య ***

ఇనుమును బంగారం చేయవచ్చు! గద్వాల్ చీరల్లో మామూలు పత్తిని పట్టుగా మార్చవచ్చు. పడుగుపేకల్లో పట్టుకొంగు నేసేటప్పుడు జరిగే తంతు. బంగారు బాల్య!

** గద్వాల్ చీరల ప్రత్యేకత కొంగాడ డిజైన్ (బూటా), జరీ అంచు తరహా సాంప్రదాయం, బాడీ, కొంగు, పల్లు, బార్డర్, డిజైన్ల ఈ చీరల ప్రత్యేకత. పట్టు కొంగు బార్డర్ దాని ప్రత్యేకత. చీర మొత్తం కాటన్‌లోనే ఉంటుంది. బార్డర్, పల్లు మాత్రం జరీ పట్టు నేసి చీరలకు కలుపుతారు. ఆయుదాన్ని మడతపెట్టి చీరను చిన్న అగ్గిపెట్టెలో పట్టేంతగా నైపుణ్యం గద్వాల్ నేతకారులది.,

1930 నుంచే ఈ చీరలు ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నాయి. చేనేత వస్త్రాల దిగ్గజం రతన్‌బాయిలాలు 1946లో హైదరాబాద్ బ్రహ్మోత్సవాలకు తిరుమల గద్వాల్ ఇమేజ్‌ను దేశవ్యాప్తంగా పెంచినారు చేనేతలు. గద్వాల్ అంటే వెంటనే గుర్తొచ్చేది ప్రత్యేకత పొందిన చేనేత చీరలు..

*** చరిత్రకాలం నుంచి ***

ఒకప్పుడు కాలంలో చేనేత కళాకారులకు రాజుల ప్రోత్సాహము ఉండేది కాదు, గద్వాల సంస్థానాధీశుల పాలన కాలంలో వెన్నంటి నిలిచారు. రాణి ఆదిలక్ష్మీ దేవమ్మ ఇద్దరు చేనేత నిపుణులను వారణాసికి పంపి బనారస్ జరీ చీరలు నేయడంలో శిక్షణ ఇప్పించారు, సంస్థానాధీశుల కాలం నుంచి తిరుమల వెంకటేశ్వరస్వామికి పంచెలను సమర్పించే సంప్రదాయం కాలం నుంచి తిరుమల పంచెలను సమర్పించే సంప్రదాయం ఉంది, నేటికీ గద్వాల్ ఈ ఆచారాన్ని పాటిస్తున్నారు, వారసులు, ఆయన ఉపాసకుల్లో నడుస్తున్నారు, వారసులు ఆయా ఉపాసకుల్లో నడుస్తున్నారు, భారత ప్రభుత్వం గద్వాల్ చీరలకు భౌగోళికమైన గుర్తింపు ఇచ్చింది

*** చీర అల్లిక నేత ఇలా ***

గద్వాల్ చీరల పట్టు దారాలతో నేసి చేత నేస్తారు. ప్రతి చీర తయారీ కోసం, ఇద్దరు, మూడు మనుషులు నాలుగు నుంచి పదిహేను రోజుల కృషి చేస్తారు. పట్టు జరీ పత్తి నూలుతో ప్రక్రియలో చీర తయారీ మొదలవుతుంది. ముందుగా నూలుకు డైయింగ్ చేస్తారు. ఈ నూలును రకరకాల ఉత్పత్తులకు వాడి ఉపయోగించిన రంగు నీటిలో ముంచుతారు. కొన్నిసార్లు రంగు నీటిలో ముంచుతారు, కొన్నిసార్లు రంగు లేకుండా ఉపయోగిస్తారు...



Scanned with CamScanner

ఆ తర్వాత నూలును నేయర్ పంపెడుతారు, కాబట్టి ఆ నూలు
ను జాగ్రత్తగా మగ్గంలోకి సూర్యకిరణాలు ప్రసరిస్తే నూలు పాడై
పోతుంది. కాబట్టి, ఆ నూలును జాగ్రత్తగా మగ్గంలోకి లోడ్
చేస్తారు. చీరలోని కాటన్ దారాన్ని సిల్క్ వార్ప్.. వెఫ్ట్ని
విడివిడిగా చేసి ఆ తర్వాత వెఫ్ట్ వార్ప్, వెఫ్ట్ తో కలుపుతూ
నేతారు. వీళ్ళు ఇంటర్‌లాక్ వెఫ్ట్ లేదా ఫాల్ట్ బ్రేకింగ్ టెక్ని
క్ను చేస్తారు, గద్వాల్ చీరలను ఇంటర్ లాక్-వెఫ్ట్ టెక్నిక్
కుప్పడంగానూ పిలుస్తారు) లేదా కొమ్ముకొమ్మ చీరల కొంగు
ని కొరడా వేయస్తారు) పట్టుతో కొంగు
ప్రాంతాన్ని చేస్తారు.



*** ప్రకృతి స్నేహితో ***

గద్వాల్ చీర పరిశ్రమ
ఉద్యోగాలు, వాటి తర్వాతల సంఘం
పొందాయి, ప్రకృతి ప్రభావము
పడుతాయి. అప్పట్లో గద్వాల్ చీర మగ్గాలపల్లోనే పట్టించాయి,
మారుతున్న కాలాన్ని బట్టి రకరకాల ప్రకృతివంతమైన కొత్త డిజైన్లు కని
పిస్తున్నాయి. ధర రూ.6 వేల నుంచి రూ.16వేల వరకు ఉంటు
ది. కొన్ని చీరలు ఇంతకంటే ఎక్కువ పలుకుతున్నాయి, గద్వాల్
చీరను డ్రైవాష్ చేయించడం మంచిది. డిటర్జెంట్స్ వాడక
పోడు, అలాగే, చీరలను మడత పెట్టకుండా, విడిగా
హ్యాంగర్ వాడటం సురక్షితం. పట్టు చీర ఎక్కువకాలం
మన్నికగా ఉండాలంటే మడతలు మార్చాలి

*** స్టైలిష్ స్టైలింగ్ ***

వివాహం, రిసెప్షన్, పుట్టినరోజు, పండుగలు.. ఇలా సందర్భం ఏదైనా చీరల్ని ఏ సందర్భంలో అయినా కట్టుకోవచ్చు. ఏ వయసుల వాళ్లకైనా హుందాగా కనిపిస్తాయి. వీటి ధరకు సంబంధం గా నాణ్యత ఉంటాయి, అన్నిం వరకు చాలిన బ్లౌజులు రెడీ గా మాయి, వాటిని లాంగ్ స్లీవ్స్ గాను, షార్ట్ స్లీవ్స్ గాను డిజైన్ చేసుకోవచ్చు లాంగ్ స్లీవ్స్ అయితే కట్ వర్క్ ఉండట్లా కాని బదులు పట్టు ఉండట్లా కాని చేసుకుంటే సూపర్! ఈ ఫ్యాబ్రిక్ కు పట్టుకి ఫేడ్ అయ్యే తున్నాయి. కావట్టి తెలంగాణ కూడా డిజైన్ చేసుకోవచ్చు.

గద్వాల్ పట్టు చీర అంటే తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక గుర్తింపు ఉంది. అమెజాన్ లో అందుబాటు గద్వాల్ పట్టు చీరలు 50 శాతం డిస్కౌంట్ తో లభిస్తున్నాయి. ఈ Gadwal silk saree for women బ్లౌజ్ పీస్ తో అందుబాటులోకి వస్తుంది. ఈ చీరను డ్రై క్లీన్ హ్యాండ్ వాష్ చేయవచ్చు. ఈ Gadwal silk saree for women కు అద్భుత డిజైన్ కలిగి ఉంది. వెడ్డింగ్ పండుగ వివాహం వంటి ప్రత్యేక సందర్భాల్లో ధరించడానికి ఎంతో చక్కగా ఉంటుంది. తక్కువ ధరలో బెస్ట్ గద్వాల్ పట్టు చీర కావాలనుకుంటున్నారంటే Traditional Gadwal cotton silk saree బెస్ట్ ఎంపిక. కాటన్ ఫ్యాబ్రిక్ నేత



ఫ్యాబ్రిక్‌తో ఈ చీర
తయారు చేయబడింది
ఈ చీరను డ్రైక్లీన్ మా
త్రమే చేయాలి. ఈ గ
ద్వాల్ పట్టు చీర 6.10



మీటర్ల పొడవు
కలిగి ఉంది. ఇందు
లో 80 సెంటీమీట
ర్ల బ్లౌజ్ పీస్
అటాచ్‌మెంట్ ఉం
ది. పండుగలు, ప్రత్యే
క సందర్భాల్లో ధరించడానికి ఈ చీరలు చాలా అందంగా ఉంటాయి.

వివాహానికి మంచి పట్టు చీర కావాలని చూస్తుంటే ఈ గద్వాల్ పట్టు చీర ఒక బెస్ట్ ఆప్షన్, ఈ Gadwal Cotton Silk Pattu saree చూడడానికి ఎంతో ఆకర్షణీయంగా ఉంది దీన్ని ధరించడం వలన మీరు మంచి మార్కులు పొందగలరు, ప్రత్యేక సందర్భాల్లో ఈ చీరను ధరించడం వలన మీ అందం రెట్టింపు అవుతుంది. దీన్ని డ్రైవాష్ మాత్రమే చేయాలి. ఈ గద్వాల్ పట్టు చీర 6 మీటర్ల పొడవు కలిగి ఉంది. 90 సెంటీమీటర్ల బ్లౌజ్ పీస్ అటాచ్‌మెంట్ ఉంది.

ఈ చీర చూడడానికి ఎంతో ఆకర్షణీయంగా ఉంటుంది, దీన్ని ధరించడం వలన మీరు ప్రత్యేకంగా కన్పిస్తారు ఈ చీరను డ్రై క్లీన్ మాత్రమే చేయాలి. సుమారు 85 శాతం ప్యూర్ సిల్క్‌తో ఈ చీర మీకు అందుబాటులోకి వస్తుంది ఇది సిల్క్ ఫ్యాబ్రిక్‌తో తయారు చేయబడింది. మీ ప్రత్యేక కార్యక్రమానికి మంచి పట్టు చీర కావాలని చూస్తుంటే ఈ గద్వాల్ పట్టు చీర చాలా ఆకర్షణీయంగా ఉంటుంది, ఇది మీ అందాన్ని రెట్టింపు చేస్తుంది, అని చెప్పవచ్చు

## తెలంగాణా వస్త్రం

గద్వాల్ చీరలు సాధారణంగా ఒకస్సర్ తాడు పత్తి కాటన్ మరియు పట్టుతో తయారు చేస్తారు. "సాధారణంగా చీరలు వస్త్ర రంగు వేయడం జరుగుతుంది. ఇక్కడ నూలు చాలా తక్కువ ఉత్పత్తిగల వస్త్ర ఉపకరించిన రంగు వేయటానికి ఉపయోగించారు, అధిక ఉత్పత్తిగల అంచు రంగు చాలా కాలం ఉంటుంది. ఇది



వస్తువుల భౌగోళిక సూచిక (రిజిస్ట్రేషన్ మరియు రక్షణ) చట్టం, 1999 ద్వారా తెలంగాణా నుండి భౌగోళిక సూచనలో ఒకటిగా నమోదు చేయబడింది. గద్వాల్ ప్రసిద్ధి చెందినప్పటికీ, ఈ చీరను నేయడంలో సమగ్రమైన పని చిన్న గ్రామ సమూహం మొత్తం పని. ఈ రెండు గ్రామ కొంగును ఇంటర్లాకింగ్ చేయడానికి ప్రతి రోజు 400 దారాలను ఉపయోగిస్తారు. ఇక్కడ ఉత్పత్తి చేయబడిన పట్టు చీరలు గద్వాల్‌లోని మార్కెట్ కేంద్రాలకు, పంపబడతాయి. పట్టు బట్టలు కూడా నేసి గద్వాల్, నెట్టెం, ఆలంపూర్, ఐజా మరియు నారాయణపేట వంటి ఇతర సమీప గ్రామాల నుంచి తయారు చేస్తారు. ఇంటర్ లాకింగ్ వెఫ్ట్ టెక్నిక్‌ని ఉపయోగించి మగ్గంపై ఒక పట్టు గద్వాల్ చీరను నేస్తారు.

చీరంచు జరీకి అంచు చాలా ప్రత్యేకమైనది, చీరల బ పట్టుతో కాటన్ బాడీ ఉంటుంది, దీనికి సీకో చీరలు అని కూడా పేరు పెట్టారు, చీరను అగ్గిపెట్టెలో ప్యాక్ చేసేంత తేలికగా నేత ఉంటుంది. తెలుగు సూత్రంగా పట్టును ఉపయోగించి మిషన్లతో తయారు చేయబడిన చీరలు తక్కువ సమయంలో తీసుకుంటాయి మరియు అసలైన గద్వాల చీర గా మార్కెట్లలో విక్రయించబడతాయి. గద్వాల చీర యొక్క ప్రత్యేకమైన లక్షణం నిలయాల్లో పత్తి మరియు పట్టు దారాల కలపడం, ఇవి హ్యాండ్లూమ్‌లలో తయారు చేయబడిన చీర నుండి వేరు చేస్తుంది. ఏదైనా చేనేత పద్ధతిలో, తయారీదా రు ఫ్యాషన్ స్టైల్‌తో వస్త్ర పరిశ్రమను సమయోచితంగా



చేయడం ఒక సవాలు ప్రస్తుతంగా గద్వాల్ చీరలు, పంకజ్ గర్గ్ మరియు వినయ్ నారర్ వంటి ఫ్యాషన్ డిజైనర్ల కృషికి కృతజ్ఞతలు తెలుపుతున్నాయి, వారు రాయల్‌గా మరియు రీమేక్ బాగా చేసి సమకాలీకరణగా మార్చారు. వారి వ్యవస్థాపకం ద్వారా రీబ్రాండ్ చేయడం ద్వారా కార్పొరేట్ గద్వాల్ చీర సంధానంగా సెక్టర్ వారి కంపెనీ ఒక ప్రత్యేకమైన భాగాన్ని కనిపించడానికి ఒక ప్రత్యేకమైన భాగాన్ని కనిపించడానికి ప్రయత్నించి కలంచు వంటిగా గద్వాల్ పట్టు చీర తయారు.